

వయోధికుల ఉత్సవం.. వారెవ్వా ఉత్సాహం

అంతర్జాతీయ వయోధిక దినోత్సవం సందర్భంగా మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం సందడిగా సాగాయి. మంత్రి సీతక్క, రాష్ట్ర స్థాయి అధికారులు సహా అతిథులు, శ్రోతలంతా ఆసక్తిగా తిలకించారు. వయోవృద్ధులు పాటలు, డ్యాన్సులు, క్యాట్ వాక్‌లు, మిమిక్రీ.. ఇలా భిన్న ప్రదర్శనలతో అలరించారు.

ఈనాడు హైదరాబాద్ HMDA
బుధవారం అక్టోబరు 2, 2024

ఇక విద్యుత్తు ఆర్డినరీ బస్సులు

దసరాకల్లా నగరంలో అందుబాటులోకి..



ఈనాడు, హైదరాబాద్

గ్రేటర్‌లో సిటీ ఆర్డినరీ బస్సుల రూపు మారుతోంది. పాత బస్సుల స్థానంలో విద్యుత్తు ఆర్డినరీ బస్సులు చక్కర్లు కొట్టబోతున్నాయి. దసరా కల్లా ఇవి రోడ్డెక్కనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఆర్డినరీ బస్సులకు భిన్నంగా ఏసీ బస్సుల రూపంలో ఇవి ఉండబోతున్నాయి. ఇప్పటికే ఏసీ, నాన్ ఏసీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ విద్యుత్తు బస్సులను తీసుకొచ్చిన ఆర్టీసీ తాజాగా ఆర్డినరీ బస్సుల్లో ప్రయాణికుల స్పందన ఆధారంగా విడతల వారీగా మరిన్ని విద్యుత్తు బస్సులను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. కొత్తగా వచ్చే విద్యుత్తు ఆర్డినరీ బస్సులను ఏ మార్గాల్లో తిప్పాలన్న అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఇదీ లెక్క..

- 100 విద్యుత్తు బస్సులను కొనుగోలు చేసి ఆర్డినరీలుగా నడపాలన్న ప్రతిపాదనలు ఉండగా తొలివిడతగా 10 బస్సులు తీసుకొచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.
- ప్రస్తుతం నగరంలో 102 విద్యుత్తు బస్సులను నడుపుతుండగా.. మరో 438 సమకూర్చుకునేందుకు చర్యలు చేపడుతోంది.
- వీటికి అవసరమైన ఛార్జింగ్ స్టేషన్ల కోసం రూ.17 కోట్లు ఆర్టీసీ వెచ్చిస్తోంది.
- ప్రస్తుతం 102 విద్యుత్తు బస్సుల్లో 77 ఏసీ, 25 నాన్ ఏసీవి ఉన్నాయి.

రెండు డిపోల్లో ఛార్జింగ్ పాయింట్లు సిద్ధం

కంటోన్మెంట్, మియాపూర్ డిపోల్లో ఛార్జింగ్ పాయింట్ల పనులు పూర్తయి విద్యుత్తు సరఫరా జరుగుతోంది. హెచ్‌సీయూ, బీహెచ్‌ఈఎల్‌లోనూ పూర్తయి సరఫరాకు సిద్ధంగా ఉన్నాయి. జీడిమెట్లలో ఛార్జింగ్ యూనిట్ పూర్తయింది. పూర్తి స్థాయిలో విద్యుత్తు సరఫరా జరిగితే కొత్త బస్సులన్నీ రోడ్డెక్కనున్నాయి.


సంబరం మాయం.. సమస్యల స్వాగతం!

- మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్ల కష్టాలు
- అసంపూర్తి పనులు.. కనీస వసతులు కరవు

మూసీ నదీ గర్భంలో ఇళ్లను నిర్మించుకుని కొన్నేళ్లుగా మురుగులో మగ్గినవారికి రెండు పడక గదుల ఇళ్లు కేటాయిస్తున్నామని చెప్పగానే అనేక మంది సంబరపడ్డారు. తీరా అక్కడికి వెళ్లిన నిర్వాసితులు.. సౌకర్యాలు లేని ఇళ్లను చూసి ఆందోళన చెందారు. కొన్నిచోట్ల తాగునీటి వసతి పూర్తిగా లేదు. మరికొన్ని చోట్ల ఇళ్ల లోపల సిమెంటు పనులు పూర్తికాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఏడెనిమిది అంతస్తులకు వెళ్లడానికి లిఫ్టులు సరిగా లేక సమస్యలు ఎదురవుతున్నాయి.


చంచల్‌గూడ ఇళ్ల వద్ద నీటికి ట్యాంకరే ఆధారం

రాజధానిలో నాలుగేళ్ల కిందటే రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాన్ని పలు ప్రాంతాల్లో ప్రారంభించారు. లక్ష ఇళ్లు లక్ష్యంగా మొదలుపెట్టి దాదాపు 40 వేల ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేశారు. నిధులు రాక గుత్తేదారులు ఏడాదిన్నర కిందటే మిగిలిన ఇళ్ల పనులు నిలిపివేశారు. తాజాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నిర్వాసితులు 16,000 మందికి ఈ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. వీటి నిర్మాణం పూర్తికి, వసతులు కల్పించడానికి రూ.700 కోట్లు కావాలని పురపాలక శాఖ కోరింది. నిధులింకా విడుదల కాలేదు. ఈ లోపే నిర్వాసితులను తరలించడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


వనస్థలిపురంలో కేటాయించిన రెండు పడకగదుల ఇళ్లు

ఇదీ పరిస్థితి

- మూసీ నిర్వాసితుల కోసం వనస్థలిపురంలోని రైతుబజార్ పక్కన జైభవానీనగర్‌లో డబుల్ ఇళ్లను కేటాయించారు. ఇక్కడ గత ప్రభుత్వం 324 ఇళ్లను 9 అంతస్తుల్లో నిర్మించింది. ఇప్పటికే 230 ఇళ్లను కేటాయించారు. 94 ఖాళీగా ఉండగా కొత్తపేట, చైతన్యపురిలోని భవానీనగర్ నుంచి తరలించిన 32 కుటుంబాలకు కేటాయించారు. ఇక్కడ తాగునీటి సమస్య ఉంది. నగరంలో వ్యాపారాలతో జీవించే తమను దూరంగా తీసుకురావడంతో ఉపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.
- చంచల్‌గూడ చౌరస్తాలో మూసీ నిర్వాసితులు 145 మందికి గతంలో ఇళ్లను కేటాయించారు. తాజాగా మరి కొందరు నిర్వాసితులు రావడంతో వారి సంఖ్య 288కు చేరింది. తాగునీరు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాశ్వత పరిష్కారంగా పెద్ద పైపులైను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కొన్ని ఇళ్లలో సిమెంటు పనులు పూర్తిచేయలేదని వాపోతున్నారు.


లిఫ్టు లేక..సిలిండరు తీసుకెళ్లేందుకు వెతలు

ఈనాడు- సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి, ఎల్బీనగర్, చంచల్‌గూడ, న్యూస్‌టుడే

నిర్వాసితుల సౌకర్యాలకు గ్రీవెన్స్ సెల్

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: మూసీ పరీవాహక ప్రాంతం నుంచి డబుల్ ఇళ్లకు వెళ్లిన వారి సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటుచేసినట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్, నీటి సరఫరా ఇతర సమస్యలుంటే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌సెల్‌లో సంప్రదించాలని సూచించారు.

మేడ్చల్ కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మూసీ నిర్వాసితుల కోసం మేడ్చల్‌కలెక్టరేట్‌లో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ బుధవారం ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు తెలిపారు. వినతులు ఇవ్వొచ్చని, 94924 09781 ఫోన్ నంబరులో వివరించవచ్చని సూచించారు.

మూసీ పరీవాహక ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతలు షురూ

అక్బర్‌బాగ్, చంచల్‌గూడ, న్యూస్‌టుడే: మూసీ పరీవాహక ప్రాంతాల్లోని ఇళ్ల కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. మూడురోజుల క్రితం రెవెన్యూ అధికారులు మార్కింగ్ చేసిన ఇళ్లను నిర్వాసితులు ఖాళీ చేయడంతో మంగళవారం రసూల్‌పుర, వినాయకవీధి బస్తీలో 20 ఇళ్లను కూల్చివేశారు. పలు ప్రాంతాల్లో మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.


శంకర్‌నగర్‌లో మూసీ వెంట ఆక్రమించిన ప్రాంతాల్లో కూల్చివేతలు

కూల్చివేతలు పూర్తయ్యాక.. మూసీ ప్రవాహంతో ఇబ్బందులు లేకుండా రక్షణ గోడ నిర్మించేందుకు ప్రభుత్వం సమ్మతించినట్లు తెలిపారు. నిర్వాసితులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసేలా ఎంఐఎం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు: శంకర్‌నగర్‌లో కూల్చివేతల సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఇళ్లలోని సామాను ఖాళీచేసేంత వరకు సమయం ఇవ్వాలని నిర్వాసితులు ఆందోళనకు దిగారు. నిర్వాసితులకు చంచల్‌గూడ పిల్లిగుడిసెలవద్ద డబుల్ ఇళ్లు కేటాయించారు. అయితే అక్కడ కనీస వసతులు లేవని, నీటి కొరత ఉందని పలువురు వాపోయారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చాదర్‌ఘాట్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

జంట జలాశయాల్లోకి భారీగా వరద

ఉస్మాన్‌సాగర్ 6, హిమాయత్‌సాగర్ ఒకగేటు ఎత్తి నీటి విడుదల


ఉస్మాన్‌సాగర్ రిజర్వాయర్ గేట్లు తెరవడంతో జల పరవళ్లు

ఈనాడు, హైదరాబాద్, బండ్లగూడజాగీర్, న్యూస్‌టుడే: జంటజలాశయాల పరీవాహక ప్రాంతంలో విస్తారంగా వానలతో వాటిలోకి వరద పోటెత్తుతోంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు 1,750 క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో ఉస్మాన్ సాగర్ నుంచి 6 గేట్లను 2 అడుగుల మేర ఎత్తి 1,428 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. హిమాయత్‌సాగర్ ఒక గేటు అడుగు మేర ఎత్తి 348 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు జలమండలి ఒక ప్రకటనలో తెలిపింది.

విపత్తుల నిర్వహణ.. ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక కమిటీ


దానకిశోర్‌తో సమావేశమైన ఎమ్మెల్యేలు కౌసర్ మొహియుద్దీన్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, మిర్ జుల్ఫీకర్‌అలీ, మహ్మద్ ముబీన్

ఈనాడు, హైదరాబాద్: ఓఆర్ఆర్‌లోపల ఆస్తుల పరిరక్షణ, విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఛైర్మన్‌గా, మిగిలిన నాలుగు జిల్లాల కలెక్టర్లతో సభ్యులుగా కమిటీ వేస్తున్నట్లు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్ ప్రకటించారు. ఈ కమిటీ పది రోజుల్లో నివేదిక సమర్పించాలని సూచించారు. ‘హైడ్రా’ కోసం ప్రత్యేక పాలసీ రూపకల్పన నేపథ్యంలో మంగళవారం సచివాలయంలో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సంబంధత శాఖల అధికారులకు దానకిషోర్ వివరాలు వెల్లడించారు. తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి రాకేశ్ మోహన్ డోబ్రియాల్, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జలమండలి ఎండీ అశోక్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు అనుదీప్, శశాంక, గౌతమ్, క్రాంతి, సీఎండీ ముషారఫ్ అలీ, సైబరాబాద్ ట్రాఫిక్ సంయుక్త కమిషనర్ జోయల్ డెవిస్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే చేసి పేదలకు న్యాయం చేయాలి

గోషామహల్: మూసీలో అధికారులు తాజాగా నిర్వహించిన సర్వేపై ఎంఐఎం ఎమ్మెల్యేల బృందం అభ్యంతరాలను లేవనెత్తుతూ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్‌ను మంగళవారం సచివాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించింది. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలతో వారు అధికారిని కలిశారు. సర్వే తేదీ, సంబంధిత అన్ని అంశాలపై పునఃసమీక్ష అవసరమని సూచించారు. అందుకు లేఖలను అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2003 నాటి సర్వే ప్రకారం పునః సర్వే నిర్వహించాలని కోరారు.


రహేజా మైండ్‌స్పేస్ - బయోడైవర్సిటీ మార్గంలో భారీగా నిలిచిన వాహనాలు


వానలో ఐటీ ఉద్యోగుల ప్రయాణం


పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రి ముందు వరదలో రోగుల సంబంధికుల తిప్పలు

జోరు వాన.. తప్పని యాతన

ఈనాడు, హైదరాబాద్: రాజధానిలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అత్యధికంగా గాజుల రామారం మహదేవపురంలో రాత్రి 8 గంటల వరకు 5.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, గాజులరామారం ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. అమీర్‌పేట్, ఖైరతాబాద్, ముషీరాబాద్, అల్వాల్ ప్రాంతాల్లోనూ అదే పరిస్థితి. వరదనీటి నిల్వ కోసం జీహెచ్ఎంసీ చేపట్టిన రాజ్‌భవన్‌రోడ్డు భూగర్భ జలాశయం, కేసీపీ కూడలి భూగర్భ జలాశయం వద్ద నీరు పెద్దఎత్తున నిలవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హిమాయత్‌నగర్, అబిడ్స్, లక్డీకాపూల్, హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. మాదాపూర్ నెక్టార్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచింది. కూకట్‌పల్లి శంశిగూడలో 4.78 సెం.మీ, బేగంపేట పాటిగడ్డ 4.65, బన్సీలాల్‌పేటలో 4.1, గోల్కొండలో 3.78 సెం.మీ వర్షపాతం నమోదైంది.

ఒక్క పోకిరీ.. 100 సీసీ కెమెరాలు.. 300 వాహనాల జల్లెడ

- 10 ప్రత్యేక బృందాలతో నిందితుడి అరెస్టు

ఈనాడు- హైదరాబాద్: యువతి శరీరాన్ని అసభ్యంగా తాకుతూ వేధించిన పోకిరీని అరెస్టు చేసేందుకు రాచకొండ షీటీమ్స్ భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఎట్టకేలకు అరెస్టు చేశాయి. నిందితుడు ఒంటరిగా వెళ్లే మహిళల్ని తరచూ వేధిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని రాచకొండ సీపీ సుధీర్‌బాబు, షీటీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి 30 వరకు కమిషనరేట్ పరిధిలో డెకాయ్ ఆపరేషన్లతో 268 మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు.

కటకటాల్లోకి నిందితుడు: రాచకొండ పరిధిలోని ఓ ప్రాంతంలో ఈనెల 21న మధ్యాహ్నం యువతి తన ఇంటికి కొద్దిదూరంలో ఫోన్ మాట్లాడుతుండగా ద్విచక్ర వాహనంపై దూసుకొచ్చిన వ్యక్తి ఆమె శరీర భాగాలను అసభ్యంగా తాకుతూ వెళ్లాడు. యువతి సీసీపుటేజీలు సేకరించి రాచకొండ షీటీమ్స్‌కు వాట్సాప్‌లో ఫిర్యాదు చేసింది. తీవ్రంగా పరిగణించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు నిందితుడిని పట్టుకోవాలని ఆదేశించారు. ముఖానికి, వాహనం నంబరు ప్లేటుకు మాస్కుతో పరారైన నిందితుడి కోసం షీటీమ్స్ 10 ప్రత్యేక బృందాలు వివిధ ప్రాంతాల్లో 100కు పైగా సీసీ కెమెరాలు, 300 ద్విచక్రవాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లను శోధించాయి. నిందితుడు 4 కి.మీ.పరిధిలోనే చక్కర్లు కొడుతూ యువతుల్ని తాకుతూ వెళ్లాడు. మహిళా హాస్టళ్లవద్ద ఆకతాయి చేష్టలకు పాల్పడ్డాడు. 300 ద్విచక్రవాహనాలను పరిశీలించి చివరికి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

82ఏళ్ల వృద్ధుడిని భయపెట్టి రూ.1.38 కోట్లు కాజేత

ఈనాడు, హైదరాబాద్: మనీ లాండరింగ్ కేసులో అరెస్టు వారెంటు జారీ అయ్యిందంటూ 82ఏళ్ల వృద్ధుడిని బెదిరించిన సైబర్ నేరగాళ్లు రూ.1.38 కోట్లు కొట్టేశారు. బాధితుడి ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివరాలివీ.. కేపీహెచ్‌బీకి చెందిన విశ్రాంత ఉద్యోగి(82)కి సెప్టెంబరు 16న ముంబయి పోలీసులమంటూ ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. మనీలాండరింగ్ కేసులో అరెస్టు జారీ అయ్యిందని.. మీరు నిందితులుగా ఉన్నారని, సైబర్‌క్రైమ్ విభాగాన్ని సంప్రదించాలని సూచించాడు. వృద్ధుడు భయపడి అతడిచ్చిన నంబరుకు కాల్ చేశాడు. సైబర్‌క్రైమ్ పోలీసులా నటించిన అవతలి వ్యక్తి ఆధార్‌కార్డు వివరాలు కోరగా వృద్ధుడు పంపాడు. కొద్దిసేపటి తర్వాత మళ్లీ వీడియోకాల్ చేశారు. పోలీసు దుస్తుల్లో ఉన్న వ్యక్తి కాల్‌లోకి వచ్చాడు. కొద్దిసేపటికి ఈడీ పేరుతో నకిలీ అరెస్టు వారెంటు పంపించారు. మాటల్లో పెట్టి భయపెట్టి అతడిబ్యాంకు ఖాతాల వివరాలు వివరాలు సేకరించారు. కొద్దిసేపటికి డీసీపీ పేరుతో ఒకరు కాల్ చేసి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బంతా పంపిస్తే.. లావాదేవీలను నిజమో కాదో పరిశీలించి 15నిమిషాల్లో మళ్లీ పంపిస్తామని చెప్పారు. వృద్ధుడు నిజమేనని తొలిసారి రూ.70లక్షలు బదిలీ చేశాడు. వేర్వేరు కారణాలు చెబుతూ సెప్టెంబరు 18 నుంచి 26 వరకు రూ.1.38 కోట్లు బదిలీ చేయించుకున్నారు. వృద్ధుడు డబ్బు అత్యవసరమని కుటుంబ సభ్యులు, ఇతరుల్ని అడగడంతో వారికి అనుమానమొచ్చింది. జరిగిందంతా చెప్పడంతో మోసమని గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదివ్వగా సోమవారం కేసు నమోదైంది.

సెలవులొచ్చె.. ఊరి బాట పట్టె


సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌లో..


కంటోన్మెంట్, న్యూస్‌టుడే: దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం 2 నుంచి 14వ తేదీ వరకు విద్యాసంస్థలకు సెలవులను ప్రకటించింది. దీంతో నగరవాసులు తమ పిల్లాపాపలతో స్వగ్రామాలకు పయణమవుతున్నారు. ప్రయాణికులు ఇబ్బందులను పడకుండా ఆర్టీసీ తగు ఏర్పాట్లను చేసింది. సాధారణ రోజుల్లో జేబీయస్ నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ ప్రతిరోజు 1240 బస్సులను నడుపుతుంది. పండుగ వేళల్లో 2170 బస్సులను నడపాలని నిర్ణయించింది. వివిధ జిల్లాలనుంచి బస్సులను ఇప్పటికే సమకూర్చుకోవడంతోపాటు అవసరమైతే 581 సిటీ సర్వీసులను సైతం ఉపయోగించుకునేందుకు సన్నద్ధమైంది.

ఒకటి నుంచి 13వ తేదీ వరకు: దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు ఈనెల ఒకటి నుంచి 13వ వరకు అదనపు బస్సులను నడపనుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని వినియోగించనున్నారు. ఈ పనులను కరీంనగర్ రీజనల్ మేనేజర్ నేతృత్వంలోని ఇద్దరు డిప్యూటీ రీజనల్ మేనేజర్లు, ఆరుగురు డిపో మేనేజర్లు జేబీయస్‌లో నిత్యం అందుబాటులో ఉంటు పర్యవేక్షిస్తుంటారు. మరిన్ని వివరాల కోసం ప్రయాణికులు జేబీయస్‌లో అందుబాటులో ఉండే 9959226246 నంబరును సంప్రదించగలరని ఆర్టీసీ పికెట్ డిపో మేనేజర్ సుధాకర్ వెల్లడించారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **SECUNDERABAD BRANCH.**

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VVS	50	Rs. 2,00,000	Rs. 1,00,00,000
LT VS	50	Rs. 1,00,000	Rs. 50,00,000
LT DS	50	Rs. 50,000	Rs. 25,00,000
LT CS	50	Rs. 30,000	Rs. 15,00,000
LT XS	50	Rs. 20,000	Rs. 10,00,000
FT ZS	40	Rs. 25,000	Rs. 10,00,000
FT NS	40	Rs. 12,500	Rs. 5,00,000
FT BS	40	Rs. 5,000	Rs. 2,00,000
TT XS	30	Rs. 20,000	Rs. 6,00,000
TT TS	30	Rs. 10,000	Rs. 3,00,000
TT BS	30	Rs. 5,000	Rs. 1,50,000

Please contact Branch Manager **Mr.CH. SIVALINGA PRASAD,** for further details.
Mobile Nos. 8008001653, Landline: 040-23449300/ 301/ 302.




సందె వేళ.. ధవళ కాంతుల కోవెల

విద్యుద్దీపాల అలంకరణలో మేఘాలను తాకుతున్నట్లుగా.. బంగారు వర్ణంతో గోపురం, ధవళ వర్ణంతో శ్రీనివాసుడి పాలరాతి గుడి ప్రకృతిలో మమేకమై పులకరిస్తున్నట్లుంది. మంగళవారం సాయంత్రం వర్షానికి ముందు బిర్లా టెంపుల్ కనువిందు చేసిందిలా.

నడిచేవే నాలుగైదు.. సమయానికి రావు

అరకొర ఎంఎంటీఎస్‌లతో ప్రయాణికులకు నిత్యం అవస్థలు



ట్రాఫిక్‌ను తప్పించుకొని సమయానికి రాకపోకలు సాగించాలన్న ఉద్యోగులకు ఎంఎంటీఎస్ సర్వీసులు చుక్కలు చూపిస్తున్నాయి. అరకొరగా సర్వీసులు, కార్యాలయాల సమయానికి పొంతన లేకుండా నడుపుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. మేడ్చల్ నుంచి సికింద్రాబాద్, ఘట్‌కేసర్, మల్కాజిగిరి నుంచి ఐటీకారిడార్ వైపు వేలాది మంది నిత్యం రాకపోకలు సాగిస్తుండగా నాలుగైదు సర్వీసులకు మించి నడపకపోవడం గమనార్హం. అవసరం లేనిచోట అదనపు బోగీలతో, అవసరమైన చోట నడపకపోవడంపై ఎంఎంటీఎస్ ప్రయాణికుల అసోసియేషన్లు మండిపడుతున్నాయి. ఘట్‌కేసర్ నుంచి హైటెక్‌సిటీ, మల్కాజిగిరి నుంచి హైటెక్‌సిటీ మార్గంలో మూడే నడుపుతున్నారని, పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

సమయాలివే..

- ఘట్‌కేసర్-లింగంపల్లి మార్గంలో ఉదయం 7.20 గంటలకు ఒక సర్వీసు, హైటెక్‌సిటీ నుంచి ఘట్‌కేసర్ సాయంత్రం 5.45కి ఒకటి నడుపుతున్నారు.
- మేడ్చల్ - లింగంపల్లి మార్గంలో సా.3.40 గంటలకు, లింగంపల్లి - మేడ్చల్ మార్గంలో ఉ.10.20కి, సా.6.10 గంటలకు ఒకటి నడుస్తున్నాయి.
- మేడ్చల్ నుంచి నాంపల్లికి ఉదయం 11.50గంటలకు మాత్రమే సర్వీసు ఉంది. ఇక్కడి నుంచి మేడ్చల్‌కు మధ్యాహ్నం 1.40గంటలకు మరో రైలు ఉంది.

2వేల మంది ఐటీ ఉద్యోగులు..

ఘట్‌కేసర్ నుంచి హైటెక్‌సిటీ మార్గంలో 2వేల మంది ఐటీ ఉద్యోగులున్నా ఒకే రైలు నడుపుతున్నారు. ఇది చర్లపల్లి, నేరేడ్‌మెంట్, భూదేవీనగర్, సుచిత్ర, ఫెరోజ్‌గూడ, సనత్‌నగర్, భరత్‌నగర్, లింగంపల్లి చేరుకుంటుంది. రూ.600కోట్లతో ఈ స్టేషన్ల అభివృద్ధి చేపట్టినా ఒకే రైలు నడపడంతో ఎక్కువ ప్రయోజనం లేదు. ఉదయం 8గంటలకు ఘట్‌కేసర్ నుంచి వెళ్లే ఎంఎంటీఎస్ లింగంపల్లి చేరాక సికింద్రాబాద్, లింగంపల్లి మార్గాల్లో నడుపుతున్నారు. సాయంత్రం అదే రైలును లింగంపల్లి నుంచి ఘట్‌కేసర్‌కు నడుపుతున్నారు. దీంతో ఉద్యోగులకు తిప్పలు తప్పడంలేదు. మరో నాలుగు సర్వీసులు పెంచాలంటున్నారు. చర్లపల్లి టెర్మినల్ అందుబాటులోకి వచ్చాకే కొత్తవి ప్రారంభించే అవకాశముందని రైల్వే అధికారులు చెబుతున్నారు.

ఈనాడు, హైదరాబాద్

(c) eenadu

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట

ప్రజారోగ్యానికి పెద్దపీట

సైదాబాద్, న్యూస్‌టుడే: మలక్‌పేట నియోజకవర్గానికి చెందిన నిరుపేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల తెలిపారు. దార్‌షిఫా పంజేషాలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం రూ.12.40 లక్షల విలువ చేసే సహాయనిధి చెక్కులు 31 మందికి, రూ.4 లక్షల విలువ చేసే ఎల్ఓసీ పత్రాలను మరో ఇద్దరికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదలకు కార్పొరేట్ చికిత్సలు ఉచితంగా అందించేందుకు త్వరలో హెల్త్ కార్డులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

వరద నివారణకు బాక్స్‌డ్రైన్ అవసరం

కర్మన్‌ఘాట్: సీఎం రోడ్డులో వరద సమస్య నివారణకు బాక్స్‌డ్రైన్ నిర్మాణం అవసరమని కాంగ్రెస్ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్‌లీడర్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రోడ్డులోని టీవీఎస్‌ఆర్, వైష్ణవ అపార్ట్‌మెంట్, ప్రియదర్శిని ఉద్యానం వరకు వరద నీరు సాఫీగా వెళ్లేలా బాక్స్‌డ్రైన్ నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకు కమిషనర్ సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎస్‌ఎన్‌డీపీ కింద గ్రీన్ పార్కు కాలనీ, శంకేశ్వర్‌బజార్‌లో చేపట్టిన నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.


ఆమ్రపాలికి వినతిపత్రమిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించొద్దు

హయత్‌నగర్, న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్లు కూడా తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. హయత్‌నగర్-1, 2 డిపోల్లో మంగళవారం ట్రాఫిక్ నియమాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని, సంయమనంతో బస్సులను నడపాల్సిన బాధ్యత ఆర్టీసీ డ్రైవర్లపై ఉందన్నారు. డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లాడ్జి తొలగించాలని తీర్మానం

సైదాబాద్: సైదాబాద్ కరణ్‌బాగ్ కాలనీలోని లాడ్జిని తొలగించాలని కాలనీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. కాలనీ సామాజిక భవనంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్యాద్రి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రశాంత వాతావరణాన్ని భంగపరిచేలా జనావాసాల మధ్య ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

30 ఏళ్ల సమస్యకు పరిష్కారం

రైతుబజార్ ఎదుట షెడ్ల తొలగింపు
తీరిన పార్కింగ్ సమస్య


రైతుబజార్ ఎదుట ఖాళీ ప్రదేశంలో నిలిపిన వాహనాలు

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: నిత్యం పదుల సంఖ్యలో కాలనీల నుంచి వేలాది మంది కూరగాయల కొనుగోలుకు వనస్థలిపురంలోని రైతు బజారుకు వస్తుంటారు. రైతుబజారు బయట విశాలమైన స్థలం ఉన్నప్పటికీ, చిరువ్యాపారులు షెడ్లు ఏర్పాటుతో.. పార్కింగ్ సదుపాయం లేక తరచూ ట్రాఫిక్ సమస్య నెలకొంది. ఎల్బీనగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇటీవల తోపుడు బండ్లు, షెడ్లను తొలగించడంతో.. 30 ఏళ్లుగా నెలకొన్న సమస్యకు పరిష్కారం లభించింది.

వెయ్యి గజాల స్థలం..: రెండు దశాబ్దాల క్రితం అప్పటి తెదేపా ప్రభుత్వం ఉన్నప్పుడు వనస్థలిపురంలో రైతుబజారు ఏర్పాటైంది. విజయవాడ జాతీయ రహదారి నుంచి సుష్మా రోడ్డులో ప్రధానమైన కూడలిలో.. మూడు వైపుల రహదారులు ఉన్న ప్రదేశంలో దాదాపు 2,000 గజాల్లో ఏర్పాటు చేశారు. రైతు బజారు బయట ఎదురుగా దాదాపు 1,000 గజాల స్థలం ఉంటుంది. అయితే ఈ స్థలంలో పూలు, పండ్ల దుకాణాలు, ఇతర గృహోపకరణ సామగ్రి విక్రయశాలలు వెలిశాయి. కీలక మార్గం.. నిత్యం వేలాది మంది కొనుగోలుదారుల రాకతో నిత్యం స్థానికంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కూరగాయల కొనుగోలుకు వచ్చేవారు తమ వాహనాలను పార్క్ చేసుకునే సదుపాయం లేకపోవడంతో.. రోడ్డుపై పెడుతుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమయ్యేది. ఇందుకు పరిష్కారంగా ఆక్రమణలను తొలగించాలని స్థానికులు ఏళ్లుగా కోరుతున్నా.. కార్యరూపం దాల్చలేదు. తాజాగా వారం రోజుల క్రితం ఎల్బీనగర్ టౌన్‌ప్లానింగ్ అధికారులు.. రైతుబజారు ఎదురుగా ఉన్న తోపుడు బండ్లు, శాశ్వతంగా ఏర్పాటు చేసుకున్న షెడ్లు, ఇతర దుకాణాలను తొలగించారు. దీంతో రైతుబజార్ లోపలికి వెళ్లేందుకు దారి సుగమమైంది. కొనుగోలుకు వచ్చేవారు.. ప్రస్తుతం ఖాళీ స్థలంలో వాహనాలు నిలుపుతున్నారు. అయితే ఇష్టారాజ్యంగా కాకుండా, ఓ క్రమపద్ధతిలో పార్కింగ్ చేయాల్సి ఉంది.

రైతు బజారులో ఇలా..
- రైతులు: 161
- గ్రూప్ సభ్యులు: 38
- నిత్యం విక్రయించే కూరగాయలు: 550 క్వింటాళ్లు
- కొనుగోళ్లకు వచ్చే ప్రజలు: 3,000–3,500 మంది
- సెలవు దినాల్లో..: 5,000– 6,000 మంది


వనస్థలిపురం రైతుబజారు

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్:	76759 19030
మలక్‌పేట:	80085 73284
హయత్‌నగర్:	98336 64897
కర్మన్‌ఘాట్:	94400 32872
బండ్లగూడ:	96034 78579
మూసారాంబాగ్:	79933 00559

న్యూస్‌టుడే, బండ్లగూడ, సైదాబాద్, అక్బర్‌బాగ్

? బండ్లగూడ త్యాగరాయ నగర్‌లో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. గుంపులుగా తిరుగుతూ, దారిన పోయే వారిపై దాడి చేస్తున్నాయి. జీఎస్ఐ ప్రధాన రోడ్డులో రాత్రివేళ వాహనదారులను వెంబడించి గాయపరుస్తున్నాయి. – మల్లేశ్‌యాదవ్, త్యాగరాయనగర్

✓ సిబ్బందిని పంపించి కుక్కలను తరలిస్తాం. 72079 23101కు లొకేషన్ పంపితే సరిపోతుంది. –డా.యాదగిరి, వెటర్నరీ అధికారి, జీహెచ్‌ఎంసీ

? సైదాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీ రామాలయం సమీపంలో నుంచి తరచూ మురుగు రహదారులపై ప్రవహిస్తోంది. –రాంకుమార్, సైదాబాద్

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కార చర్యలు చేపడతాం. –శ్రవణ్‌కుమార్, మేనేజర్, జలమండలి

? సైదాబాద్ ఆస్మాన్‌గఢ్ పరిధి మాధవనగర్-బ్రహ్మానంద నగర్ కాలనీల మధ్య మలక్‌పేట ప్రభుత్వ క్వార్టర్స్ మూలమలుపులో స్థానికులు కొందరు బహిరంగంగానే చెత్తాచెదారం పడేస్తున్నారు. – రమేశ్, సైదాబాద్

✓ ఆ ప్రాంత పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేసి, తగిన చర్యలు తీసుకుంటాం. – అనురాధ, ఏఎంవోహెచ్, మలక్‌పేట

? ప్రభుత్వ నెహ్రూ స్మారక పాఠశాల ఎదురుగా మురుగు పారుతోంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. –రమణారెడ్డి, ఆస్మాన్‌గఢ్

✓ స్థానికంగా పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. – ఫయాజ్ అల్తాఫ్, మేనేజర్, జలమండలి ఆస్మాన్‌గఢ్

ఆడిపాడి.. సందడి చేసి..



దిల్‌సుఖ్‌నగర్ నోబుల్ డిగ్రీ, పీజీ కళాశాల స్వాగతోత్సవాన్ని మంగళవారం హస్తినాపురం పరిధిలోని ఓ వేడుకల మందిరంలో నిర్వహించారు. విద్యార్థినులు నృత్య ప్రదర్శనలతో ఆడిపాడారు.
– న్యూస్‌టుడే, మూసారాంబాగ్

హయత్‌నగర్ కోర్టులో స్వచ్ఛతా హీ సేవ

హయత్‌నగర్, న్యూస్‌టుడే: స్వచ్ఛతతోనే ఆరోగ్యమని హయత్‌నగర్‌లోని 14వ, 7వ కోర్టుల అదనపు న్యాయమూర్తుల సల్మా ఫాతిమా, సంకేత్ మిత్ర తెలిపారు. హయత్‌నగర్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొని కోర్టు ఆవరణను శుభ్రం చేశారు. రాములు, లక్ష్మీనారాయణరెడ్డి, శారద, సంతోశ్ కుమార్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో రక్తదాన శిబిరం నేడు

కర్మన్‌ఘాట్: గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం గాంధీ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తెలిపారు. చంపాపేట కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. శిబిరానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హాజరవుతారని తెలిపారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు




హయత్‌నగర్ పరిధిలోని వర్డ్ అండ్ డీడ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధులు, దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు.
– న్యూస్‌టుడే, హయత్‌నగర్

జగన్మాత కొలువుదీరనున్న వేళ..




ఇక నగరంలో దేవీ నవరాత్రుల సందడి మొదలుకానుంది. హయత్‌నగర్ రేడియోస్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల కొనుగోళ్లు మంగళవారం ప్రారంభమయ్యాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మండపాల నిర్వాహకులు విగ్రహాలను కొని వాహనాల్లో తరలించారు.
–న్యూస్‌టుడే, హయత్‌నగర్

కొనసాగిన న్యాయవాదుల రిలే దీక్షలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, న్యూస్‌టుడే: న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాస్కీగౌడ్ హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు వై.కొండల్‌రెడ్డి, స్థానిక న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కోర్టుల ఎదుట చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజు మంగళవారం కొనసాగాయి. దీక్షా శిబిరానికి మధు యాస్కీ వచ్చి సంఘీభావం ప్రకటించారు.


దిష్టిబొమ్మ దహనంలో న్యాయవాదులు

టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల స్థానంలో క్యాడర్ పీపీలను భర్తీ చేస్తూ ప్రస్తుత ప్రాసిక్యూషన్ విభాగం సంచాలకురాలు (డీఓపీ) న్యాయవాదులకు నష్టం వాటిల్లేలా వ్యవహరిస్తున్నారని లాయర్లు ఆయనకు వివరించారు. అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి సరైన నిర్ణయం తీసుకొని న్యాయవాదులకు నష్టం కలగకుండా చూస్తామని మధు యాస్కీ తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. న్యాయవాదుల సహకార సంఘం అధ్యక్షుడు పి.శ్రీనాథ్, చెన్నారెడ్డి, శశికాంత్, సురేశ్, మీనాక్షి, శైలజ పాల్గొన్నారు. భోజన విరామ సమయంలో ప్రాసిక్యూషన్ సంచాలకురాలికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దిష్టిబొమ్మ దహనం చేశారు.

B.Ed, M.Ed
B.P.Ed సీట్లు కలవు
Cont: 8106729941

తాళం వేసిన ఇంట్లో చోరీ

సైదాబాద్: మలక్‌పేట పరిధిలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్ భవానీ నగర్‌లో ఓ అపార్ట్‌మెంట్ మూడో అంతస్తులో ఆటోడ్రైవర్ రొడ్డ గిరిబాబు కుటుంబంతో ఉంటున్నారు. సమీప బంధువు మృతి చెందగా, ఆదివారం కుటుంబంతో నల్గొండకు వెళ్లారు. సోమవారం తిరిగి వచ్చేసరికి.. తాళం విరిగి ఉంది. రూ.3 వేల నగదు, తులన్నర బంగారు ఆభరణాలు, 29 తులాల వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెక్టార్ ఎస్సై సంజీవరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, VELURI JAHNAVI D/o VELURI VIJAY SARADHI, Aged: 26 (D.O.B. 06-09-1998), R/o Villa No.165, Indu Aranya Haritha, Bandlaguda, Nagole, Hayathnagar, Ranga Reddy District, Hyderabad, Telangana, 500068, do hereby solemnly affirm and state an oath as under:My father's name as mentioned in Aadhar Card (no. 2157 9345 7388) is VELURI VIJAY SARADHI but in my Indian Passport No. M3438829 my father's name is mentioned as VELURI VIJAYA SARADHI. I have changed my father's name as per my Aadhar Card i.e. VELURI VIJAY SARADHI instead of VELURI VIJAYA SARADHI

అధికారుల అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు

కాంగ్రెస్ నేత మధు యాస్కీ

నాగోలు, న్యూస్‌టుడే: కొంతమంది అధికారుల అత్యుత్సాహం రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ మధు యాస్కీ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన కొత్తపేట, చైతన్యపురి డివిజన్లలోని మూసీ పరివాహక ప్రాంతాల్లోని పర్యటించి, నిర్వాసితులకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ అంటేనే పేదలకు ఇళ్లు ఇచ్చే ప్రభుత్వమని, ఎవరి ఇల్లు కూల్చకుండా చూసే బాధ్యత తనదని తెలిపారు. మూసీలో మురుగు కంపును తొలగించి స్వచ్ఛజలాలు పారేలా చూడాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రభుత్వం అన్యాయంగా ముందుకు వెళ్లినా ఆపటానికి కోర్టులు ఉన్నాయన్నారు. ఓ న్యాయవాదిగా ప్రజలపై పైసా భారం పడకుండా కోర్టులో కేసువేసి ఇళ్లను కాపాడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. మూసీకి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ నిర్ణయించేందుకు అధికారుల వద్ద ఓ ప్రాతిపదిక లేదని విమర్శించారు. ప్రజల అంగీకారం లేకుండా ఏ ఇల్లు కూలదన్నారు. కూల్చాలంటే యూపీఏ హయంలో తెచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం.. మార్కెట్ విలువకు నాలుగింతల పరిహారం చెల్లించాల్సిందేనన్నారు. మూసీతో పాటు చెరువులు, కుంటలు కబ్జా చేసిన భారాస నేతలు ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాశ్ గౌడ్, నాయకులు ఎస్వీ కృష్ణప్రసాద్, లింగాల కిశోర్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, రజినీరావు పాల్గొన్నారు.


నిర్వాసితులతో మాట్లాడుతున్న మధుయాస్కీ

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, తరచూ రక్తదానం చేయాలని భాజపా రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి సూచించారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా యువమోర్చా ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 11 ఏళ్లుగా ప్రధాని మోదీ దేశ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా అందరూ స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ నేతలు కొత్త రవీందర్ గౌడ్, రాకేశ్ యాదవ్, భాస్కర్‌రావు, భార్గవ్‌తేజ, రంజిత్, జీవన్‌రెడ్డి, సాయికృష్ణారెడ్డి పాల్గొన్నారు


రక్తదానం చేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి

ఆత్మహత్యాయత్నం చేసిన కుటుంబంలో ఓ యువకుడి మృతి

నాగోలు, న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నం చేసిన కుటుంబంలో ఓ యువకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. కర్నూలుకు చెందిన ఉలుచాల వెంకటేశ్వర ప్రసాద్-లత దంపతులకు ముగ్గురు కుమారులు. పదేళ్లుగా దిల్‌సుఖ్‌నగర్ కోదండరాం నగర్‌లో కిరాణా దుకాణం నడుపుతున్నారు. పెద్దకుమారుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండగా, రెండో అతను దుకాణం చూసుకుంటున్నారు. మూడో కుమారుడు ఇటీవలే బీటెక్ పూర్తిచేశారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఈక్రమంలో కుటుంబమంతా ఆత్మహత్య చేసుకోవాలనుకున్నారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో పురుగుల మందు తాగారు. కొంతసేపటికి తండ్రి.. పక్కింట్లో ఉండే వ్యక్తిని ఫోను చేసి కాపాడాలని కోరారు. అతడు పోలీసులకు సమాచారం ఇవ్వగా, సరూర్‌నగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో చిన్న కుమారుడు వంశీకృష్ణ(26) మృతిచెందాడు. మిగతా కుటుంబ సభ్యులు కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు


స్థానికులతో మాట్లాడుతున్న జడ్సీ హేమంత పాటిల్

బండ్లగూడ, న్యూస్‌టుడే: నాగోల్ డివిజన్ శ్రీఇంద్రప్రస్థ కాలనీలో ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ (జడ్సీ) హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. కాలనీలోని ముంపు ప్రాంతాలను మంగళవారం ఉప కమిషనర్ యాదయ్య, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ముంపును ఎదుర్కొంటున్న రోడ్డు నంబర్ 6, 7లను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ముంపు నివారణకు భూగర్భ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రూ.30 లక్షలు మంజూరు చేస్తానని, వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈఈ ఆశాలత, డీఈ దామోదర్, ఏఈ దీపక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, భాజపా నేత సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.

సంఘ సేవకుడికి సత్కారం

సైదాబాద్, న్యూస్‌టుడే: శ్రీగీత సీనియర్ సిటిజన్స్ సేవా సమితి సభ్యుడు పి.సత్యనారాయణ రాజును మంత్రి సీతక్క సత్కరించింది. రవీంద్రభారతిలో మంగళవారం వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోధికుల దినోత్సవ కార్యక్రమంలో పురస్కారం అందుకున్నట్లు సమితి ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వృద్ధులకు కావాల్సిన సదుపాయాలు కల్పించేందుకు సత్యనారాయణరాజు కృషి చేసినట్లు తెలిపారు.

తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఫిర్యాదు

నాగోలు:భారాసపై, తనపై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారంటూ మాజీ కార్పొరేటర్ విఠల్‌రెడ్డి మంగళవారం చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

యువజనోత్సవాల్లో విద్యార్థినుల ప్రతిభ


విద్యార్థినులతో ప్రిన్సిపల్ అరుణ, అధ్యాపకులు

సైదాబాద్, న్యూస్‌టుడే: హైదరాబాద్ జిల్లా యూత్ ఫెస్టివల్-సైన్స్ మేళా-2024లో మలక్‌పేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. కత్తుల శ్రుతి జానపద గీతం, అనుప్రియ చిత్రలేఖనంలో ప్రథమ స్థానాల్లో నిలిచారు. తమన్నా జానపద నృత్యంలో, శ్రుతి కథా రచనలో ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ అరుణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను మంగళవారం కళాశాలలో అభినందించారు. చదువుతో పాటు నచ్చిన అంశాల్లోనూ రాణించాలని సూచించారు.

SPECTRUM
INSTITUTE OF MANAGEMENT AND COMPUTER SCIENCES
(Approved by AICTE & Affiliated to Osmania University)
Green Hills Colony, Road No. 1, Kothapet, Hyderabad - 500035
Email: hr1.spectrum@gmail.com, Ph. No: 8121118644, 040- 45014643,
ICET CODE: SIMK
Admission Notification for B-Category Seats

COURSE	INTAKE	"B" CATEGORY
MCA	300	90
MBA	60	18

Applications can be had from the College office on all working days from 9.30 A.M to 4 P.M. Alternatively, the application form can be downloaded from college website. The last date for submission of filled in applications is 05/10/2024. The admission will be made as per the TGCHE Guidelines.
ICET – SPOT ADMISSIONS - MBA AND MCA
Vacancy positions of leftover / Drop outs / cancellations seats after ICET-2024 counselling for MBA and MCA courses will be filled up as per Convener ICET-2024 Spot Admissions Guidelines. Candidates who are interested to take admission have to apply before 08/10/2024 and to be present in the college premises on 08/10/2024 along with all original certificates.
Date:02.10.2024 Sd/- PRINCIPAL

SIDDHARTHA
DEGREE COLLEGE FOR WOMEN
(Approved by AICTE & Affiliated to Osmania University)
Dilsukhnagar, Hyderabad – 500060.
Email: gp.sdcw@gmail.com Ph. No: 8885093969,7893969789

Course	Intake	"B" Category Seats
MBA	60	18
MCA	120	36

Applications can be had from the college office on all working days from 9.30 A.M to 4 P.M. Alternatively, the application form can be downloaded from college website. The last date for submission of filled in applications is 04/10/2024. The admission will be made as per the TGCHE Guidelines.
ICET – SPOT ADMISSIONS - MBA & MCA
Vacancy positions of leftover / Drop outs / cancellations seats after ICET-2024 counseling for MBA& MCA course will be filled up as per ICET-2024 Spot Admissions Guidelines. Candidates who are interested to take admission have to apply before 08/10/2024 and to be present in the college premises on 08/10/2024 along with all original certificates.
Date:02-10-2024 Sd/- PRINCIPAL

పూల పండగ షురూవాయే..!

విద్యా సంస్థల్లో బతుకమ్మ సంబురాలు


హయత్‌నగర్‌లోని మెగాసిటీ పాఠశాలలో..




శాలివాహననగర్ కృష్ణవేణి పాఠశాలలో..


హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..


వనస్థలిపురంలో విద్యార్థినులు..


శాంతినికేతన్‌లో ఉపాధ్యాయులు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ దర్పణమని పలువురు అభిప్రాయపడ్డారు. పలు విద్యాసంస్థల్లో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెగా సిటీ పాఠశాల, శాలివాహన నగర్ కృష్ణవేణి పాఠశాల, వనస్థలిపురంలోని శాంతినికేతన్ విద్యాసంస్థల్లో విద్యార్థులు, యువతులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.
– న్యూస్‌టుడే, వనస్థలిపురం, మూసారాంబాగ్, హయత్‌నగర్

శ్రద్ధాంజలి



మీ ఆకస్మిక మరణం తీరని లోటు
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని
ఆ భగవంతున్ని మనసారా ప్రార్థిస్తూ....

స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం,
దక్షిణాయనము వర్ష ఋతువు, భాద్రపదమాసము,
23 సెప్టెంబర్ సోమవారం రోజున
మా నాన్నగారు శ్రీ ఎర్ర శ్రీహరి గారు
పరమపదించినారు అని తెలియపరచడానికి
చింతిస్తున్నాము.
అక్టోబర్ 3 గురువారం రోజున వివి నగర్ స్మశానవాటికలో దశదినకర్మ, నిత్యకర్మ, శిల మీద నీళ్లు పోయడము జరుగును.
అక్టోబర్ 4 శుక్రవారం, ఇంట్లో సపిండికరణము, గణపతి పూజ, పుణ్యావాచనము, నూతన యజ్ఞోపవీత ధారణ, పిండ ప్రదానము. అక్టోబర్ 5 శనివారం రోజున ఆశీర్వచనము, సహంపక్తి భోజనము.

ఇట్లు: కుమారులు, కోడళ్ళు, కూతురు, అల్లుడు
మనుమలు, మనుమరాళ్ళు

కార్యస్థలము: మా స్వగృహము నందు 8-79, గౌతమ్‌నగర్ కాలని, P & T కాలని, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్. సెల్: 9246159360, 9246569360

(c) eenadu

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్ • చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర

రామాయణ్ మేళాకు ఆహ్వానం

సుల్తాన్‌బజార్: దసరా ఉత్సవాల్లో భాగంగా నగరంలోని ఎగ్జిబిషన్ మైదానంలో ఈ నెల 3 నుంచి 12 వరకు నిర్వహించనున్న 52వ రామాయణ్ మేళా ఉత్సవాలకు హాజరుకావాలని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయను ఉత్సవ నిర్వాహక కమిటీ విజ్ఞప్తి చేసింది. మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్‌రాఠి, ప్రతినిధి మనోజ్ జైస్వాల్‌తో కలిసి మంగళవారం బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.



బండారు దత్తాత్రేయకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న గోవింద్‌రాఠి, మనోజ్ జైస్వాల్

సిటీ సివిల్ కోర్టులో స్వచ్ఛభారత్



చార్మినార్, న్యూస్‌టుడే: 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో భాగంగా పురానీహవేలీలోని సిటీ సివిల్ కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల లీగల్ సర్వీస్ కమిటీ, సిటీ స్మాల్ కాజెస్ కోర్టు న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి సిటీ స్మాల్ కాజెస్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రేణుక యారా, రెండో అదనపు చీఫ్ జడ్జి వై.పద్మ, మూడో అదనపు చీఫ్ జడ్జి బాకారాజు శ్రీనివాసరావు, జిల్లా న్యాయమూర్తులు, సెక్షన్ సూపరింటెండెంట్లు చీపురు పట్టి పరిసరాలు శుభ్రం చేశారు. స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు.

బీన్స్ కిలో రూ.60

మెహిదీపట్నం: (సోమవారం నాటి ధరలు, కిలో రూ.లో) టమాటా 55, వంకాయ 35, బెండకాయ 35, పచ్చిమిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజీ 19, బీన్స్ 60, క్యారెట్ 40, దొండ 35, చిక్కుడుకాయ 55, గోకరకాయ 35, బీట్‌రూట్ 28, క్యాప్సికం 70, ఆలుగడ్డ 40, కీర 21, దోసకాయ 28, సొరకాయ 13, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 55, చామగడ్డ 35.

రక్తదాన శిబిరం నేడు

కర్మన్‌ఘాట్: గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం గాంధీ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ తెలిపారు. సాగర్ రోడ్డు చంపాపేటలోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మల్లేపల్లి ఐటీఐ ప్రిన్సిపల్‌గా శైలజ

కార్వాన్, న్యూస్‌టుడే: మల్లేపల్లి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ) ప్రిన్సిపల్‌గా డి.శైలజను ప్రభుత్వం నియమించింది. మంగళవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించిన పుప్పాల జ్యోతిరాణి సోమవారం పదవీ విరమణ చేశారు.

మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా రుక్మిణి



చాంద్రాయణగుట్ట: పాతబస్తీ లలితాబాగ్ ప్రాంతానికి చెందిన రుక్మిణీ చంద్రరాజుల భాజపా మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

పురాతన ఆలయాలు పరిరక్షించాలి

బేగంబజార్: పురాతన దేవాలయాలను పరిరక్షించి వాటి ప్రాముఖ్యాన్ని భావితరాలకు తెలియజేసేందుకు కృషి చేస్తున్నట్లు అఖిల భారత పురాతన దేవాలయాల పునరుద్ధరణ ట్రస్టు ప్రతినిధి ఆర్కే జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఐఎస్ సదన్, న్యూస్‌టుడే: డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ జంగం శ్వేత అన్నారు. మంగళవారం చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నతో కలిసి సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో ఆమె పర్యటించారు. గతేడాది నిర్మించిన బాక్స్‌డ్రైన్‌లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని ఆమె జడ్సీని కోరారు. సీసీ రోడ్లను ఆధునికీకరించాలన్నారు. అందుకు ఆయన స్పందించి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంజినీరింగ్ విభాగం డీఈ దేవేందర్, ఏఈ అన్సారీ, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ లీగల్ సెల్ నగర కన్వీనర్‌గా శ్రీధర్

గోల్నాక, న్యూస్‌టుడే: కాంగ్రెస్ లీగల్ సెల్ నగర కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది శ్రీధర్ నియమితులయ్యారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ ఆయన నియామకాన్ని ప్రకటించారు.

ఫ్లోర్ కర్లింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: జాతీయ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలు ఈ నెల 3 నుంచి 5 వరకు పుదుచ్చేరిలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగనున్నాయని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు రొయ్యూరు సురేష్, ప్రధాన కార్యదర్శి వసంత మాధురిలు తెలిపారు. పోటీలకు రాష్ట్రం నుంచి ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపికయ్యారన్నారు.

సట్టా నిర్వాహకుల అరెస్ట్

సుల్తాన్‌బజార్: చట్టవిరుద్ధంగా సట్టా నిర్వహిస్తున్న ధూల్‌పేట్ రహీంపుర జాలీ హనుమాన్ ప్రాంతానికి చెందిన వస్త్ర వ్యాపారి టి.ధర్మేష్ సింగ్(42), అంబర్‌పేట్ ఖాద్రీబాగ్ ప్రాంతానికి చెందిన వ్యాపారి కలాలి వినేష్‌కుమార్(54)ను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఎస్సై ఎన్.నగేశ్ అరెస్టు చేశారు. వారి నుంచి రూ.9,550, సట్టా చీటీలతో పాటు చరవాణి స్వాధీనం చేసుకున్నారు.

నాలా నిర్మాణం.. అనువైన సమయం

అబిడ్స్ చిరాగ్‌అలీ లేన్‌లో వరదతో ఏటా అవస్థలు

– న్యూస్‌టుడే, అబిడ్స్

అబిడ్స్‌లోని చిరాగ్‌అలీలేన్ నుంచి నాంపల్లి స్టేషన్ రోడ్డు తాజ్ ఐలెండ్ వరకు రూ.8 కోట్ల వ్యయంతో ఎస్ఎన్‌డీపీ నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. చిన్నపాటి వర్షానికే చిరాగ్‌అలీలేన్ రాఘవరత్న టవర్స్ నుంచి లోతట్టు ప్రాంతాలైన నేతాజీనగర్, మహేశ్‌నగర్‌కాలనీ, నందనం సొసైటీ, ఫత్తేసుల్తాన్‌లేన్, ఫర్నీచర్ మార్కెట్, స్టేషన్ రోడ్డు వరకు ఇళ్లు, దుకాణాల్లోకి వరద చేరి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



ఫత్తేసుల్తాన్‌లేన్ ప్రధాన రహదారి

2012లో నాలా నిర్మాణానికి శ్రీకారం

2012లోనే ఇక్కడ భారీ నాలా నిర్మించేందుకు అప్పటి మంత్రి ముఖేశ్‌గౌడ్ కృషి చేశారు. స్థానికంగా కొందరు వ్యక్తులు అధికారులను తప్పుదోవ పట్టించడంతో పనులు ప్రారంభం కాలేదు. నిజాం కాలంలో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం కావడం, ఎస్ఎన్‌డీపీ కింద నిర్మించ తలపెట్టిన నాలా పనులను కొవిడ్ వల్ల వాయిదా వేసి దానికి కేటాయించిన నిధులను దారి మళ్లించారు. దీంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. ఈ మధ్య కాలంలో స్థానిక ప్రజల నుంచి విపరీతమైన డిమాండు రావడంతో అధికారుల్లో మళ్లీ చలనం మొదలైంది. ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు కార్పొరేటర్ డా.శశికళ, మాజీ కార్పొరేటర్ మమతాగుప్తా తదితరులు వేర్వేరుగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

వేర్వేరుగా వినతులు

కార్పొరేటర్ డా.సురేఖ జీహెచ్ఎంసీ ఉప మేయర్ మోతె శ్రీలతారెడ్డిని ఆహ్వానించి స్థానికంగా నెలకొన్న పరిస్థితులను స్వయంగా చూపించారు. నాలా నిర్మాణం ఆవశ్యకతను గుర్తు చేశారు. మాజీ కార్పొరేటర్ మమతాగుప్తా మేయర్ విజయలక్ష్మీ, కమిషనర్ ఆమ్రపాలిని కలిసి సమస్యను విన్నవించి ఎస్ఎన్‌డీపీ కింద కేటాయించిన నిధులను వెంటనే మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఇటీవలే జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఉప కమిషనరు విద్యాధర్‌తో పాటు ఎస్ఎన్‌డీపీ అధికారుల బృందం ఈ పనులపై దృష్టి కేంద్రీకరించారు. త్వరితగతిన పనులు చేపట్టి వచ్చే వర్షాకాలం లోపు పూర్తి చేయాలని కోరుతున్నారు.

మురుగు.. వరదతో నానాయాతన



భరత్‌కుమార్‌షా, అధ్యక్షుడు, నందనం రెసిడెన్షియల్ సొసైటీ

చారిత్రక నేపథ్యం కల్గి ఉన్న నందనం సొసైటీలో సుమారు 200 కుటుంబాలు నివసిస్తున్నాయి. సొసైటీ ముందు నుంచే ప్రవహించే మురుగు, వర్షం నీటితో ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. సమస్య శాశ్వత పరిష్కారానికి ఎస్ఎన్‌డీపీ నాలాను తక్షణమే నిర్మించాలి.

ఇళ్లలోకి నీరు చేరి అవస్థలు



గోగినేని కుమార్, కిమ్స్ డెరెక్టర్, ఫత్తేసుల్తాన్‌లేన్ వాసి

చిన్నపాటి వర్షానికే తమ ప్రాంతంలోని రోడ్లన్నీ వరద నీటి ముంపునకు గురవుతున్నాయి. వరద ఇళ్లలోకి చేరి ఇబ్బందులు తప్పడం లేదు. ఏటా వానాకాలంలో అవస్థలు పడుతున్నాం.

రూ.లక్షల్లో నష్టం



బి.నగేష్, సంయుక్త కార్యదర్శి, ఫర్నిచర్ మార్కెట్ అసోసియేషన్

వర్షం కురిసినప్పుడల్లా వరద నీరు ఫర్నిచర్ మార్కెట్‌లోని దుకాణాల్లోకి చేరి రూ.లక్షల్లో నష్టం సంభవిస్తోంది. సమస్యకు పరిష్కారం చూపాలి. స్థానికులతో పాటు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-9100581018

– న్యూస్‌టుడే, కార్వాన్, ఆసిఫ్‌నగర్, ఐఎస్ సదన్

? విజయనగర్‌కాలనీ శాంతినగర్ పరిసర ప్రాంతాల్లో వానలకు రోడ్లు కొట్టుకుపోయి గుంతలమయంగా మారాయి. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – డి.రమేష్‌కుమార్, వయో వృద్ధుడు, శాంతినగర్

✓ రోడ్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించాం. త్వరలో పనులు ప్రారంభిస్తాం. – మహేష్, ఏఈ, విజయనగర్‌కాలనీ

? ఆసిఫ్‌నగర్, సీతారాంబాగ్‌లోని ఇందిరానగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. అంధకారం నెలకొంటుంది. ఆన్‌లైన్‌లో అనేకసార్లు ఫిర్యాదు చేశాం. – కిరణ్, ఇందిరానగర్.

✓ ఫిర్యాదు అందింది. రెండు రోజుల్లో సమస్య పరిష్కరించి, వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – కవిత, డీఈఈ, మెహిదీపట్నం

? సింగరేణి ఆఫీసర్స్ కాలనీ మీటర్స్ కార్యాలయం ఎదురుగా రోడ్డు గుంతలమయంగా మారింది. – రఘునాథ్‌రెడ్డి, కాలనీవాసి

✓ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. – శైలజ, ఉప కమిషనర్, సంతోష్‌నగర్

పార్సిల్ పేరుతో.. రూ.7.11 లక్షల మోసం

నారాయణగూడ, న్యూస్‌టుడే: మీ ఆధార్ కార్డు నంబరుతో బుక్ అయినా పార్సిల్‌లో నిషేధిత వస్తువులు ఉన్నాయని భయపెట్టి నగదు దోచేశారంటూ బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... నగరానికి చెందిన ఓ యువకుడికి డీహెచ్ఎల్ కొరియర్ సంస్థ ప్రతినిధినంటూ ఫోన్ చేశాడు. మీ పేరు, ఆధార్ కార్డుతో తమ సంస్థలో బుక్ చేసిన ఓ పార్సిల్‌ను దిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని.. అందులో నిషేధిత మత్తుమందు, ఇతర వస్తువులు ఉన్నాయని చెప్పాడు. కేసును సీబీఐ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నాడు. బాధితుడు ముందు తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పాడు. కొద్దిసేపటికే సీబీఐ పోలీసు అధికారినంటూ వీడియోకాల్ చేశాడు. కొద్దిసేపట్లో మా పోలీసులు మిమ్మల్ని అరెస్ట్ చేయడానికి వస్తున్నారని చెప్పాడు. అరెస్ట్ నుంచి బయటపడాలంటే కొంత డబ్బు ఇస్తే సహాయం చేస్తానని చెప్పాడు. ముందుగా బాధితుడి బ్యాంకు వివరాలను తెలుసుకున్నాడు. ఆ తర్వాత రూ.7.11 లక్షలు దిల్లీ పోలీస్ ఖాతాలో జమ చేయాలని.. విచారణ పూర్తయిన వెంటనే ఆ డబ్బు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చాడు. బాధితుడు ఆ మొత్తాన్ని పంపించిన కొద్దిసేపటికి నేరస్థుడు ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు.

నిజాం కళాశాల స్నాతకోత్సవం వచ్చే నెల 8న

నారాయణగూడ, న్యూస్‌టుడే: వచ్చే నెల 8న చారిత్రక నిజాం కళాశాల మూడో స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రొ.బి.బీమా వెల్లడించారు. మంగళవారం కళాశాలలో స్నాతకోత్సవ గోడపత్రికను ప్రిన్సిపల్ ఆవిష్కరించి మాట్లాడారు. స్నాతకోత్సవానికి ప్రముఖులు, ఓయూ వైస్-ఛాన్సలర్ హాజరవుతారని, యూజీ కోర్సుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 23 బంగారు పతకాలను అందించనున్నట్లు చెప్పారు. డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొ.ఎం.రాములు, అడిషనల్ కంట్రోలర్లు డా.కె.శ్రీనివాస్, డా.శశికాంత్, డా.హిమబిందు, నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొ.జి.ఉపేందర్‌రెడ్డి, నిజాం కళాశాల ఎగ్జామ్స్ కంట్రోలర్ డా.చాంద్‌పాషా, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.ఎస్.రేణుక, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డా.మెలిసా, కెమిస్ట్రీ హెడ్ డా.రాధిక, ఎగ్జామ్స్ ఆఫీసర్స్ డా.పి.మనోహర్, డా.ఏడుకొండలు పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ ప్రొ.బి.బీమా, ఆచార్యులు రాములు, ఉపేందర్‌రెడ్డి, చాంద్‌పాషా

పరిసరాల శుభ్రతపై అవగాహన

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఫలక్‌నుమా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా విద్యార్థులు స్వచ్ఛత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, రాళ్లు, మట్టికుప్పలు తొలగించి, శుభ్రం చేశారు. ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నాయిని మల్లికార్జున, డాక్టర్ అంగడి డేవిడ్, డాక్టర్ శశికళతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ఉచిత వైద్య శిబిరం



శిబిరంలో డా.సురేఖ, రఘునందన్‌యాదవ్, ఓంప్రకాశ్ భీష్వ

అబిడ్స్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వారి ఆరోగ్య సంరక్షణకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ భాజపాపక్ష ఉపనాయకురాలు డా.సురేఖ తెలిపారు. ప్రధాని మోదీ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబరు 17 నుంచి గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా మంగళవారం గన్‌ఫౌండ్రిలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని సూచించారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునందన్‌యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓంప్రకాశ్ భీష్వ, ఉడ్‌ల్యాండ్స్ ఆసుపత్రి ఛైర్మన్ డా.సురేశ్‌గౌడ్, భాజపా మెడికల్ సెల్ కన్వీనర్ డా.సురేందర్, నియోజకవర్గ కన్వీనర్ కృష్ణ, నేతలు నరహరి, రమేశ్, సోలంకి పాల్గొన్నారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..



మహబూబియా ఉన్నత పాఠశాలలో.. ప్రధానోపాధ్యాయురాలు నీరజ, సుధారాణి, ఉపాధ్యాయులు



సైఫాబాద్ సైన్స్ కళాశాలలో... ప్రిన్సిపల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ డా.నవనీత

పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం బతుకమ్మ సంబరాలు జరిపారు. తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేశారు. గౌరమ్మను పూజించారు. ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.



గుడిమల్కాపూర్ మందులగూడ ప్రభుత్వ పాఠశాలలో..



జేఎన్ఏఎఫ్ఏయూలో..



ఉప్పుగూడ ఆర్.కె.ఎస్.మిషన్ స్కూల్‌లో..

రైలులో నగదు, చరవాణుల చోరీ

కాచిగూడ, న్యూస్‌టుడే: రైలులో మహిళ నగదు, సెల్‌ఫోన్ల చేతి బ్యాగు చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం... నగరంలోని అఫ్జల్‌గంజ్‌కు చెందిన నర్సింగ్‌రావు, ఆయన భార్య పద్మ సోమవారం నాగర్‌సోల్ నుంచి కాచిగూడకు అజంతా ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నారు. రైలు ధర్మాబాద్ స్టేషన్ వద్ద ఉండగా రెండు తులాల గొలుసు, నల్లపుస్తెల తాడు, రెండు సెల్‌ఫోన్లు ఉన్న చేతి బ్యాగు కనబడలేదు. మంగళవారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నాందేడ్ రైల్వే పోలీసులకు బదిలీ చేశారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



వాగ్దేవి నృత్య క్షేత్రం (రాయదుర్గ్ దర్గా) ప్రథమ వార్షికోత్సవం నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీలో వైభవంగా జరిగింది. నాగార్జున పాఠశాలల కరస్పాండెంట్ భరత్‌కుమార్, పూర్ణిమలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నిర్వాహకురాలు, నాట్య గురు ఆశ్రిత నేతృత్వంలో కళాకారులు చక్కటి నృత్యాంశాలను ప్రదర్శించారు. అతిథులుగా దైవజ్ఞశర్మ, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, సామాజికవేత్త రవీందర్‌రెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కృష్ణగౌడ్, కళాకారులను అభినందించారు. – న్యూస్‌టుడే, నారాయణగూడ

శబ్ద కాలుష్యానికి పాల్పడితే క్రిమినల్ కేసులు



మాట్లాడుతున్న డీసీపీ చంద్రమోహన్

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: శబ్ద కాలుష్యానికి కారకులైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సౌత్ వెస్ట్ డీసీపీ చంద్రమోహన్ హెచ్చరించారు. సౌత్ వెస్ట్ పరిధిలోని దసరా నవరాత్రుల నిర్వాహకులు, డీజే, సౌండ్ సిస్టం యజమానులతో మంగళవారం రాత్రి మల్లేపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో డీసీపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండపాల వద్ద రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టం బంద్ చేయాలన్నారు. 75డెసిబుల్ సౌండ్ బాక్స్‌లు ఏర్పాటు చేయొద్దని సూచించారు. అమ్మవారి నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ శ్రీనివాస్, కుల్సుంపుర అదనపు డీసీపీ అశ్వాక్, ఏసీపీ మునావర్, గోషామహల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, జోన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

B.Ed, M.Ed
B.P.Ed సీట్లు కలవు
Cont: 8106729941

గాంధీ జయంతికి ఏర్పాట్లు



ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ ముస్తాబైంది. బుధవారం ఉదయం జరిగే వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, అధికారులు పాల్గొని బాపూజీ సమాధి వద్ద నివాళులర్పిస్తారు. ఏర్పాట్లను హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. బాపూ సమాధి, ధ్యాన మందిరం, ఆవరణలోని విగ్రహాన్ని పూలతో అందంగా తీర్చిదిద్దారు.



అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రొ.కోదండరామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు

అబిడ్స్, న్యూస్‌టుడే: అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి తగిన న్యాయం చేస్తానని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్ తెలిపారు. తెలంగాణ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు మంగళవారం ఎంజేమార్కెట్ సమీపంలోని తెజస కార్యాలయంలో ఎమ్మెల్సీని కలిసి సమస్యలు వివరించి వినతిపత్రం అందజేశారు. జేఏసీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, శ్రీధర్, వినోద్, విజయలక్ష్మీ, సంతోష్ తదితరులు ఉన్నారు.

● నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసానికి వెళ్లి.. ఆయన తండ్రి పురుశోత్తంరెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి, కుటుంబసభ్యులను పరామర్శించారు.

వాహనాలు కదల్లే..!



రేతిబౌలి నుంచి మాసబ్‌ట్యాంకు వరకు మంగళవారం రాత్రి ట్రాఫిక్ రద్దీతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. గంటల తరబడి వాహనాలు ముందుకు కదల్లేదు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు



రాంకోఠిలో మహాకాళి మాత



గండిమైసమ్మ

– న్యూస్‌టుడే, ఆసిఫ్‌నగర్, సుల్తాన్‌బజార్

దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం నుంచి ప్రారంభం కానున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాల్లో ఏటా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తుంటారు. అందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాంకోఠిలో మహాకాళి గుడి..

రాంకోఠిలోని చారిత్రక మహాకాళి దేవాలయం శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. పూర్వకాలంలో భయంకరమైన వ్యాధి ప్రబలి ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలై మృత్యువాత పడుతున్న సమయంలో స్థానికులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోవడంతో వ్యాధి తగ్గి ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉన్నారని పూర్వీకులు చెబుతుంటారు. అప్పటి నుంచి ఏటా మాతకు బోనాలు సమర్పిస్తుంటారు. ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ మఠం సత్యనారాయణయాదవ్ పేర్కొన్నారు. గుడికి రంగులు వేసి విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు.

ఆధ్యాత్మికం

గండాలు తీర్చే దేవతగా..

ఆసిఫ్‌నగర్‌లోని గండిమైసమ్మ ఆలయం దసరా శరన్నవరాత్రుల కోసం ముస్తాబైంది. 10 రోజుల పాటు కొనసాగే ఉత్సవాలకు ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. గురువారం గుడిలో జగన్మాత విగ్రహం ప్రతిష్ఠాపనతో శరన్నవరాత్రులకు అంకురార్పణ జరుగుతుంది. నవరాత్రుల్లో అమ్మవారు దశావతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించనున్నారు. ఈ నెల 5న రాత్రి 9.30 గంటలకు మా భగవతి విశాల్ జాగరణకు ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. అంతేకాక ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకుంటారు.



ఆసిఫ్‌నగర్‌లోని గండి మైసమ్మ గుడి

రెండు శతాబ్దాల చరిత్ర

గండిమైసమ్మను భక్తి శ్రద్ధలతో కొలిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతేకాక గండాలు తొలగించే దేవతగా నమ్ముతుంటారు. ఎలాంటి శుభకార్యం తలపెట్టినా ముందుగా మాతకు పూజలు చేయడం ఆనవాయితీ. గుడికి రెండు శతాబ్దాల చరిత్ర ఉంది.



రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ • షాద్‌నగర్ • చేవెళ్ల

PUBLIC NOTICE

The Public in General are hereby informed that my client **Smt: RAM SEVERI BHATI, W/o Sri RAM SING BHATI,** has entered into an agreement of sale for purchase Part of Open Plot, **Plot bearing No: 170/5, 170/6, and 170/7, in Survey No: 157,158, and 159** admeasuring **136.00 Square Yard** or equivalent to 113.69 Square Meters, Situated at **MAILARDEVPALLY VILLAGE,** GHMC Rajendranagar Circle, **Ranga Reddy District,** Telangana State, and bounded as follows:- **NORTH:** Part of Plot Nos: 170/5, 170/6, and 170/7, **SOUTH:** Neighbour's Plot, **EAST:** Part of Plot Nos: 170/5, 170/6, and 170/7, and **WEST:** 30-0" wide road, From: Smt: **MUMMADI VINODA W/o.Sri RAJESHAM,** and **Sri M.SHIVRAM PRASAD S/o Sri RAJESHAM,** and that my client has paid substantial amount as advance sale consideration to the Vendor. If any person having any right, claim or objection in the said property or any finance institution, Private, Government Or any Bank shall approach the undersigned with all original supporting documents with in **ONE WEEK** failing which my client will proceed to pay the entire sale consideration and will obtain Registered Sale Deed and thereafter no claims or objection will be entertained.

Sd/- **K.VIKAS KUMAR,** Advocate
#Plot No: 348, TNGOS Colony, Kattedan, Hyderabad, 500077 M: **8520051590**

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: CHEVELLA
O.S.No. 506 OF 2022

Between:
M/s. VKR Properties Pvt Ltd ...Petitioner
AND
Moola Varadha Reddy and others ...Respondents

To,
1. **Moola Varadha Reddy,** S/o. Moola Bayyapu Reddy, Aged 40 years, Occ: Business, R/o.Plot No. 148, AERO Nagar, HAL Employees Colony,. Puppalaguda, Gandipet, Ranga Reddy Dist.
2. **Pilli Nagadurga Prasad,** S/o. Narayana Murthy, Aged 24 years, Occ: Business, Plot Nos.75 to 83, Twin Diamond Apartment, Kundan Nagar, Puppalaguda, Gandipet, Ranga Reddy Dist.
3. **Shamshamolla Venkat Reddy,** S/o. Narayana Reddy, Aged 28 years, Occ: Business, R/o.114, Ameenpur, Utkoor, Narayanapet, Telangana.

My Client M/s. VKR Properties Pvt Ltd represented by its director Sri. A.Vijay Kumar, S/o. Late A.S.Raju, has filed the above **O.S.No. 506 of 2022** before the Hon'ble Senior Civil Judge, R.R.District at Chevella seeking the relief of declaration of title in respect of the properties mentioned in the schedule of properties and consequential relief of cancellation of registered sale deeds. The above case is posted on **04-10-2024 at 10:30 a.m.,** for your appearance.
Hence, this Notice.
//BY ORDER OF THE COURT//
(SHAIK MAHABOOB VALI), Advocate
Flat No.301 & 302, MCH No.12-2-825 & 826/A, Manzil Chambers, Lane Opp. Pillar No. 17, Mehdipatnam, Hyderabad-500 028.
Cell No: 9989207444.
Date: 01-10-2024, Place: Chevella.

గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ రంగారెడ్డి జిల్లా
O.S. No. 373 OF 2022

మధ్యన
చిత్తిగిద్ద జ్యోతి ...వాది
మరియు
అత్తపురం బల్వంత్ రెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు
శ్రీయుత

1. అత్తపురం బల్వంత్ రెడ్డి తండ్రి నారాయణ్ రెడ్డి, వయస్సు : 70 సంలు, వృత్తి : వ్యవసాయం,
2. అత్తపురం రాజేందర్ రెడ్డి తండ్రి బల్వంత్ రెడ్డి వయస్సు : 40 సంలు, వృత్తి : వ్యవసాయం, 1 & 2 ఇద్దరి నివాసం: ఇంటి నెం.1-28, శ్రీరాంనగర్, మొయినాబాద్ మండల్, రంగారెడ్డి జిల్లా.
3. పూలపల్లి హేమలత భర్త నర్సింహా రెడ్డి వయస్సు : 35 సంలు, నివాసం: ఇంటి నెం.1-15/1, మణికొండ, గండిపేట్ మండల్, రంగారెడ్డి జిల్లా.
4. అత్తపురం కృష్ణ రెడ్డి వయస్సు : 45 సంలు, నివాసం: ఇంటి నెం.9-66, శంకర్ పల్లి గ్రామం & మండల్, రంగారెడ్డి జిల్లా.
5. తిప్పని కల్పనా భర్త గోపాల్ రెడ్డి వయస్సు : 34 సంలు, వృత్తి : గృహిణి, నివాసం: ఇంటి నెం.2-14, గుండాల గ్రామం, చేవెళ్ళ మండల్, రంగారెడ్డి జిల్లా.
9. అత్తపురం సునందా భర్త శ్రీనివాస్ రెడ్డి వయస్సు : 40 సంలు, నివాసం: శ్రీరాంనగర్, మొయినాబాద్ మండల్, రంగారెడ్డి జిల్లా.
10. పన్నల మహిపాల్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి వయస్సు : 45 సంలు, నివాసం: అత్తాపూర్ గ్రామం, రాజేంద్రనగర్ మండల్, రంగారెడ్డి జిల్లా.
15. కొండకల్ల నవీన్ రెడ్డి తండ్రి అంజి రెడ్డి వయస్సు : 52 సంలు, వృత్తి : వ్యాపారం, నివాసం: ప్లాట్ నెం.347, సెక్రెటేరియట్ కాలనీ, శ్రీరాంనగర్, మణికొండ, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా.
23. లక్ష్మమ్మ భర్త చంద్రయ్య వయస్సు : 50 సంలు, వృత్తి : గృహిణి,
24. ఏ. పెంట రెడ్డి తండ్రి రామ్ రెడ్డి వయస్సు : 60 సంలు, వృత్తి : వ్యవసాయం,
25. ఏ. మాధవ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి వయస్సు : 58 సంలు, వృత్తి : వ్యవసాయం,
23 to 25 వారి ఇద్దరి నివాసం: శ్రీరాంనగర్, మొయినాబాద్ మండల్, రంగారెడ్డి జిల్లా.

పైన తెలిపిన వాది గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదుల పైన Suit for Partition And Separate Possession దావా సర్వే నెంబర్ 56/ఆ, విస్తీర్ణం ఎకరములు 4-38 గుంలు, సర్వే నెంబర్ 57, విస్తీర్ణం ఎకరములు 3-34 గుంలు, సర్వే నెంబర్ 58/ఆ, విస్తీర్ణం ఎకరములు 4-15 గుంలు, సర్వే నెంబర్ 60/ఆ, విస్తీర్ణం ఎకరములు 2-22 గుంలు, సర్వే నెంబర్ 61/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-08 గుంలు, సర్వే నెంబర్ 62/ఆ, విస్తీర్ణం ఎకరములు 2-25 గుంలు, సర్వే నెంబర్ 63/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-38 గుంలు, సర్వే నెంబర్ 64/ఆ, విస్తీర్ణం ఎకరములు 1-27 గుంలు మరియు సర్వే నెంబర్ 65/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-06 గుంలు మొత్తం విస్తీర్ణం ఎకరములు 22-13 గుంలు శ్రీరాంనగర్ గ్రామం, మొయినాబాద్ మండలము రంగారెడ్డి గల భూమి పై దావా వేసియున్నారు. అట్టి కేసులో మిమ్మల్ని ప్రతి వాదిగా చేర్చారు కావునా గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం తమరి హాజరుకై దావాను 17-10-2024 నాటికి మార్చియున్నారు. కావున తమరు 17-10-2024 నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.
"కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది."
శ్రీ ఎస్.రఘునాథ్ రెడ్డి, అడ్వకేట్,
సన్ సిటీ, హైదరాబాద్. ఫోన్ no. 9948344621

గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ రంగారెడ్డి జిల్లా
IA.No. 697 OF 2022
IN
O.S. No. 373 OF 2022

మధ్యన
చిత్తిగిద్ద జ్యోతి ...వాది
మరియు
అత్తపురం బల్వంత్ రెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు
శ్రీయుత

1. అత్తపురం బల్వంత్ రెడ్డి తండ్రి నారాయణ్ రెడ్డి, వయస్సు : 70 సంలు, వృత్తి : వ్యవసాయం,
2. అత్తపురం రాజేందర్ రెడ్డి తండ్రి బల్వంత్ రెడ్డి వయస్సు : 40 సంలు, వృత్తి : వ్యవసాయం, 1 & 2 ఇద్దరి నివాసం: ఇంటి నెం.1-28, శ్రీరాంనగర్, మొయినాబాద్ మండల్, రంగారెడ్డి జిల్లా.
3. పూలపల్లి హేమలత భర్త నర్సింహా రెడ్డి వయస్సు : 35 సంలు, నివాసం: ఇంటి నెం.1-15/1, మణికొండ, గండిపేట్ మండల్, రంగారెడ్డి జిల్లా.
4. అత్తపురం కృష్ణ రెడ్డి వయస్సు : 45 సంలు, నివాసం: ఇంటి నెం.9-66, శంకర్ పల్లి గ్రామం & మండల్, రంగారెడ్డి జిల్లా.
5. తిప్పని కల్పనా భర్త గోపాల్ రెడ్డి వయస్సు : 34 సంలు, వృత్తి : గృహిణి, నివాసం: ఇంటి నెం.2-14, గుండాల గ్రామం, చేవెళ్ళ మండల్, రంగారెడ్డి జిల్లా.
9. అత్తపురం సునందా భర్త శ్రీనివాస్ రెడ్డి వయస్సు : 40 సంలు, నివాసం: శ్రీరాంనగర్, మొయినాబాద్ మండల్, రంగారెడ్డి జిల్లా.
10. పన్నల మహిపాల్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి వయస్సు : 45 సంలు, నివాసం: అత్తాపూర్ గ్రామం, రాజేంద్రనగర్ మండల్, రంగారెడ్డి జిల్లా.
15. కొండకల్ల నవీన్ రెడ్డి తండ్రి అంజి రెడ్డి వయస్సు : 52 సంలు, వృత్తి : వ్యాపారం, నివాసం: ప్లాట్ నెం.347, సెక్రెటేరియట్ కాలనీ, శ్రీరాంనగర్, మణికొండ, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా.
23. లక్ష్మమ్మ భర్త చంద్రయ్య వయస్సు : 50 సంలు, వృత్తి : గృహిణి,
24. ఏ.పెంట రెడ్డి తండ్రి రామ్ రెడ్డి వయస్సు : 60 సంలు, వృత్తి : వ్యవసాయం,
25. ఏ.మాధవ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి వయస్సు : 58 సంలు, వృత్తి : వ్యవసాయం,
23 to 25 వారి ఇద్దరి నివాసం: శ్రీరాంనగర్, మొయినాబాద్ మండల్, రంగారెడ్డి జిల్లా.

పైన తెలిపిన వాది గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదుల పైన Suit for Partition And separate Possession దావా సర్వే నెంబర్ 56/ఆ, విస్తీర్ణం ఎకరములు 4-38 గుంలు, సర్వే నెంబర్ 57, విస్తీర్ణం ఎకరములు 3-34 గుంలు, సర్వే నెంబర్ 58/ఆ, విస్తీర్ణం ఎకరములు 4-15 గుంలు, సర్వే నెంబర్ 60/ఆ, విస్తీర్ణం ఎకరములు 2-22 గుంలు, సర్వే నెంబర్ 61/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-08 గుంలు, సర్వే నెంబర్ 62/ఆ, విస్తీర్ణం ఎకరములు 2-25 గుంలు, సర్వే నెంబర్ 63/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-38 గుంలు, సర్వే నెంబర్ 64/ఆ, విస్తీర్ణం ఎకరములు 1-27 గుంలు, మరియు సర్వే నెంబర్ 65/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-06 గుంలు, మొత్తం విస్తీర్ణం ఎకరములు 22-13 గుంలు, శ్రీరాంనగర్ గ్రామం, మొయినాబాద్ మండలము రంగారెడ్డి గల భూమి పై దావా వేసియున్నారు. అట్టి కేసులో మిమ్మల్ని ప్రతి వాదిగా చేర్చారు కావున గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం IA.No. 697 OF 2022 తమరి హాజరుకై దావాను 17-10-2024 నాటికి మార్చియున్నారు. కావున తమరు 17-10-2024 నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.
"కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది".
శ్రీ ఎస్.రఘునాథ్ రెడ్డి అడ్వకేట్,
సన్ సిటీ, హైదరాబాద్ ఫోన్ నం. 9948344621

సీబీఐటీలో నమూనా ఎన్నికల నిర్వహణ

నార్సింగి: విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడానికి చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ)లోని ఎలక్టరేట్ లిటరసీ క్లబ్(ఈఎల్సీ) ఆధ్వర్యంలో మంగళవారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీవీ నరసింహులు మాట్లాడుతూ.. తొలిసారి ఓటుహక్కు వినియోగించుకుంటున్న యువతీయువకులకు ఈ నమూనా ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్య ప్రక్రియను అర్థం చేసుకోవడానికి ఒక సాధనంగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఈఎల్సీ క్లబ్ కన్వీనర్ డా.జీఎన్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో పనితీరు మెరుగు: యాదయ్య



శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

శంకర్‌పల్లి (చేవెళ్ల), న్యూస్‌టుడే: నైపుణ్య అభివృద్ధి శిక్షణతో సిబ్బంది పని తీరు మెరుగుపడుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం శంకర్‌పల్లిలో మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సరఫరా సిబ్బంది శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బందికి ధ్రువపత్రాలు అందజేశారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని వారికి సూచించారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం హారిక, ఎంపీడీవో వెంకయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంచనా వేశారు.. వదిలేశారు

శునకాల నియంత్రణపై అధికారుల ఉదాసీనత ● కొత్తూరులో సగటున నెలకు 12 మందికి కుక్కకాటు



కొత్తూరులో వీధి కుక్కల స్వైర విహారం

కొత్తూరు, న్యూస్‌టుడే: షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు పురపాలికలో వీధి కుక్కలు భయాందోళన కలిగిస్తున్నాయి. వీధుల్లో తిరుగుతూ రాకపోకలు సాగించే వారిపై దాడులకు దిగుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబర్ 20 వరకు పట్టణ పరిధిలో 112 కుక్క కాటు కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వీటి బెడదపై ఫిర్యాదులు వస్తుండటం, రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న సమస్యపై హైకోర్టు సైతం ఆగ్రహించడంతో వాటి నియంత్రణకు ముఖ్యంగా కుక్కల సంతాన నిరోధకంపై అంతటా చర్యలు ప్రారంభించారు. కానీ కొత్తూరులో మాత్రం కుక్కలు ఎన్ని ఉన్నాయో అంచనా వేసి వదిలేశారు. పుర పరిధిలోని ఫాతిమాపూర్, కుమ్మరిగూడ, స్టేషన్ తిమ్మాపూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ చౌరస్తా, కొత్తూరు తండాలో సుమారు 500 కుక్కలు ఉన్నట్లు శానిటేషన్ సిబ్బంది ప్రాథమికంగా గుర్తించారు. వీటి నియంత్రణకు సంతాన ఉత్పత్తి నిరోధక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నెల క్రితం మొయినాబాద్‌లోని ఓ సంస్థను కూడా సంప్రదించారు. అయినా దానిపై ఎలాంటి ముందడుగు పడలేదు.

ఎక్కడ పట్టుకుంటే అక్కడే..

వీధిలో పట్టుకున్న శునకాన్ని తీసుకొచ్చి పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బోనులో వేస్తారు. పట్టుకొచ్చిన రోజు పూర్తిగా విశ్రాంతి ఇచ్చి మరుసటి రోజు సంతానం కలగకుండా శస్త్ర చికిత్స చేస్తారు. నాలుగు రోజులు అక్కడే ఉంచి పోషకాహారంతో పాటు వాటికి యాంటీబయోటిక్ ఇంజక్షన్లు, పెయిన్ కిల్లర్ మందులు, నట్టల నివారణ మందు, యాంటీ రేబీస్ వ్యాక్సిన్ ఇస్తారు. అనంతరం ఏ వీధిలో పట్టుకున్నారో ఆ వీధికి తీసకొచ్చి వదిలేస్తారు. ఆపరేషన్ చేసినట్లు గుర్తుగా కుక్క ఎడమ చెవి చివరి భాగం కొంత కత్తిరిస్తారు. ఇలాంటి శునకాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదు. దాడి చేయవు. వాటిల్లో ఉద్రేకం తగ్గుతుంది.

చర్చించి చర్యలు తీసుకుంటాం

–బాలాజీ, మున్సిపల్ కమిషనర్, కొత్తూరు

కుక్కల నియంత్రణకు గతంలో పలు చర్యలు తీసుకున్నా అవి మళ్లీ వస్తున్నాయి. సంతాన ఉత్పత్తి నియంత్రణకు ఇటీవల ఓ సంస్థను సంప్రదించాం. ఒక్కో కుక్కకు రూ.1,600 ఖర్చు అవుతుందన్నారు. ఈ లెక్కన పెద్ద ఎత్తున వెచ్చించాల్సి ఉంటుంది. పాలకవర్గంతో చర్చించి దశలవారీగా చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్:	8008573330
శంకర్‌పల్లి :	8008573266
షాద్‌నగర్:	8008573907
శంషాబాద్:	9963096353

శంషాబాద్, కొత్తూరు, న్యూస్‌టుడే:

? శంషాబాద్‌మండలం కేబీ దొడ్డి-రాయన్నగూడ రహదారిపై గుంతలు మడుగులను తలపిస్తున్నాయి. రెండు అడుగుల లోతు గోతులు కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. –మల్లికార్జున్, కేబీ దొడ్డి

✓ కొంత మంది భూయజమానులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో కేబీ దొడ్డి-రాయన్నగూడ రహదారి విస్తరణ పనులు తాత్కాలికంగా ఆగాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రహదారిలో గోతులు ఏర్పడ్డ విషయం మా దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తాం. –విజయ్, సహాయ ఇంజినీర్, ఆర్అండ్‌బీ

? జాతీయ రహదారిపై తిమ్మాపూర్ నుంచి చేగూరు దారిలో వేగ నిరోధకాలు లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. –తిమ్మాపూర్ గ్రామస్థులు

✓ చేగూరు కన్హా శాంతి వనానికి ప్రముఖులు వస్తుండటం, భద్రత రీత్యా వేగ నిరోధకాలు తొలగించారు. అత్యవరం అనుకునే చోట ఉన్నతాధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయిస్తాం. –హేమంత్, పీఆర్ ఏఈ

మూసీ బాధితులకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మూసీ బాధితుల కోసం అత్తాపూర్‌లోని ఆర్డీవో, రాజేంద్రనగర్‌లోని తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీవో వెంకట్ రెడ్డి తెలిపారు. మూసీ నదిలో నిర్మాణాలు ఉండి అందులో నివసించేవారు సందేహాలను నివృత్తి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యాలయ పని వేళల్లో వచ్చి తమ సందేహాలను తీర్చుకోవచ్చన్నారు.

భారాస వైఖరి సరికాదు: కాంగ్రెస్

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: మూసీ అభివృద్ధి విషయంలో భారాస నాయకులు అనవసరంగా బాధితులను మభ్యపెడుతున్నారని కాంగ్రెస్ నాయకుడు సామ ఇంద్రపాల్‌రెడ్డి అన్నారు. నదీగర్భంలో ఉన్న నిర్మాణాలను మాత్రమే తొలగించాలని నిర్ణయించారన్నారు. బాధితులను ఒప్పించాకే ఇళ్లను వారిని ఖాళీ చేయిస్తున్నారన్నారు. వాస్తవం ఇదైతే భారాస నాయకులు కేటీఆర్, ఇతర మాజీ మంత్రులంతా అత్తాపూర్ వచ్చి బహిర్గాన్‌లో ఇప్పుడే కూల్చివేతలు చేస్తున్నట్లు వారి తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ఎలాంటి నష్టం జరగదన్నారు. భారాస హయాంలో బాధితులను ఆదుకుంటే చెప్పుకునే అవకాశం కూడా ప్రజలకు లేకుండా ఉండేదని, ఆ విషయాన్ని ఆ పార్టీ నేతలు గుర్తుచేసుకోవాలన్నారు.

అభివృద్ధి పనులు వేగంగా చేపట్టండి: ప్రకాష్‌గౌడ్



వెంకటేశ్వరకాలనీలో గాయత్రి ఆలయం ప్రారంభం

కాటేదాన్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిందని పనులు వేగంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అధికారులకు సూచించారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లిలోని తన నివాసంలో హెచ్ఆర్‌డీసీఎల్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. శంషాబాద్, నార్సింగి పురపాలిక పరిధిలో ఎక్కడ ఏ రోడ్డు నిర్మాణం చేపట్టాలో వారితో చర్చించారు. రూ.60 కోట్లతో శంషాబాద్ రైల్వే క్రాసింగ్ మొదలు ధర్మగిరి వరకు, శంషాబాద్ బస్టాప్ నుంచి రాళ్లగూడ ఇంటర్నేషనల్ స్కూల్ ఆపై బెంగళూరు జాతీయ రహదారి రోడ్డు నిర్మాణాలకు రూ.48 కోట్లు, నార్సింగి పురపాలిక పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డు నుంచి మంచిరేవుల లింకు రోడ్డుకు రూ.13 కోట్లు కేటాయించారన్నారు. జిల్లెడ లింకురోడ్డు నుంచి రూ.8.25 కోట్లతో బీరప్ప దేవాలయం వరకు కాంక్రీట్, పైప్‌లైన్‌తో పాటు రహదారి నిర్మాణాలు జరిపించాలని నిర్ణయించారు. సమావేశంలో హెచ్ఆర్‌డీసీఎల్ డీఈ విజయ్ కుమార్, ఏఈ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ: మణికొండ వెంకటేశ్వరకాలనీలో మంగళవారం గాయత్రిమాత ఆలయం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనకు, మానసిక ప్రశాంతతకు ఆలయాలు దోహదం చేస్తాయన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కె.రామకృష్ణారెడ్డి, పద్మారావు, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతకు భక్తి మార్గం ఆచరణీయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

కేశంపేట: మానవ జన్మ ఎంతో ఉత్తమమైందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రస్తుతం వికృత చేష్టల మధ్య మనం బందీలమై ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో గురువుల మార్గదర్శకత్వంలో ఆధ్యాత్మికత వైపు నడవాల్సిన అవసరం ఉందన్నారు. కిషన్ ప్రభు ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో మంగళవారం తొమ్మిదిరేకుల గ్రామ శివాలయంలో వ్యవస్థాపకులు ఉమ్మెంతల మహేశ్వర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశంతో పాటు భగవద్గీత, విష్ణుసహస్రనామం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. వీటిలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమితి నూతన అధ్యక్షుడిగా అయ్యపురెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శివరాములు, యుగంధర్‌రెడ్డి, అనసూయ, వీరేశ్, విశాల, కరుణాకర్ రెడ్డి, సురేశ్‌రెడ్డి, జగదీశ్వర్, రంగయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

విత్తన లోపంతో పంట నష్టపోయామని ఫిర్యాదు

కేశంపేట: విత్తన లోపం కారణంగా పంట నష్టపోయిన తమకు న్యాయం జరిగేలా చూడాలని అల్వాల గ్రామ రైతులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఓ కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలు సాగు చేసి నష్టపోయామని, తమకు న్యాయం చేయించాలని ఆయన్ను కోరారు.

విద్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు



చేవెళ్ల ప్రగృత పాఠశాలలో..



షాద్‌నగర్: కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో..



కాటేదాన్‌లో పయోనీర్ పాఠశాలలో..

కాటేదాన్, చేవెళ్ల, షాద్‌నగర్‌న్యూటౌన్, కొత్తూరు, జిల్లేడు చౌదరిగూడెం, కొందుర్గు, షాబాద్, న్యూస్‌టుడే: పాఠశాలలకు దసరా సెలవులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మంగళవారం పలు పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ విశిష్టతను వివరించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు తిరుగుతూ పాటలుపాడుతూ ఆడారు.

కంటి పరీక్షలు ప్రతి ఒక్కరికి అవసరం

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని ఐరిస్ ఫౌండేషన్ వైద్యులు సోనాలి అన్నారు. కంటిని నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్ బ్రిగేడ్ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పలువురు చిన్నారులు దృష్టి లోపాన్ని గుర్తించకపోవడంతో చదువులో వెనకబడిపోతారన్నారు. అలాంటి వారిని గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, ప్రవీణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అవాంతరాల్లేకుండా చూడాలి

కేశంపేట: తాగునీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి రాజారత్నం అన్నారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల మంచి నీటి సరఫరా సహాయకులకు నాలుగురోజుల శిక్షణను మంగళవారం ఇప్పలపల్లి రైతు వేదికలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, ఏఈలు నాగమణి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కొండకల్ భూ అక్రమాలపై ఫిర్యాదు

శంకర్‌పల్లి(చేవెళ్ల): కొండకల్‌లోని సర్వేనంబరు 555లో జరిగిన భూ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ గ్రామస్థులు శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. బిల్లా దాఖల భూములను సంబంధం లేని కొందరు వ్యక్తులు తమ పేర్లపై మార్చుకున్నారని అందులో ఆరోపించారు. వాస్తవ సాగుదారులకు దక్కాల్సిన భూములను అన్యాక్రాంతం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని కోరారు.

ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్



వెంకటాపూర్‌లో సభ్యత్వ నమోదులో..

మొయినాబాద్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ(టీపీయూఎస్) సంఘం రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్ డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను రూపొందించి అమలును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మంగళవారం మొయినాబాద్ మండలంలో పలు గ్రామాల్లోని పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు తుకారం, ప్రధాన కార్యదర్శి వినోద్‌యాదవ్, చంద్రశేఖర్, జోసెఫ్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ విద్యార్థికి డీఎస్సీలో 7వ ర్యాంకు



హనుమంతు

షాబాద్,: షాబాద్ మండల కేశవగూడకు చెందిన హనుమంతు డీఎస్సీ 2024 ఫలితాల్లో సత్తా చాటాడు. రాష్ట్రస్థాయిలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ విభాగంలో ఏడో ర్యాంకు సాధించాడు. నిరుపేద కుటుంబంలో పుట్టిన హనుమంతు పదోతరగతి చదువుతున్నపుడే తండ్రి బాలయ్య మృతి చెందాడు. తల్లి మణెమ్మ, తమ్ముడు ఆంజనేయులుతో పాటు వ్యవసాయం చేస్తూ చదువుకున్నాడు.

ఆదమరిస్తే అంతే..



కొందుర్గు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయమైంది. కొత్తగా ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాల బారిన పడే అవకాశాలున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కొందుర్గు

ఎసైన్డ్ భూముల క్రయవిక్రయాలు చేస్తే క్రిమినల్ కేసులు

శంషాబాద్, న్యూస్‌టుడే: ఎసైన్డ్ భూములను క్రయవిక్రయాలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని శంషాబాద్ తహసీల్దార్ రవీందర్‌దత్తు హెచ్చరించారు. మదనపల్లి రెవెన్యూ నంబరు 50లోని 500 ఎకరాలను ప్రభుత్వం గతంలో రైతులకు ఎసైన్డ్ చేసింది. బెంగళూర్ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ భూములపై కన్నేసిన స్థిరాస్తి వ్యాపారులు కొంత కాలంగా క్రయవిక్రయాలు చేస్తుండడంతో స్థానికంగా కలకలం రేగుతోంది. స్థానికుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు మంగళవారం మదనపల్లి ఎసైన్డ్ భూముల్లో ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ భూముల్లో ఎలాంటి కట్టడాలు నిర్మించొద్దన్నారు.

క్రీడాకారులకు అభినందన

జిల్లేడు చౌదరిగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఇంద్రనగర్ మహాత్మ జ్యోతిరావు పులే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు 68వ ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. అండర్ 14 విభాగంలో వాలీబాల్, కబడ్డీల్లో ద్వితీయ బహుమతి, 100 మీ, 600మీటర్ల పరుగు పందెంలో బహుమతులు పొందారన్నారు.

పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయమా?: భాజపా



సమావేశంలో మాట్లాడుతున్న అభయ్‌పాటిల్

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పాలనలో పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయం జరుగుతోందని భాజపా తెలంగాణ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జి అభయ్‌పాటిల్ విమర్శించారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం షాద్‌నగర్‌లో నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైడ్రాను తీసుకువచ్చి పేదలతో ఒకలా ధనికులతో మరోలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు గడువు తీరినా వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ అప్పులపాలయిందన్నారు. భారాస, కాంగ్రెస్‌ల పాలనతో విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు దేశాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న భాజపాకు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. సమావేశంలో మాధవి, శ్రీవర్ధన్‌రెడ్డి, బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దసరా నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు



చేవెళ్లలోని వేంకటేశ్వర ఆలయం

చేవెళ్ల: దసరా నవరాత్రి ఉత్సవాలకు చేవెళ్లలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ముస్తాబయింది. ఏటా దసరా పండగ సందర్భంగా ఇక్కడ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వేడుకలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు వామనాచారి తెలిపారు. 3న గురువారం పంచామృత అభిషేకంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, సాయంత్రం స్వామివారి పల్లకి సేవ ఉంటుందన్నారు. 4న చంద్రప్రభ వాహనసేవ, 5న రథోత్సవం, 6న హంసవాహన సేవ, 7న సింహవాహన సేవ, 8న శేషవాహన సేవ, 9న గజవాహన సేవ, 10న హనుమంతవాహన సేవ, 11న గరుడవాహన సేవ, 12న విజయదశమి సందర్భంగా తెప్పోత్సవం, రాత్రి అశ్వవాహన సేవ, షమీ పూజతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ఈవో నరేందర్ తెలిపారు.

పాఠశాల సొత్తు విక్రయించేందుకు ప్రధానోపాధ్యాయుడి యత్నం.. అడ్డుకున్న గ్రామస్థులు

షాబాద్, న్యూస్‌టుడే: పాఠశాలను అభివృద్ధి చేయాల్సిన ప్రధానోపాధ్యాయుడే గుట్టుచప్పుడు కాకుండా అందులోని సామగ్రిని విక్రయించడానికి సిద్ధమవగా గ్రామస్థులు పట్టుకున్నారు. ఈ సంఘటన మంగళవారం షాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని పాత పాఠ్యపుస్తకాలు, బెంచీలు, ఇతర సామగ్రిని ప్రధానోపాధ్యాయుడు గోవింద్ విక్రయించడానికి సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు అక్కడికి చేరుకుని ఆయన్ను నిలదీయడంతో పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీనిపై వారు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఇంతలోనే ఆయన ఈ నెల 23న సదరు పాఠ్యపుస్తకాలు, సామగ్రిని అమ్మేందుకు తీర్మానించిన ట్లు రిజిష్టర్‌లో రాసి ఉపాధ్యాయుల సంతకాలు తీసుకున్నారు. అనుమానంతో గ్రామస్థులు వారిని నిలదీయగా ఈ రోజే సంతకాలు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై డీఈవోతో పాటు, కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులు చెబుతున్నారు. టీసీ, బోనఫైడ్ ధ్రువపత్రాల కోసం వచ్చే విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తారని వారు ఆరోపిస్తున్నారు. కాగా ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడు గోవింద్‌ను వివరణ కోరేందుకు 'న్యూస్‌టుడే' ఫోన్‌లో ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.

తెల్లవారుజామునే మందుబాబుల హల్‌చల్

నార్సింగి, న్యూస్‌టుడే: తెల్లవారుజామునే మందుబాబులు హల్‌చల్ చేయగా వద్దని వారించిన వారిపై దాడి చేసిన సంఘటన గండిపేట మండలం పుప్పాలగూడలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి, ఎస్సై మునీందర్ వివరాల ప్రకారం..స్థానిక అనంత పద్మనాభస్వామి దేవాలయం సమీపంలోని ఖాళీ ప్రదేశంలో మంగళవారం ఉదయం 7 గంటలకు కొంత మంది యువకులు మద్యం తాగుతుండటాన్ని గమనించిన స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మందుబాబులు గొడవకు దిగడమే కాకుండా స్థానికుల ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దాడికి పాల్పడిన వారిని ఠాణాకు తరలించారు. స్థానికులపై దాడికి పాల్పడిన వారిలో చింతల్ బస్తీకి చెందిన న్యాయవాది తరుణ్‌తో పాటు రోహిత్, నితేష్, రాజు, నిఖిల్ ఉన్నారు. నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం

కొందుర్గు: కొందుర్గు మండలం రేగడి చిల్కమర్రికి చెందిన రాచూరి జనార్దన్‌రెడ్డి(64) రైతు. రోజూ మాదిరిగా మంగళవారం ఉదయం పొలానికి బయల్దేరిన ఆయన సోమవారం రాత్రి కురిసిన గాలివానకు తెగిపడిన విద్యుత్ వైర్లు కనిపించక వాటిపై అడుగేశారు. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు.

ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్న ఇద్దరి అరెస్టు



కల్తీ పదార్థాలతో నిందితులు


శంషాబాద్, న్యూస్‌టుడే: ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్న ఓ పరిశ్రమలో మంగళవారం ఆర్జీఐఏ పోలీసులతో కలిసి శంషాబాద్ జోన్ ఎస్వోటీ బృందం ఆకస్మిక తనిఖీ చేపట్టింది. విక్రయానికి సిద్ధంగా ఉన్న రూ.25 వేల కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు వారిని అరెస్టు చేసింది. ఆర్జీఐఏ ఇన్‌స్పెక్టర్ కె.బాలరాజ్ వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లికి చెందిన రాజేశ్ ఉపాధ్యాయ, బేగంబజార్‌కు చెందిన శ్రీరాం తివారీ ఇద్దరు కలిసి నిత్యావసర సరకుల సరఫరా వ్యాపారం చేస్తున్నారు. ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న దురాశతో ఇటీవల శంషాబాద్ సింప్లెక్ సమీపంలో శ్రీబాలాజీ ఇండస్ట్రీస్ పేరుతో గిడ్డంగిని ఏర్పాటు చేశారు. మిరప పొడి, పసుపు, టమాటా సాస్‌లను సింథటిక్ రంగులతో కలిపి కల్తీ చేసి విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేయగా ఆహార పదార్థాల కల్తీ గుట్టురట్టయింది.

యువతి అదృశ్యం

మొయినాబాద్: ఉద్యోగానికంటూ ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. మొయినాబాద్ పోలీసుల వివరాల ప్రకారం.. నాగిరెడ్డిగూడకు చెందిన యువతి(19) నగరంలోని ప్రైవేటుసంస్థలో ఉద్యోగం చేస్తోంది. రోజూ మాదిరిగానే సోమవారం ఉదయం విధులకు వెళుతున్నట్లు ఇంట్లో నుంచి వెళ్లి రాత్రయినా తిరిగి రాలేదు. బంధువులు, ఇతరత్రా ప్రదేశాల్లో ఆరా తీసినా జాడ దొరక్కపోవడంతో కుటుంబసభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ద్విచక్ర వాహనం చోరీ

శంషాబాద్: కొత్తూరు మండలం శేరీగూడ భద్రాయిపల్లికి చెందిన బి.విజయ్‌కుమార్ న్యాయవాది. ఎప్పటిలా గతనెల 26న ఉదయం శంషాబాద్ మండల పరిధి పాలమాకుల బస్టాప్ వద్ద తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి హైదరాబాద్‌కు వెళ్లొచ్చేసరికి కనిపించలేదు. పరిసరాల్లో వెతికినా ఆచూకీదొరకలేదు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు.



(c) eenadu



బాలాపూర్‌లో పనులు ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

బాలాపూర్, న్యూస్‌టుడే: ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత అన్నారు. 18వ డివిజన్ సీఎం నగర్ టౌన్‌షిప్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఆమె మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వి.ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ బండారి మనోహర్, నాయకులు అప్పారావు, సంజీవరెడ్డి, సతీష్‌రెడ్డి, రాంప్రసాద్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం

•మహేశ్వరం •ఇబ్రహీంపట్నం •కల్వకుర్తి

తుక్కుగూడ అభివృద్ధికి వినతి

మహేశ్వరం, న్యూస్‌టుడే: తుక్కుగూడ పురపాలక ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన బరిగెల హేమలత మంగళవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తుక్కుగూడ పురపాలక అభివృద్ధి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో భాజపా నేత లక్ష్మణ్ ఉన్నారు.



చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఛైర్‌పర్సన్ హేమలత

సీపీఎం కార్యదర్శిగా కొమ్ము చెన్నయ్య

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామ సీపీఎం కార్యదర్శిగా కొమ్ము చెన్నయ్యను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకుడు మధుసూదన్‌రెడ్డి.. చెన్నయ్యను సత్కరించారు. నాయకులు కానుగుల వెంకటయ్య, అంజయ్య, దుబ్బ చెన్నయ్య, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో వెల్జాల్ విద్యార్థుల ప్రతిభ

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లి మండలం వెల్జాల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బి.కార్తీక్, టి.శివశంకర్ ఎస్జీఎఫ్ క్రికెట్ అండర్‌-14 విభాగంలో జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారని పీడీ పరమేష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం నసీమ అభినందించారు.

మట్టిని అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లికి సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన మట్టిని రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. అక్రమంగా మట్టిని నిల్వ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.



రోగులకు చికిత్స సరే.. భవనానికో?

యాచారం సీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరింది. రోగులు, వైద్య సిబ్బంది రోజూ భయంతో గడపాల్సి వస్తోంది. పైకప్పు పెచ్చులూడుతోంది. 35 గ్రామాల్లో ఉంటున్న 60వేల జనాభాకు సేవలందించే ఆసుపత్రి భవనానికి కనీస మరమ్మతులు లేవు. ప్రమాదం జరగక ముందే భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, యాచారం

220 గ్రామాలు.. 3,42,381 మంది ఓటర్లు



ఇటీవల ఎన్నికల్లో తుక్కుగూడ వద్ద..

సిద్ధమైన తుది ఓటరు జాబితా



నాగారం పంచాయతీ కార్యాలయం

మహేశ్వరం, కందుకూరు, ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, ఆమనగల్, తలకొండపల్లి, మాడ్గుల, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి అంకం పూర్తయింది. అధికారులు పల్లె ఓటర్ల తుది జాబితాను శనివారం ప్రకటించారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో వార్డుల వారీగా రూపొందించిన జాబితాను ఆయా పంచాయతీ కార్యాలయాల్లోని నోటీసు బోర్డుల్లో ప్రదర్శించారు. గతంలో పోల్చితే ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగింది.

ఓటర్ల జాబితా రూపకల్పనలో పంచాయతీ అధికారులు, బీఎల్‌వోలు, ఎంపీడీవోలు ముఖ్య భూమిక పోషించారు. లోక్‌సభ ఎన్నికల ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకొని వార్డుల వారీగా జాబితా తయారు చేశారు. సెప్టెంబరు 6వ తేదీన ముసాయిదా జాబితాను ప్రకటించారు. 9వ తేదీన జిల్లా స్థాయిలో 10వ తేదీన మండల స్థాయిలో వివిధ రాజకీయ పక్షాలతో సమావేశాలు నిర్వహించారు. 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించారు. వాటిని పరిశీలించిన అనంతరం శనివారం తుది జాబితా ప్రకటించారు. మహేశ్వరం నియోజకవర్గంలో 65 పంచాయతీల్లో 93,802 మంది ఓటర్లు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 61 పంచాయతీల్లో 1,19,427 మంది ఓటర్లు, కల్వకుర్తి నియోజకవర్గంలో 94 పంచాయతీల్లో 1,29,152 మంది ఓటర్లు ఉన్నారు. మహేశ్వరం మండలంలోని హర్షగూడ పంచాయతీని తుక్కుగూడ పురపాలికలో ఇటీవల కలిపారు. ఆదేవిధంగా ఇబ్రహీంపట్నం, యాచారం మండలాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఆయా మండలాల్లో పెరిగిన వారంతా యువత కావడం విశేషం.

రిజర్వేషన్లపై చర్చ.. 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లు పదేళ్ల కొనసాగించాలని గత ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రిజర్వేషన్ల అంశం ప్రధానంగా చర్చకు వస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలనే అంశం తెరపైకి రావడంతో ప్రభుత్వం ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో ఓటర్ల వివరాలు

మండలం	పంచాయతీలు	వార్డులు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
మహేశ్వరం	30	258	21,591	21,438	4	43,033
కందుకూరు	35	312	25,577	25,191	1	50,769
ఇబ్రహీంపట్నం	14	144	15,378	15,558	2	30,938
యాచారం	24	232	24,241	24,253	1	48,495
మంచాల	23	216	20,337	19,656	1	39,994
కడ్తాల్	24	210	17,214	16,314	1	33,529
తలకొండపల్లి	23	272	18,807	18,357	1	37,165
ఆమనగల్	13	112	7247	7160	0	14,407
మాడ్గుల	34	302	22,488	21,563	0	44,051

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం 80085 73290
ఇబ్రహీంపట్నం 80085 73295
ఆమనగల్, కడ్తాల్ 98481 98888
ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే

బాలాపూర్, కందుకూరు, మంచాల, న్యూస్‌టుడే

? నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి కమ్మగూడ వరకు సీసీ రోడ్డు వేశారు. ఇరువైపులా మట్టి వేయకుండా వదిలేశారు. — యాదగిరిరావు, సెవెన్‌హిల్స్ కాలనీ, నాదర్‌గుల్

✓ రహదారి అంచుల వద్ద మట్టి పోయిస్తాం. — విశిలేకుమార్‌గౌడ్, ఏఈ, బడంగ్‌పేట

? హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి కొత్తూరు గ్రామ సమీపంలో బిడ్జి వద్ద రోడ్డు కుంగిపోయింది. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. — ఎండీ అలీ, నేదునూరు

✓ సమస్య పరిష్కరిస్తాం. — గంగాధర్, ఏఈ, ఎన్‌హెచ్ఏఐ

? లింగంపల్లిలో దోమల బెడద ఎక్కువగా ఉంది. —మహేందర్, లింగంపల్లి

✓ ఫాగింగ్ నిర్వహిస్తాం. —బాలశంకర్, ఎంపీడీఓ మంచాల

ఉపాధి కల్పనకు పెద్దపీట

తలకొండపల్లి: రాష్ట్రంలో యువతకు నైపుణ్యాలు నేర్పి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని టాస్క్ సీవోవో ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. తలకొండపల్లి మండలం వీరన్నపల్లి, రాంపూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. టాస్క్ సీవోవో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో రెడ్డి సేవాసంఘం సభ్యులు ఆయనను సన్మానించారు.

దసరా లోపు రైతుబంధు చెల్లించాల్సిందే

కడ్తాల్: దసరా లోపు రైతులకు రైతుబంధు, రైతు బీమా, పాల బిల్లులు చెల్లించాలని.. లేకుంటే ఉద్యమిస్తామని మాజీ జడ్పీటీసీ సభ్యుడు దశరథ్ నాయక్ హెచ్చరించారు. కడ్తాల్‌లో మంగళవారం భారాస నాయకులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ వెంకటేశ్ గుప్తా, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

కందుకూరు: నేదునూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ వాలంటీర్లు స్టడీ మెటీరియల్, పుస్తకాలు అందజేశారు.

పరిసరాల శుభ్రతతోనే ప్రజారోగ్యం

మంచాల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ బాలశంకర్ కోరారు. సిరి రిసార్ట్స్ సహకారంతో కాగాజ్‌ఘాట్‌లో శ్రమదానం నిర్వహించారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు 3 నుంచి



మైసమ్మ అమ్మవారు



రాజేశ్వరీ దేవి



మైసిగండిలో ముస్తాబైన ఆలయం

కడ్తాల్ (ఆమనగల్లు): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ, శివ, రామాలయాల్లో గురువారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 3 నుంచి ప్రారంభం కానున్నాయి. వైభవంగా ఉత్సవాలను నిర్వహించేందుకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ చర్యలు చేపట్టింది. ఆలయాలకు రంగులు వేసి, విద్యుత్తు దీపాలతో ముస్తాబు చేసింది. ఆలయ ఫౌండర్ ట్రస్టీ లక్ష్మీశిరోళి, కార్యనిర్వహణ అధికారి స్నేహలత ఉత్సవాలకు సంబంధించిన వివరాలను మంగళవారం వెల్లడించారు. 3వ తేదీ గురువారం అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి ఉత్సవాలను ప్రారంభిస్తామని తెలిపారు. 12వ తేదీ వరకు అమ్మవారికి రోజుకొక అలంకారం చేసి ప్రత్యేక పూజలు చేస్తామని వెల్లడించారు. ఉత్సవాలకు పలు జిల్లాల నుంచి భారీ ఎత్తున భక్తులు రానున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు తాగునీరు, భోజన వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. భక్తుల స్నానానికి శివాలయం సమీపంలోని కోనేరును సిద్ధం చేశామని పేర్కొన్నారు.

మహేశ్వరం: మహేశ్వరంలోని రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 3 నుంచి 12 వరకు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లె కుమార్, ఈవో మురళీకృష్ణ తెలిపారు.

ఆటలాడి.. సమస్యలు తెలుసుకొని..



విద్యార్థులతో వాలీబాల్ ఆడుతున్న కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: చదువుతోనే ఏదైనా సాధించవచ్చని, ప్రతి విద్యార్థి ముందుగా చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. సోమవారం రాత్రి ఇబ్రహీంపట్నం గురుకుల పాఠశాల, వసతిగృహాలను ఆయన తనిఖీ చేసి అనంతరం వసతిగృహంలోనే బస చేసిన విషయం తెలిసిందే. అర్ధ రాత్రి వరకు పదో తరగతి, ఇంటర్ విద్యార్థులతో ముచ్చటించారు. పలు అంశాలపై చర్చించారు. భోజనం, వసతులు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామునే నిద్రలేచి విద్యార్థులు, వ్యాయమ ఉపాధ్యాయుడితో కలిసి వాకింగ్ చేశారు. అనంతరం విద్యార్థులతో వాలీబాల్ ఆడారు. ఉదయం ఆరున్నరకు అక్కడ నుంచి బయటకు వచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరూధిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన చదువు అవసరం

ఇబ్రహీంపట్నం: ప్రతిభ, క్రమశిక్షణతో కూడిన చదువు అలవర్చుకోవాలని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ నాగయ్య అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్‌లో నూతనంగా చేరిన విద్యార్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. కళాశాల కార్యదర్శి డాక్టర్ ప్రదీప్, ప్రిన్సిపల్ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

SIDDHARTHA
INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
(Autonomous, Approved by AICTE, Affiliated to J.N.T.U.H)
Vinobhanagar, Ibrahimpatnam, Ranga Reddy (Dist)
Email: info@siddhartha.ac.in, Ph. Nos: 9505040506, 8106918153 www.siddhartha.ac.in
Admission Notification for B-Category Seats in MBA
ICET CODE: SIEI | INTAKE :120 | "B" CATEGORY SEATS: 36
Applications can be had from the college office on all working days from 9.30 A.M to 4 P.M. Alternatively the application form can be downloaded from college website. The last date for submission of filled in applications is 05/10/2024. The admission will be made as per the TGCHE Guidelines.
ICET – SPOT ADMISSIONS - MBA
Vacancy positions of leftover / Drop outs / cancellations seats after ICET-2024 counselling for MBA course will be filled up as per Convener ICET-2024 Spot Admissions Guidelines. Candidates who are interested to take admission have to apply before 08/10/2024 and to be present in the college premises on 08/10/2024 along with all original certificates.
Date: 02.10.2024 Sd/- PRINCIPAL

SIDDHARTHA
WOMENS DEGREE COLLEGE
(Approved by AICTE & Affiliated to Osmania University)
Balapur 'X' Roads, Hyderabad, RR Dist.
Email: gp.sdcw@gmail.com Ph. No: 8885093969,7893969789
ICET CODE:SDMW | INTAKE : 60 | "B" CATEGORY SEATS: 18
Applications can be had from the college office on all working days from 9.30 A.M to 4 P.M. Alternatively, the application form can be downloaded from college website. The last date for submission of filled in applications is 04/10/2024. The admission will be made as per the TGCHE Guidelines.
ICET – SPOT ADMISSIONS - MBA
Vacancy positions of leftover / Drop outs / cancellations seats after ICET-2024 counseling for MBA course will be filled up as per ICET-2024 Spot Admissions Guidelines. Candidates who are interested to take admission have to apply before 08/10/2024 and to be present in the college premises on 08/10/2024 along with all original certificates.
Date:02-10-2024 Sd/- PRINCIPAL

SIDDHARTHA
INSTITUTE OF COMPUTER SCIENCES
(Approved by AICTE & Affiliated to Osmania University)
Vinobhanagar, Ibrahimpatnam, Rangareddy Dist - 501 506.
Email: sics_08@yahoo.com, Ph. No: 9505040506, 8106918153,
Admission Notification for B-Category Seats in MBA
ICET CODE: SIDD | INTAKE : 180 | "B" CATEGORY SEATS: 54
Applications can be had from the college office on all working days from 9.30 A.M to 4 P.M. Alternatively the application form can be downloaded from college website. The last date for submission of filled in applications is 05/10/2024. The admission will be made as per the TGCHE Guidelines.
ICET – SPOT ADMISSIONS - MBA
Vacancy positions of leftover / Drop outs / cancellations seats after ICET-2024 counselling for MBA course will be filled up as per Convener ICET-2024 Spot Admissions Guidelines. Candidates who are interested to take admission have to apply before 08/10/2024 and to be present in the college premises on 08/10/2024 along with all original certificates.
Date: 02.10.2024 Sd/- PRINCIPAL

PUBLIC NOTICE
It is hereby informed to the general public that my client Mrs. SINDHU PRIYA VELPULA, W/o. Mr. NAGA KOUSHIK BADDULA, R/o KHAMMAM prepared to purchase and enter into registration of sale deed by paying total sale consideration to M/s MAYTRI CONSTRUCTIONS represented by Managing Partner V. PRAVEEN REDDY, S/o. V.Janardhan Reddy, R/o. Torror Village, Ranga Reddy District in respect of Plot No.35, admeasuring 167 sq.yards in MAYTRI KUTEER in Sy.No.381/p, 382, 383, HMDA L.P.No 000059/LO/PLG/HMDA/2020 Dated 1st April 2022 in Maheshwaram Revenue Village and Gram Panchayat, Maheshwaram Revenue Mandal, Rangareddy District, Sub Register SRO Maheshwaram, Ranga Reddy Dist. Telangana and bounded on **WEST:** 30 ft Wide Road, **NORTH:** Plot No.36, **SOUTH:** Plot No.34 and **EAST:** Plot No.1. Hence, the general public are hereby invited to submit their objections, if any, in the below mentioned address within 10 days from the date of this publication.
M/s. C.M.SRIDHAR
Associates and Advocates
Off: H.No. 2-2-1109/BK/MIG/93, 4th Floor, Nandanavanam, Bagh Amberpet, Hyderabad.
Cell No. **9652123484**
Date: 02.10.2024
Place:Hyderabad



కడ్తాల్ ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సిటీ పాఠశాలలో..



ఆమనగల్లు ఉన్నత పాఠశాలలో..



మీర్‌పేట లార్డ్స్ స్కూల్‌లో..



ఆర్కేపురంలో..



నేదునూరు ఆదర్శ పాఠశాలలో..



అల్కాపురి కాలనీలో..



బడంగ్‌పేటలో..

సందడిగా బతుకమ్మ సంబురాలు



ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాలలో...

తలకొండపలి, ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్‌మెట్, మంచాల, బాలాపూర్, కందుకూరు, ఆర్కేపురం, యాచారం, ఆమనగల్లు, కడ్తాల్, మీర్‌పేట, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని దాదాపు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలతో బతుకమ్మలను విద్యార్థినులు తయారు చేసి పాఠశాలల ఆవరణలో ప్రదర్శించారు. ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.

CAUTION NOTICE
It is hereby informed to the public in general that my client's **1) Sri Parne Karthik Reddy, S/o. Late Devendar Reddy, Aged about 33 years, Occ: Business, R/o. H.No.7-39, Road No.1, Sainagar Colony, Pedda Amberpet, Hayathnagar Mandal, Rangareddy District. and 2) Sri Madigela Madhusudhan Reddy, S/o. Muthyam Reddy, Aged about 44 years, Occ: Business, R/o. H.No.16-11-685/686, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad.,** are intending to purchase all that the piece and parcel of the agricultural land, admeasuring to an extent of Ac. 01.0375 Gts in Survey No.252/A/2 situated at Kothur Village, Kandukur Mandal, Ranga Reddy District, Telangana from **Smt. Farzana Begum, W/o Mohd Abdul Moyeed, and also** all that the piece and parcel of the agricultural land, admeasuring to an extent of Ac.01.0375 Gts in Survey No.252/A/1 situated at Kothur Village, Kandukur Mandal, Ranga Reddy District, Telangana from **Sri Mohd Abdul Moyeed S/o Abdul Rasheed both are, R/o H.No.22-2-217, Dabeerpura, Charminar, Hyderabad.** If any Individual, Firm, Company, HUF etc., have any objections or claims over the said property they must raise their objections within one week from the date of this Notice by contacting the said Advocate with all the available Documents/Records if any.
Hence this Notice
Sd/- **G.PAVAN KUMAR**
Advocate
H.No.3-11-473/1, Shiva Mahindra Nilayam, Shiva Ganga Colony, L.B.Nagar, Hyderabad-500070, **Cell: 8142601555**

నాలుగేళ్ల తర్వాత శస్త్రచికిత్సలు ప్రారంభం



మహేశ్వరం సీహెచ్‌సీలో ఆపరేషన్ చేసిన వైద్యులు

ఈనాడు కథనానికి స్పందన

మహేశ్వరం, న్యూస్‌టుడే: మహేశ్వరం సీహెచ్‌సీ ఆపరేషన్ థియేటర్‌లో శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఇన్‌ఛార్జి వైద్యులు అమీర్‌సిద్ధిఖి తెలిపారు. ప్రతి సోమ, గురువారం కు.ని ఆపరేషన్లతో పాటు సిజేరియన్ కాన్పులు చేస్తామన్నారు. సోమ, శుక్రవారం గర్భిణులకు వైద్య సేవలందిస్తారని తెలిపారు. మహేశ్వరం ఆసుపత్రిలో నాలుగేళ్ల విరామం తర్వాత కాన్పు శస్త్రచికిత్సలు మంగళవారం నిర్వహించారు. గంగారం తండాకు చెందిన లక్ష్మి రెండో కాన్పులో ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు వైద్యులు తెలిపారు. మహేశ్వరం సీహెచ్‌సీలో సమస్యలపై 'ఈనాడు'లో వరుస కథనాలకు మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ స్పందించి.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రితో మాట్లాడి వైద్యులను భర్తీ చేయించిన విషయం తెలిసిందే. అన్ని విభాగాల వైద్యులు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆసుపత్రి రోగులతో కళకళలాడుతోంది. మంగళవారం ఆసుపత్రిలో ఆపరేషన్లు ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలకు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు గాయత్రి, శ్వేత, నిర్మల, చిన్నపిల్లల వైద్యులు సురేందర్ పాల్గొన్నారు.

'దొంగ దీక్షలతో భాజపా నాటకం'

మహేశ్వరం, న్యూస్‌టుడే: భాజపా అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా రైతు రుణమాఫీ చేసిందా అని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు కేఎల్‌ఆర్ ప్రశ్నించారు. తుక్కుగూడలో ఆయన మాట్లాడారు. ఏకకాలంలో రూ.2లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో భాజపా నేతలు దొంగదీక్షలు చేస్తున్నారని విమర్శించారు.

మొక్కలు నాటి.. నీరు పోసి..

మహేశ్వరం: స్వచ్ఛత ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, మన జీవన విధానం కావాలని పురపాలక ఛైర్‌పర్సన్ బరిగెల హేమలత పేర్కొన్నారు. మంగళవారం తుక్కుగూడలోని బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. విద్యార్థులతో పరిశుభ్రతకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ భవానీ, కమిషనర్ వెంకట్రామ్, కౌన్సిలర్లు భావన, లావణ్య, ప్రధానోపాధ్యాయులు రాములు, మేనేజర్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

పూడ్చిపెట్టిన మృతదేహానికి పోస్టుమార్టం

గద్వాల: గద్వాల మండలం గుర్రంగడ్డ (దివిసీమ)లో పూడ్చిపెట్టిన మృతదేహన్ని వెలికి తీసి వైద్యులు పోస్టుమార్టం చేశారు. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన జగన్నాథ్‌రెడ్డి 20 ఏళ్ల కిందట హైదరాబాద్ వెళ్లి అక్కడే తన కుటుంబంతో స్థిరపడ్డాడు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ని కుటుంబ సభ్యులు గత నెల 27న ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్సపొందుతూ అదే రోజు మృతిచెందాడు. మరుసటిరోజు గుర్రంగడ్డలో అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రి శరీరంపై గాయాలున్నాయని కూతురు సౌమికరెడ్డి మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోస్టుమార్టం నిర్వహించారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి మృతి

యాచారం: నల్లవెల్లి తండాలో ఆర్థిక ఇబ్బందులతో జర్పుల బాస్కర్(40) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కూలి పని చేస్తూ జీవనం సాగించేవాడు. అతనికి భార్య, కూతురు, అంధ కుమారుడు ఉన్నారు.

ఉరి వేసుకొని కార్మికుడి ఆత్మహత్య..

ఆదిభట్ల, న్యూస్‌టుడే: కొంగరకలాన్‌లో ఉంటున్న రాకేష్ కుమారే(24) కలెక్టరేట్ సమీపంలోని మామిడితోటలో మంగళవారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

నేడు కంటి, రక్తదాన శిబిరాలు

లోయపల్లి (మంచాల): లోయపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 2న కంటి, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మనమంతా ఒక్కటే ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్గనైజర్ బాల్‌రాజ్ తెలిపారు.

సీపీఎంలో చేరికలు

మంచాల: పేద ప్రజల సమస్యల కోసం సీపీఎం నిరంతరం పోరాడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. చిత్తాపూర్‌లో పలువురు సీపీఎంలో చేరారు.

విద్యా సామగ్రి పంపిణీ

మంచాల: లింగంపల్లికి చెందిన అనిరెడ్డి భాస్కర్‌రెడ్డి.. ఉన్నత పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు టై, బెల్టు, గుర్తింపు కార్డులు, పాఠశాలకు ఎలక్ట్రిక్ బెల్ అందించారు.

VIJAYA P.G. COLLEGE
(Approved by A.I.C.T.E. & Affiliated to Osmania University)
Munaganoor (V), Hayathnagar (M), R.R. Dist - 501511.
Email: vijayasidhardha@gmail.com,
Ph. No: 040-24026232, 7287964473.
Admission Notification for B-Category Seats in MBA
ICET CODE:VJMG | INTAKE: 180 | "B" Category Seats: 54
Applications can be had from the college office on all working days from **9.30 A.M to 4 P.M.** Alternatively the application form can be downloaded from college website. The last date for submission of filled in applications is **05/10/2024.** The admission will be made as per the TGCHE Guidelines.
ICET – SPOT ADMISSIONS - MBA
Vacancy positions of leftover / Drop outs / cancellations seats after ICET-2024 counselling for MBA course will be filled up as per Convener ICET-2024 Spot Admissions Guidelines. Candidates who are interested to take admission have to apply before **08/10/2024** and to be present in the college premises on **08/10/2024** along with all original certificates.
Date:02.10.2024 Sd/- PRINCIPAL



ఊరెళ్లినా.. పండగొచ్చినా.. శుభకార్యం జరిగినా.. అక్కసు వెళ్లబోసుకోవాలన్నా సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడం చాలామందికి అలవాటుగా మారింది. కానీ అక్కడ కనిపించే ఫొటోలు, మాటలే మాయగాళ్లకు పెట్టుబడిగా మారుతున్నాయి. ప్రతీకారం తీర్చుకోవాలనుకునే వారికి అస్త్రాలవుతున్నాయి. అటు బ్యాంకు ఖాతాను ఖాళీ చేస్తూ.. ఇటు మనోవేదనకు కారణమవుతున్న సామాజిక మాధ్యమాలతో అప్రమత్తంగా ఉండాలి. యాప్‌ల వేదికగా జరుగుతున్న వేధింపులపై గతేడాది 151 కేసులు నమోదైతే ఈ ఏడాది 9 నెలల్లో రెట్టింపు ఫిర్యాదులు అందాయి. – ఈనాడు, హైదరాబాద్

ఫొటో మీదే.. ఖాతానే నకిలీది

ఐపీఎస్‌ల పేరుతో...

డబ్బులు కావాలని మిత్రుడి ఫోన్ వస్తే ఎవరైనా స్పందిస్తారు. అడిగినంత పంపిస్తారు. సైబర్ మోసాల తీరిది. ఓ ఐపీఎస్ అధికారిణి ఫొటోలతో 18 ఫేస్‌బుక్ నకిలీ ఖాతాలు సృష్టించి పెద్దఎత్తున సొమ్ము కొట్టేసినట్టు కేసు నమోదైంది. విశ్రాంత ఐఏఎస్ అధికారి డీపీతో రూ.10 లక్షలు కాజేసిన నిందితుడిని సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

వలపు వల విసిరి

సామాజిక మాధ్యమాల్లో స్నేహితుల జాబితాలోని మహిళల ఫొటోలను సేకరించి డీపీగా ఉంచి అర్ధరాత్రి దాటాక వీడియో కాల్ చేస్తున్నారు. స్పందించిన వారితో నగ్నంగా సంభాషిస్తు వీడియో తీసి ఆ దృశ్యాలు అంతర్జాలంలో ఉంచుతామంటూ బెదిరిస్తున్నారు. ఇటీవల విశ్రాంత ఐఏఎస్‌ను ఇదే తరహాలో భయపెట్టి డబ్బు డిమాండ్ చేశారు. మల్టీప్లెక్స్ యజమానికీ వలపు వల విసిరారు.



నమోదైన కేసుల

సంవత్సరం	కేసులు
2022	663
2023	353
2024 (సెప్టెంబరు)	540 సమారు

మచ్చుకు ఇలా..

◆ ఇన్‌స్టాలో పరిచయమైన యువతిని రప్పించిన ప్రబుద్ధుడు సికింద్రాబాద్ హోటల్‌లో బంధించి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ◆ చాంద్రాయణగుట్టకు చెందిన వ్యాయామ శిక్షకురాలి పేరిట ఇన్‌స్టాలో నకిలీ ఖాతాలు సృష్టించి అసభ్యకర పోస్టులు పెట్టాడు. ◆ బంజారాహిల్స్‌లో ఉంటున్న ఉద్యోగిని పేరిట నకిలీ ప్రొఫైల్స్ రూపొందించిన మాయగాడు అశ్లీల అంశాలను జోడించి పోస్టులు చేస్తున్నాడు. ◆ నాంపల్లికి చెందిన ఓ యువతికి వివాహం నిశ్చయమైంది. తీరా అతనికి అప్పటికే పెళ్లయిందని శుభకార్యం రద్దు చేశారు. దీంతో యువతి ఫొటోలను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో ఉంచి వేధించసాగాడు.

సైబర్ నేరగాళ్లు..

దిల్లీ, ముంబయి సైబర్‌క్రైమ్ అధికారులమంటూ వల

పోలీసు వేషాలు



● కొత్తపేటకు చెందిన ఉపాధ్యాయుడికి ఇటీవల దిల్లీ సైబర్‌క్రైమ్ అధికారినంటూ ఒకరు కాల్ చేశారు. మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా కాల్ చేశామని.. మీ ఖాతాలో అక్రమంగా కొందరు నగదు జమ చేశారని చెప్పాడు. ఖాతాలో రూ.వెయ్యి కంటే ఎక్కువ మొత్తంలో ఉంటే వెంటనే తమకు బదిలీ చేయాలని.. కేసు లేకుండా చూస్తామంటూ రూ.29 వేలు కొట్టేశాడు.

● హఫీజ్‌పేటకు చెందిన ఐటీ ఉద్యోగికి 1930 కాల్ సెంటర్ నుంచి మాట్లాడుతున్నామంటూ ఫోన్ వచ్చింది. నమ్మిన బాధితుడు వారు చెప్పినట్లు వింటూ రూ.29.55 లక్షలు పంపాడు. మోసమని తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఈనాడు, హైదరాబాద్: సైబర్ నేరం జరిగితే బాధితులు వెంటనే సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్(ఎన్‌సీఆర్‌పీ) 1930 కాల్‌సెంటర్‌లో ఫిర్యాదు చేస్తారు. అయితే ఆ కాల్‌సెంటర్, సైబర్‌క్రైమ్ పోలీసుల పేరుతోనే మోసం జరిగితే.. సైబర్ నేరగాళ్లు ఇప్పుడు చేస్తోందిదే. గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సీబీఐ, కస్టమ్స్ అధికారుల పేరుతో భయపెట్టి జనం డబ్బు కొల్లగొట్టిన సైబర్ నేరగాళ్లు కొంతకాలంగా రూటు మార్చారు. దిల్లీ, ముంబయి సైబర్‌క్రైమ్ విభాగం, 1930 కాల్‌సెంటర్ అధికారులమంటూ వల విసురుతున్నారు.

మోసగిస్తారిలా..

✦ డ్రగ్ పార్శిల్ కేసు దర్యాప్తులో భాగంగా అనుమానాస్పద లావాదేవీలు జరిగిన కొన్ని ఖాతాలు గుర్తించామని.. అందులో మీది ఉందంటూ ఫోన్ చేస్తున్నారు. అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని, కొంత డబ్బు మీ ఖాతాలో జమయ్యిందంటూ వివరాలు సేకరిస్తున్నారు. ✦ కేసు దర్యాప్తునకు సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని, మీ పాత్ర లేనట్లు తేలితే డబ్బు తిరిగి పంపిస్తామంటూ కొంత వసూలు చేస్తున్నారు.

ఇవీ జాగ్రత్తలు

★ పోలీసులు, దర్యాప్తు సంస్థ ఏదైనా కేసు గురించి ఫోన్ ద్వారా ఆరా తీయవు. బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు వంటి వివరాలు సేకరించవు. ★ కేసు నమోదవ్వకుండా ఉండాలంటే డబ్బు పంపించాలని చెబితే మోసమని అర్థం. ★ ఎవ్వరికీ పార్శిల్ పంపకున్నా ఇతర దేశాలకు మీ పేరుపై వెళ్తోందంటే నమ్మొద్దు★ వివిధ దర్యాప్తు సంస్థల పేర్లతో ఫోన్లు చేస్తే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. ★ ఒకవేళ మోసపోయి డబ్బు కోల్పోతే టోల్‌ఫ్రీ 1930, స్థానిక పోలీసులకు ఫిర్యాదివ్వాలి.

వారి రూటే సపరేటు



అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కొందరు పోలీసులు

ఈనాడు, హైదరాబాద్: కీలక జోన్‌కు అధికారి రౌడీషీటర్లతో కఠినంగా ఉంటారనే పేరున్నా తెరవెనుక మాత్రం డబ్బున్న రౌడీషీటర్లకు అండగా నిలుస్తారనే ఆరోపణలున్నాయి. ఏ1 రౌడీషీటర్ నుంచి డాలర్ల రూపంలో బహుమతులు తీసుకున్నట్లు తెలిసింది. మరో జోన్‌లో అదనపు డీసీపీ హోటళ్లు, బార్, రెస్టారెంట్ల నుంచి నెలవారీ మామూళ్లు. రోజూ బిర్యానీ పార్శిళ్లు తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. మరో జోన్‌లో కీలక అధికారి.. ఠాణాలు నెలకు ఎంత ఇవ్వాలనే దానిపై ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది.

కొత్త స్టేషన్‌లో దందా

పశ్చిమ మండలంలో కొత్తగా ఏర్పాటైన పోలీస్‌స్టేషన్. అక్కడ విధినిర్వహణ కత్తిమీద సాము. అక్కడ ఇన్‌స్పెక్టర్ కేసు రేటు కట్టి మరీ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు హెచ్చరించినా ఆయన మాత్రం దందా కొనసాగిస్తున్నారు. తాజాగా ఒక కేసులో బాధితులకు న్యాయం చేస్తానంటూ నిందితుల నుంచి రూ.10 లక్షల మేరకు ఒప్పందం కుదిర్చారు. దానిలో కొంత తాను తీసుకొని మిగిలిన మొత్తాన్ని ఆ కుటుంబానికి ఇచ్చినట్లు తెలిసింది. లైంగిక వేధింపులు, అత్యాచారం, కోట్లాట వంటి ఫిర్యాదులు వస్తే ఆయనకు పండగే. ఇరువర్గాలను బెదిరించి బేరసారాలు ముగిశాక రాజీ కుదుర్చడం ఈయన ప్రత్యేకత. పద్ధతి బాగాలేదని సహచరులు సూచించినా బదిలీ చేసేంత వరకు ఇలానే ఉంటానంటూ బహిరంగంగా చెబుతున్నట్లు సమాచారం.

కీలక ఠాణాలో..

మధ్య మండలంలోని కీలకమైన ఠాణాలో చేరిన మరుసటిరోజు నుంచే ఇన్‌స్పెక్టర్ అక్రమాలకు తెరలేపారు. ప్రయివేటు వ్యక్తిని ఏర్పాటు చేసుకుని ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులతో రాయబేరాలు సాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఫిర్యాదును బాధితుడు వెనక్కి తీసుకునేలా చేసి అవతలి వైపు నుంచి భారీగా నగదు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. తూర్పు మండలంలోని ఒక అధికారి తన పరిధిలో ఏ ఫిర్యాదు వచ్చినా తనకు తెలియాలంటూ ఇన్‌స్పెక్టర్లకు హుకుం జారీచేయడంపై గతంలో పనిచేసిన ఉన్నతాధికారి మందలించినట్లు సమాచారం. శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణలో ఏ ఒక్కరు గాడితప్పినా దాని ప్రభావం శాంతియుత వాతావరణాన్ని తలకిందులు చేస్తుంది. అంతటి కీలకమైన చోట కొందరు పోలీసు అధికారుల తీరు ఆందోళన కలిగిస్తోంది. కానిస్టేబుల్ నుంచి ఉన్నతాధికారుల వరకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మందిపై నగర సీపీ సీవీ ఆనంద్ అంతర్గత విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

నాడు కనువిందు.. నేడు పనిచేయదు



ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన ఫౌంటెయిన్ నీళ్లు వాహనదారులపై పడుతున్నాయని పీపుల్స్ ప్లాజాకు తరలించారు. ఇటీవల గణేశ్ నిమజ్జనం సందర్భంగా అక్కడ నుంచి పక్కకు జరిపారు. ప్రస్తుతం ఇవి పనిచేయడం లేదు.

బంతిపూలతో ఆహ్వానం.. బహు పసందు



విమానాశ్రయ ప్రధాన రహదారి పక్కన బంతిపూలు కనువిందు చేస్తున్నాయి. విమానాశ్రయానికి వచ్చి, వెళ్లేవారికి ఆహ్లాదం కలిగించేలా ఎరుపు, పసుపు రంగుల్లో బంతిపూల మొక్కలను పెంచుతున్నారు

డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: డీఎస్సీ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్ఎల్) ప్రకారం హైదరాబాద్ జిల్లాకు సంబంధించి 1:3 నిష్పత్తిలో ఎంపికైన వారి ధ్రువపత్రాల పరిశీలన మంగళవారం ప్రారంభమైంది. గన్‌ఫౌండ్రిలోని ఆలియా మోడల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పరిశీలన జరిగింది. మహబూబియా ఉన్నత పాఠశాలలో బుధవారం జరగనుంది. 878 పోస్టులకు గాను 2634 మంది అభ్యర్థులను ఆహ్వానించనున్నారు. వీటిలో 570 పోస్టులు ఎస్జీటీలు. మిగతావి స్కూలు అసిస్టెంట్లు, పీఈటీలు, భాషా పండితులు.

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: డీఎస్సీ ఫలితాలు వెల్లడైన నేపథ్యంలో 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. రంగారెడ్డి జిల్లా అభ్యర్థుల కోసం డీఈవో సుశీందర్‌రావు ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ప్రభుత్వ పాఠశాలలో కౌంటర్లు ఏర్పాటు చేశారు. సంబంధిత ఎంఈవోలు, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం సమావేశమై చర్యలు చేపట్టారు. కొందరు అభ్యర్థులు మంగళవారం ఉదయమే ఎల్బీనగర్ పాఠశాలకు చేరుకున్నారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఉద్యోగాలకు ఎంపికైన తుది జాబితా విడుదల కాకపోవడంతో సాయంత్రం 5 గంటల వరకు వేచి ఉండి వెళ్లిపోయారు.

రైల్వేలో క్లర్క్ ఉద్యోగాలంటూ ఘరానా మోసం

ఈనాడు, హైదరాబాద్: రైల్వేలో క్లర్క్ పోస్టులు ఇప్పిస్తానంటూ అమాయకుల నుంచి రూ.లక్షలు కాజేసిన కేటుగాడిపై మంగళవారం నగర సీసీఎస్‌లో కేసు నమోదైంది. కృష్ణానగరకు చెందిన వ్యక్తికి అదే ప్రాంతంలో ఉంటున్న రామ్‌కుమార్ అలియాస్ రామ్‌చంద్ర ప్రకాశ్ పరిచయమయ్యాడు. తాను చెన్నై రైల్వేస్‌లో అకౌంట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నానని.. తన పలుకుబడితో క్లర్క్, కమర్షియల్‌క్లర్క్ పోస్టులు ఇప్పిస్తానంటూ నమ్మబలికాడు. నమ్మిన బాధితుడు తన బంధువులకు సమాచారమిచ్చాడు. ప్రభుత్వ ఉద్యోగం వస్తుందనే ఉద్దేశంతో 2022 జులై నుంచి 2023 ఆగస్టు వరకు సుమారు 10 మంది యువతీ, యువకులు ఆన్‌లైన్ ద్వారా రామ్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లో రూ.87 లక్షలు జమచేశారు. గతేడాది మే నెలలో రైల్వేలో క్లర్క్ పోస్టులకు ఎంపికైనట్టు చెల్లించిన వారి మెయిల్ ఐడీలకు సమాచారం చేరింది. ఉద్యోగంలో చేరాలంటూ పోస్టు ద్వారా జాయినింగ్ ఆర్డర్లు పంపారు. కొలువుల్లో చేరేందుకు వెళ్లిన తర్వాత అవన్నీ నకిలీవని తెలిసి డబ్బు తిరిగి ఇవ్వాలంటూ నిందితుడిని డిమాండ్ చేశారు. ఏపీలోని విజయనగరం జిల్లాలో ఉన్న భూమిని విక్రయించి సొమ్ము చెల్లిస్తానంటూ ఒప్పంద పత్రం రాసిచ్చాడు. నెలలు గడుస్తున్నా ఆస్తులు అమ్మకుండా సాకులు చెబుతుండటంతో బాధితులు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు.

కోర్టు ఆదేశాలతో నిథమ్‌లో అదనపు తరగతి గదులు, ఆడిటోరియం కూల్చివేత



గచ్చిబౌలి, న్యూస్‌టుడే: గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్)లో అదనపు తరగతి గదుల భవనం, ఆడిటోరియాన్ని మంగళవారం కూల్చివేశారు. ప్రాంగణంలోని రామన్నకుంట సంబంధించిన బఫర్ జోన్‌లో నిర్మాణం చేపట్టిన కారణంగా వాటిని కూల్చివేయాలంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిథమ్ అధికారులు స్వయంగా కూల్చివేతలు చేపట్టారు. 2013లో దాదాపు రూ.4 కోట్లు వెచ్చించి ఈ భవనం నిర్మించారు. బఫర్‌జోన్‌లో నిర్మాణంపై కొందరు అప్పట్లో కోర్టుకెక్కగా నిర్మాణం ఆగిపోలేదు. ఎట్టకేలకు కోర్టు ఇటీవల ఆదేశాలిచ్చింది. తామే కూల్చివేస్తామని నిథమ్ అధికారులు కోర్టుకు విన్నవించారు. బఫర్‌జోన్‌లో నిర్మాణాలు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అప్పటి నిథమ్ డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ అండ్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ సెల్ ట్రస్ట్ చైర్మన్ రాజకుమార్ సింగ్ డిమాండ్ చేశారు.

నీ నగ్న ఫొటోలు పంపిస్తావా? లేదా?

ఐటీ నిపుణుడికి వేధింపులు.. కేసు నమోదు

ఈనాడు, హైదరాబాద్: నగ్న ఫొటోలు పంపాలంటూ గుర్తుతెలియని యువకుడు ఐటీ నిపుణుడికి నరకం చూపించాడు. ఐటీ నిపుణుడు(29) గచ్చిబౌలిలోని ఓ సంస్థలో పనిచేస్తున్నాడు. జులైలో గుర్తుతెలియని వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్‌లో సందేశం పంపించి పరిచయం చేసుకున్నాడు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పేందుకని ఫోన్ నంబరు తీసుకున్నాడు. తరచూ కాల్ చేస్తూ ఇబ్బందిపెట్టేవాడు. ఫోన్ ఎత్తకపోతే ఇన్‌స్టాగ్రామ్‌లోని పోస్టులకు అసభ్య కామెంట్లు చేస్తూ నగ్న చిత్రాలు పంపాలంటూ వేధించేవాడు. సామాజిక మాధ్యమాలు, ఫోన్‌లో బ్లాక్ చేసినా వేర్వేరు నంబర్లు, ఖాతాల నుంచి అసభ్య సందేశాలు పంపిస్తూ వేధించేవాడు. తన ఖాతాలను అన్‌బ్లాక్ చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. గత్యంతరం లేక అన్‌బ్లాక్ చేయడంతో మళ్లీ వేధించేవాడు. తాను చెప్పినట్టుగా వినాలని, అసభ్యంగా మాట్లాడాలంటూ ఇబ్బందిపెట్టాడు. ఐటీ నిపుణుడి తండ్రి, సోదరులకు ఫోన్లు చేసి.. 'మీ అబ్బాయికి స్నేహితుడిని.. సామాజిక మాధ్యమాల్లో బ్లాక్ చేశాడు' అని చెప్పాడు. వేధింపులు ఆగకపోవడంతో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు.

వైరల్ జ్వర పీడితులకు నాణ్యమైన వైద్య సేవలు



డా.రాకేశ్ సహాయ్‌తో మాట్లాడుతున్న డా.అజయ్‌కుమార్. పక్కన ఆర్ఎంవో

ఉస్మానియా ఆసుపత్రి, న్యూస్‌టుడే: వైరల్ ఫీవర్ల బారిన పడిన రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తామని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్‌కుమార్ వెల్లడించారు. డీఎంహెచ్‌ఓ డా.వెంకటి, ఉస్మానియా సూపరింటెండెంట్ డా.రాకేశ్ సహాయ్, వైద్యాధికారులతో కలిసి మంగళవారం వార్డుల్లో పర్యటించారు. రక్తనిధి కేంద్రాన్ని పరిశీలించారు. ఉస్మానియా జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా.ప్రేమ్‌సాగర్ మాట్లాడుతూ.. గతంలో మూసీ పరీవాహక ప్రాంతాల్లోనే ఎక్కువగా గన్యా, డెంగీ బారిన పడే వారి సంఖ్య ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు జూబ్లీహిల్స్, మలక్‌పేట, అంబర్‌పేట తదితర ప్రాంతాలకు చెందినవారు డెంగీ బారిన పడుతున్నారని తెలిపారు. గతేడాది 550 మంది గన్యా బారిన పడితే ఈ ఏడాది సెప్టెంబరు ఆఖరు నాటికి 319 మంది ఆసుపత్రిలో చేరారని వెల్లడించారు. మందుల కొరత నివారించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలో మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 20 ఏళ్ల తర్వాత గన్యా కేసులు పెరుగుతుండంతో కలెక్టర్లు, వైద్యాధికారులను ప్రభుత్వం అప్రమత్తం చేసిందని గుర్తుచేశారు.

పాస్‌పోర్టు కార్యాలయంలో 'స్వచ్ఛతా హీ సేవ'



కార్మికులతో మాట్లాడుతున్న ఆర్పీవో స్నేహజ

ఈనాడు, హైదరాబాద్: స్వచ్ఛతా హీ సేవ-2024లో భాగంగా సికింద్రాబాద్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయంలో మంగళవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టినట్టు ఆర్పీవో స్నేహజ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం, సిబ్బందికి ఉపన్యాస, వ్యాసరచన పోటీలతోపాటు స్వచ్ఛ శపథ కార్యక్రమం నిర్వహించినట్టు పేర్కొన్నారు. పాఠశాలల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించినట్టు చెప్పారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరుతో ఆవరణలో మొక్కలు నాటించినట్టు తెలిపారు.

రూ.1.21 కోట్ల హవాలా నగదు స్వాధీనం

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: హవాలా మార్గంలో నగదు తరలిస్తున్న ముగ్గుర్ని సుల్తాన్‌బజార్ పోలీసులు అదుపులోకి తీసుకొని రూ.1.21 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం రాత్రి ఠాణాలో తూర్పుమండలం డీసీపీ బాలస్వామి, అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి విలేకరులకు వివరాలు వెల్లడించారు. బొగ్గులకుంట వద్ద తనిఖీల సమయంలో బైకుపై ఇద్దరు యువకులు బ్యాగ్‌తో వెళ్తుండగా పట్టుకుని విచారించారు. రాజస్థాన్‌కు చెందిన లక్ష్మణ్(27), వసంత్(24) నుంచి నగదు, 3 ఫోన్లు, బైకును స్వాధీనం చేసుకున్నారు. హనుమాన్‌టేక్డీలోని శివా టవర్స్ రెండో అంతస్తులో రాజస్థాన్‌కు చెందిన హవాలా ఏజెంట్ తరుణ్ నుంచి నగదు తీసుకున్నట్లు వెల్లడించగా తరుణ్‌ను అదుపులోకి తీసుకుని రూ.21లక్షలు, రెండు నగదు లెక్కింపు యంత్రాలు, 3 చరవాణులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రాణం తీసిన అరతులం బంగారం

షాద్‌నగర్, న్యూస్‌టుడే: ఒంటరితనానికి ఒకతోడు దొరికిందనుకుంది ఆ మహిళ. కానీ ఆ తోడే అర తులం బంగారం కోసం తన ప్రాణాలు తీస్తుందని ఊహించలేకపోయింది. షాద్‌నగర్‌లోని శ్రీనివాసకాలనీలో ఇటీవల కవర్‌లో దొరికిన మహిళ హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఏసీపీ రంగస్వామి, సీఐ విజయ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. చౌదరిగూడ మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఒంటరి మహిళ భాగ్యలక్ష్మి(40) కొన్నేళ్లుగా ఫరూక్‌నగర్‌లోని అంబేడ్కర్ కాలనీలో ఉంటూ కూలి చేసుకుంటూ జీవించేది. గద్వాల జిల్లా చాగాపూర్‌కు చెందిన వడ్డె రమేష్ తాపీ మేస్త్రీ. వ్యసనాలకు బానిసైన ఇతన్ని భార్యాపిల్లలు వదిలేయడంతో 8 నెలల క్రితం షాద్‌నగర్ వచ్చాడు. ఒకేచోట కూలి చేసే వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. తనకు తోడు దొరికిందనుకున్న ఆమె.. అతను అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చేది. ఆమె చెవి కమ్మలమీద కన్నేసిన అతన గతనెల 27న ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. చెవికమ్మలతోపాటు ఇంట్లోని రూ.5 వేలు, సెల్‌ఫోన్ దొంగిలించి మృతదేహాన్ని కవర్‌లో చుట్టి శ్రీనివాసకాలనీలో పారేశాడు. సీఐ విజయ్‌కుమార్, డిటెక్టివ్ సీఐ ప్రశాంత్, ఎస్సైలు శరత్, సుశీల, శంకర్, సిబ్బంది జ్యోత్స్న, నరేందర్ బృందం 3 రోజుల్లోనే నిందితుడిని పట్టుకుంది.

చికెన్ ధరలు			
ఫాంరేటు	110–00	డ్రెస్డ్	191–00
రిటైల్	132–00	స్కిన్‌లెస్	218–00

ఎవరి ప్రయోజనాలు వారివే

◆ తలో బాటలో ప్రధాన పార్టీలు ◆ మూసీ సుందరీకరణ ప్రాజెక్టు సిత్రాలు

ఈనాడు–సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి

మూసీ సుందరీకరణ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు భవిష్యత్తు రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా సాగుతున్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడటం ద్వారా ఆ ప్రాంతంలో పట్టు నిలుపుకోవడానికి పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. థేమ్స్ నది తరహాలో మూసీని అభివృద్ధి చేసి.. తమదైన ప్రగతి ముద్ర వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యోచిస్తోంది. పాతబస్తీ ఎంఐఎం ఎమ్మెల్యేలు.. మూసీలో ఇళ్లు నిర్మించుకున్న వారు తమ నియోజకవర్గం దాటి బయటకు వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. వారు వేరే నియోజకవర్గానికి తరలితే.. తమ ఓటుబ్యాంకుకు గండి పడుతుందన్న ఆలోచనే కారణం. ఒక్క ఇంటిని తొలగించినా, బాధితుల పక్షాన ఉంటామని..పొక్లెయిన్లకు అడ్డుగా నిలుస్తామని భారాస అగ్రనేత కేటీఆర్ ప్రకటించారు. మూసీ అభివృద్ధి సంస్థను ఏర్పాటుచేసి 50 మీటర్ల బఫర్ జోన్‌గా నిర్ధారించి ఎన్ని ఇళ్లను తొలగించాలన్నది కూడా మంత్రిగా కేటీఆర్ నిర్ణయించారంటూ రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం కుండబద్దలు కొట్టారు. మూసీ సుందరీకరణ చేసి తీరుతామన్నారు. మలక్‌పేట నియోజకవర్గానికి చెందిన దాదాపు 150 కుటుంబాలు మూసీ పరీవాహకంలో నివాసముంటున్నాయి. వారిని వేరే నియోజకవర్గంలోని డబుల్ ఇళ్ల కాలనీలకు తరలించాలని అధికారులు నిర్ణయించారు. ఈలోపు ఎమ్మెల్యే బలాల వెళ్లి ఆ కుటుంబాలకు తన నియోజకవర్గంలోని చంచల్‌గూడ వద్ద ఉన్న డబుల్ ఇళ్ల కాలనీలోనే వసతి కల్పించారు. ఈయన అనుచరులే నది పరిధిలోని ఇళ్లను మంగళవారం కూలగొట్టించారు. ఆ కూల్చివేతలను తాము ఆదేశించలేదని, ఎమ్మెల్యే అనుచరులే ప్రభుత్వ యంత్రాంగంతో చేయించారని ఓ అధికారి చెప్పడం కొసమెరుపు.

రెండు పడక గదుల ఇళ్లకు జలాభిషేకం

ఈనాడు, హైదరాబాద్: గ్రేటర్‌లో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లకు పూర్తిస్థాయిలో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు జలమండలి యుద్ధ ప్రాతిపదికన ప్రణాళిక సిద్ధం చేస్తోంది. మూసీ ప్రక్షాళనలో భాగంగా నిర్వాసితులకు డబుల్‌బెడ్ రూం ఇళ్లను కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. గ్రేటర్‌వ్యాప్తంగా జియాగూడ, చంచల్‌గూడ, పిల్లిగుడిసెలు, వనస్థలిపురం జైభవానీనగర్, బన్సీలాల్‌పేట్, అమీర్‌పేట్, ఖైరతాబాద్, కొల్లూరు తదితర ప్రాంతాల్లో దాదాపు లక్ష ఇళ్లను గతంలో నిర్మించారు. దాదాపు 60వేల కుటుంబాలుంటున్నాయి. కొల్లూరు వంటి ప్రాంతాల్లో చాలా ఇళ్లను కేటాయించలేదు. చాలా అపార్ట్‌మెంట్లకు తాగునీటి కొరత వేధిస్తోంది. ఆయా ప్రాంతాలకు జలమండలి ట్యాంకర్లను పంపుతోంది. ప్రతి డబుల్‌బెడ్ రూం అపార్ట్‌మెంట్ల సముదాయం వద్ద కామన్ సంపులోకి సరఫరా చేస్తోంది. అక్కడ నుంచి ప్రతి ఇంటికి పంపిణీ చేసేందుకు పైపు లైన్లు ఉన్నాయి.

మూసీ నిర్వాసితుల తరలింపుతో... పరీవాహకంలో 15వేలకుపైనే కుటుంబాలు ఉన్నట్లు లెక్కలున్నాయి. వారందరికీ వేర్వేరు ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించనున్నారు. ఈమేరకు ఎండీ అశోక్‌రెడ్డి తాగునీటి సదుపాయం లేని సముదాయాలకు నీరందించే అవకాశాలను గుర్తించాలని ఆదేశించారు. ఎన్ని మిలియన్ లీటర్లు అవసరమో అంచనా వేస్తున్నారు.





ఆందోళన చేస్తున్న స్థానికులు, బస్తీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

గాంధీనగర్‌లో ఇళ్ల వద్ద ఉద్రిక్తత

కార్ఖానా: స్థానికులకు కాకుండా రెండు పడక గదుల ఇళ్లను మూసీ బాధితులకు కేటాయిస్తున్నారని కంటోన్మెంట్ మూడోవార్డు గాంధీనగర్ వాసులు మంగళవారం ఆందోళనకు దిగారు. ఉదయం బస్తీలోకి అధికారులు వచ్చి డబుల్ బెడ్‌రూం ఇళ్లలో ఖాళీగా ఉన్న వాటి వివరాలు అడిగారని ఆరోపించారు. ఎవరని అడిగితే ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి వచ్చామని చెబుతున్నారని, వారికి ఇళ్ల విషయం ఎందుకని ప్రశ్నించారు. భారాస నేత నివేదిత, కంటోన్మెంట్ బోర్డు మూడోవార్డు మాజీ సభ్యురాలు అనిత వారికి మద్దతుగా నిలిచారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వచ్చి స్థానికులతో మాట్లాడారు. స్థానికులకు ఇళ్ల కేటాయింపులు ఉంటాయన్నారు.

సినీ నటుడితో ప్రచారం.. రియల్‌సంస్థ రూ.3.6 కోట్ల మోసం

ఈనాడు– హైదరాబాద్: సినీనటుడితో ప్రచారంచేయించి భారీ వెంచర్లు ప్రారంభిస్తున్నామంటూ ఆర్భాటం చేసిన సాయిసూర్య డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.3.63 కోట్లు వసూలు చేసి మోసగించింది. నగర శివారులోని మన్సాన్‌పల్లిలో నేచర్ కౌంటీ పేరుతో మొదలుపెట్టిన ప్రాజెక్టులో ప్లాట్లు రిజిస్టర్ చేయిస్తామంటూ మోసం చేసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్‌కు చెందిన బత్తుల అచ్యుతసింగ్ నైజీరియాలో వ్యాపారి. సాయిసూర్య డెవలపర్స్ రియల్‌ఎస్టేట్ ప్రాజెక్టుల గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్నాడు. 2021 నవంబరులో భారత్‌కు వచ్చినప్పుడు అచ్యుత సింగ్ గచ్చిబౌలిలోని సంస్థ కార్యాలయానికి వెళ్లి ఎండీ సతీశ్‌చంద్ర గుప్తాను కలిశారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మాన్సాన్‌పల్లిలో నేచర్ కౌంటీ ప్రాజెక్టు ప్రారంభిస్తున్నట్లు ఎండీ వివరించాడు. అచ్యుతసింగ్ సర్వే నం.32లో 1230, 900 చ.గ.చొప్పున రెండు స్థలాలను రూ.3.63 కోట్లకు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నాడు. అచ్యుత సింగ్ మొత్తం రూ.3.63 కోట్లు చెల్లించాడు. 2022 జనవరి 7న రిజిస్ట్రేషన్ చేయిస్తామని అచ్యుతసింగ్, ఆయన కూతుర్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సతీశ్ చంద్రగుప్తా రాలేదు. అచ్యుతసింగ్ తర్వాతి రోజు గచ్చిబౌలిలోని కార్యాలయానికి వెళ్లగా సతీశ్‌చంద్ర అక్కడ లేడు. అచ్యుతసింగ్‌కు రిజిస్ట్రేషన్ చేయిస్తానంటూ 2024 ఏప్రిల్ వరకూ సతీశ్ చంద్ర కాలయాపన చేశాడు. బాధితుడు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి-2 (SARB-2), హెచ్.నెం.1-8-563/1, మొదటి అంతస్తు, సంధ్య థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020, ఫోన్: 040-23461614, ఇ-మెయిల్: sbi.20945@sbi.co.in

APPENDIX - IV A [See proviso to Rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల వారి నుండి రావల్సిన బకాయి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై తేది.11-11-2024న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా సూచించటమైనది.

క్ర.సం.	శ్రీ పడిగెల సచిన్ కుమార్, తండ్రి : పడిగెల దత్తాత్రేయ (లేటు)	రిజర్వు ధర	ధరావత్తు
1	హైదరాబాద్, హిమాయత్ నగర్ మండలం, గగన్‌మహల్ గ్రామం, సర్వే నెం.లు 3/పి, 4/పి, 8/పి, 21/పి & 7/పిల సహ సంబంధం కలిగిన హైదరాబాద్, దోమల్‌గూడ, దైరా (రసూల్‌పూర్) ఎక్స్ తాలూకా వెస్ట్ అర్బన్, ఇంధిరా పార్క్ ప్రక్కన మరియు లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్డు వెనుక, సర్వే నెం.52-ఎ & 53-ఎ (పాత సర్వే నెం.లు 84,85,86 మరియు 87) లోని ఇ.నెం.లు 1-2-597/36 నుండి 41 మరియు 42/2 వద్ద 5052.1 చ॥గ॥ల మొత్తంలో 63 చ॥గ॥లు అవిభాజ్యపు వాటా భూమితో ఎస్‌వీఎస్‌ఎస్ సంకల్ప్ అను పేరు గల భవనం 5వ అంతస్తు నందు 1750 చ॥అ॥ల విస్తీర్ణం (కామన్ ఏరియాతో సహా) రెండు కార్ పార్కింగ్‌ల విస్తీర్ణం 200 చ॥అ॥లతో కలిపి, బ్లాక్ బి లో గల నివాస ఫ్లాట్ నెం.506 యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.1594/2012, తేది.23.05.2012 ప్రకారం శ్రీ పడిగెల సచిన్ కుమార్, తండ్రి : పడిగెల దత్తాత్రేయ (లేటు) గారి పేరున కలదు. హద్దులు : ఉత్తరం : వరండా, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై	రూ.132.00 లక్షలు	రూ.13.20 లక్షలు
		బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-	

సదరు ఆస్తి మెస్సర్స్ గణేష్ జిన్నింగ్ ఫ్యాక్టరీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ పడిగెల సచిన్ కుమార్, తండ్రి : పడిగెల దత్తాత్రేయ (లేటు) వారు పొందిన క్రెడిట్ సౌకర్యాలకు కూడా పొడిగించబడుతుంది. చట్టం ప్రకారం తేది.22.11.2022న ప్రత్యేక డిమాండ్ నోటీసు మరియు తేది.27.02.2023న భౌతిక స్వాధీనత నోటీసు జారీచేయబడినవి.

బకాయి మొత్తం : తేది.30.09.2024 నాటికి రూ.10,03,88,880/- (పి. సచిన్ కుమార్ - రూ.40,77,055/- & మెస్సర్స్ గణేష్ జిన్నింగ్ ఫ్యాక్టరీ - రూ.9,63,11,825/-) మరియు తేది.30.09.2024 నుండి తదుపరి వడ్డీ, సంబంధిత ఖర్చులు మరియు కాస్ట్స్ మొ॥నవి.

ఆస్తికి సంబంధించి ఏవైనా మరిన్ని వివరముల కొరకు శ్రీ ప్రదీప్ డాకీ, చీఫ్ మేనేజర్, ఫోన్ నెం. 8886440097 మరియు శ్రీ నాగ ప్రసాద్, చీఫ్ మేనేజర్, ఫోన్ నెం.98662 35895 వారిని సంప్రదించవచ్చును. ఈ అమ్మకం హైదరాబాద్‌లోని డీఆర్‌టి-1లో పెండింగ్‌లో ఉన్న ఎస్.ఎ.నెం. 215/2023, 403/2023 మరియు 211/2024 ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.

వేలం తేది మరియు సమయం : 11-11-2024, ఉ॥ 11.30 గం॥ల నుండి మ॥ 03.30 గం॥ల వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్ : https://ebkray.in/eauction-psb/bidder-registration & https://www.ebkray.in & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.ebkray@psballaince.comను సంప్రదించండి.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance's నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) ఇ-వేలానికి ఒక రోజు ముందు జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance's బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

అన్నీ చట్టబద్ధమైన బకాయిలు విజయవంతమైన బిడ్డరు భరించవలెను. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు ఆసక్తిగల బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి-2, హైదరాబాద్, హెచ్.నెం.1-8-563/1, మొదటి అంతస్తు, సంధ్య థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500020 నందు సంప్రదించవచ్చును.

తేది: 30-09-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-2, హైదరాబాద్

(c) eenadu


డాక్ పార్సిల్ మహోత్సవ్ ప్రారంభం



జీపీవోలో ప్రత్యేక పార్సిల్ కౌంటర్‌లో వరస కట్టిన వినియోగదారులు

అబిడ్స్, న్యూస్‌టుడే: పండగల సీజన్‌ను పురస్కరించుకొని తపాలా శాఖ దేశీయ, అంతర్జాతీయ పార్సిళ్లను పంపించేందుకు ప్రత్యేకించి డాక్ పార్సిల్ మహోత్సవ్‌ను ప్రారంభించింది. దసరా, దీపావళి, గురునానక్ జయంతి, క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి తదితర పండగలను దృష్టిలో ఉంచుకొని నాలుగు నెలల పాటు బహుమతులను పంపించేందుకు తపాలా కార్యాలయాల్లో ప్రత్యేక పార్సిల్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు పోస్టల్ సర్వీసెస్ సహాయ డైరెక్టర్ హెచ్.శరత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్సిళ్ల బుకింగ్ కోసం డిమాండ్‌ను బట్టి ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిర్యాణం



శ్రద్ధాంజలి

ఆప్యాయత, అనురాగాలతో మంచితనానికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించి, మానుండి దూరమైనప్పటికీ మా హృదయాల్లో ఎన్నటికీ నిలిచి ఉంటారు. మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ RSRKV రంగరాజు గారు
1958 - 2024

G. రామలింగ రాజు
CH. సత్యనారాయణ రాజు



శివ వర్ధంతి

భార్య: K. శశిరేఖ

కీ.శే. కె. నర్సింహ్మాద్రి గౌడ్ గారు
TSSPDCL

జననం: 16-04-1948, మరణం: 02-10-2016

మేడ్చల్, రాజేంద్రనగర్, ఫోన్: 9391097972

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి

పై సమాచారం సంబంధీకులందరికీ చేరాలి ఎలా?

మీ ప్రియమైనవారికి ఒక సులభ మార్గం

ఈనాడు లో ప్రకటన ఇవ్వడం ద్వారా మీ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

GST 5% అదనం

ఈనాడు హైదరాబాద్ సిటీలో కలర్ ప్రకటన రేటు చాలా తక్కువ

99635 22257

L.B.Nagar & Uppal: 90000 15736

Ameerpet, Oldcity & Sec-bad : 80085 97633

Kukatpally : 8008515142



15th DEATH ANNIVERSARY

Though you are not with us, your memories will always remain in our hearts forever and ever.

Inserted by:

EXEL RUBBER PVT. LTD., HYDERABAD

Sri P.NAGI REDDY
Former Managing Director of M/s. EXEL RUBBER PVT. LTD.
DOB: 01.07.29 EXP: 02.10.09

మారథాన్లతో గెలుపుబాట!

పరామర్శలు తట్టుకోలేక..

'బైపాస్ సర్జరీ చేసుకున్న వారికి స్ఫూర్తినిస్తున్న యువ సివిల్ ఇంజినీర్

ఈనాడు, హైదరాబాద్

కొందరు విమర్శలు తట్టుకోలేరు..మరికొందరు పరామర్శలు భరించలేరు. ఇవన్నీ తట్టుకొని గెలుపుబాట పట్టేవారే విజేతలు. అలాంటి కోవలోకే చెందుతారు ఈ యువ సివిల్ ఇంజినీర్ ఫణి. క్లిష్టమైన బైపాస్ సర్జరీ నుంచి కోలుకొని ఏకంగా మారథాన్‌లతో అదరగొడుతున్నారు. ఇప్పటికే 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు రెండుసార్లు మారథాన్‌లను పూర్తి చేసి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

నిరూపించుకోవాలని అనుకున్నా..

'2023 మేలో కారులో వెళ్తుండగా గుండెలో మంటలా అనిపించింది. ఆసుపత్రిలో చేరగా ఈసీజీ, 2డీ ఎకో, యాంజియోగ్రామ్ చేశారు. నా గుండెలోని రెండు రక్తనాళాలు 100 శాతం పూడిపోయినట్లు గుర్తించి బైపాస్ సర్జరీ చేశారు. బంధువులు, స్నేహితులు వచ్చి పరామర్శించడం మొదలు పెట్టారు. వారి సానుభూతి, పరామర్శలు ఒత్తిడి, కుంగుబాటుకు దారి తీశాయి. ఆఫీసులోనూ సానుభూతి వచనాలే. అప్పుడే నేను నిరూపించుకోవాలని అనుకున్నా.. వైద్యుల సూచనతో తొలుత వాకింగ్, జాగింగ్ మొదలు పెట్టా. ఇంట్లో వాళ్లు వారించినా వెనకడుగు వేయలేదు. నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. తొలుత 5కె మారథాన్‌లో పాల్గొన్నా. వైద్యుల సూచనతో రెండుసార్లు 10కె మారథాన్‌లో పాల్గొని విజేతగా నిలిచా. దీంతో నా పట్ల బంధువులు, స్నేహితులు, సహోద్యోగులు అభిప్రాయం మార్చుకున్నారు. బైపాస్ జరిగితే అంతా అయిపోలేదని వారికి అర్థం అయ్యేలా చేయడంతో తృప్తినిచ్చింది. ఇప్పుడు నన్ను చాలామంది బైపాస్ చేసుకొన్నవారు స్ఫూర్తిగా తీసుకుంటున్నారు' అని ఫణి వివరించారు.



మారథాన్‌లో పాల్గొన్న ఫణి

నిశ్చల జీవనశైలి ప్రమాదకరం



జీవనశైలిలో మార్పుల వల్ల కదలకుండా పనిచేయడం, సిగరెట్, మద్యపానం, జంక్ ఫుడ్, అధిక బరువు, రక్తపోటు, మధుమేహం తదితర సమస్యలు హృద్రోగ ముప్పునకు దోహదం చేస్తున్నాయి. ఫణి అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. జన్యుపరమైన కారణాలతో 37ఏళ్ల వయసులోనే గుండె రక్తనాళాల్లో పూడిక ఏర్పడింది. నిజానికి బైపాస్ చేసుకున్నా సాధారణ జీవితం గడపొచ్చు. వైద్యుల సూచనలతో నడవడం, సైకిల్ తొక్కడం ప్రారంభించి మారథాన్‌లు కూడా చేయవచ్చు.

- డాక్టర్ రాజేష్ దేశ్‌ముఖ్, కార్డియో థొరాసిక్, ట్రాన్స్‌ప్లాంట్ నిపుణులు

చిరు వ్యాపారులకు ఆన్‌లైన్ సేవలపై ఉచిత శిక్షణ



బ్రోచర్‌ను ఆవిష్కరించిన జయేశ్ రంజన్, చిత్రంలో జైతపాడియా తదితరులు

గోషామహల్, న్యూస్‌టుడే: చిరు వ్యాపారులకు ఆన్‌లైన్ సేవలపై ఉచిత శిక్షణ, అవగాహన కల్పించేందుకు తక్ ఎక్స్ ఆన్‌లైన్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని తెలంగాణ ఐటీ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. తక్ ఎక్స్ సంస్థ నిర్వాహకులు జై తపాడియా, విజయ్ తపాడియా, అనిల్ మాల్పాని ఆధ్వర్యంలో లెట్స్ గో ఆన్‌లైన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం ఏమాత్రం తెలియని చిరు వ్యాపారులకు ఆన్‌లైన్ సేవలపై శిక్షణ ఇవ్వడంతో ఆధునిక ప్రపంచంలో వారికెంతో ఉపయోగపడుతుందన్నారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ.. సుమారు ఏడు వేల మందికి పైగా చిరు వ్యాపారులకు, దుకాణదారులకు డిజిటల్ పద్ధతిపై గురువారం నుంచి ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కృష్ణ తొష్నీవాల్, లక్ష్మి మహేశ్వరీ పాల్గొన్నారు.



కోనసీమను తలపిస్తున్న మూసీ

మూసీ నది ఒడ్డున ఏపుగా పెరిగిన కొబ్బరి చెట్లు కోనసీమను తలపిస్తున్నాయి. సాలార్ జంగ్ మ్యూజియం ముందు మూసీలో ఇరువైపులా కిలోమీటరు పొడవునా వేలాది కొబ్బరి చెట్లు పెరిగి సందర్శకులను అలరిస్తున్నాయి.

బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలి



మంత్రి పొంగులేటికి వినతిపత్రమిస్తున్న మల్లేష్‌యాదవ్, రాజేందర్, వెంకటేష్

అంబర్‌పేట, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచాలని తెలంగాణ బీసీ ఫ్రంట్ ఛైర్మన్ గొరిగె మల్లేష్‌యాదవ్ కోరారు. మంగళవారం బీసీ సంఘాల నేతలు రాజేందర్, నీల వెంకటేష్, సతీష్, రవికుమార్ యాదవ్, బలరాం, శివ, మణికంఠతో కలిసి సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రిజర్వేషన్ల పెంపు హామీని నెరవేర్చాలన్నారు.

నిత్య విద్యార్థిగా ఉంటేనే రాణించగలం



పట్టాలు అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏఐసీటీఈ ఛైర్మన్ టీజీ సీతారాం. చిత్రంలో హెచ్‌సీయూ వీసీ బీజే రావు

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: నేర్చుకున్న విద్యను స్వీయ వృద్ధి కోసమే కాకుండా దేశ, సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించాలని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం అన్నారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే నిత్య విద్యార్థిగా ఉంటూ కొత్త సాంకేతిక అంశాలు నేర్చుకోవాలని సూచించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్సవాన్ని మంగళవారం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ ఆలయంలో నిర్వహించారు. తెలంగాణ గవర్నర్, హెచ్‌సీయూ చీఫ్ రెక్టార్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. సమాజం పరివర్తన చెందటంలో విద్య పాత్ర కీలకమన్నారు. యువత ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం చూపేలా ప్రయత్నం చేయాలన్నారు. హెచ్‌సీయూ ఛాన్స్‌లర్ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. మన జీవన ప్రయాణంలో అనేక ప్రలోభాలు ఉంటాయని, వాటికి చలించకుండా ముందుకు సాగినప్పుడే అనుకున్నది సాధించగలమన్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా నిజాయతీని వీడొద్దని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.బీజే రావు, రిజిస్ట్రార్ దేవేష్‌నిగం తదితరులు పాల్గొన్నారు.



బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవాల సందడి నెలకొంది. ఈశాన్య రాష్ట్రాల సంప్రదాయాలకు అద్దం పట్టే స్టాళ్లతో పాటు నృత్యాలతో కళాకారులు ఆకట్టుకున్నారు. -న్యూస్‌టుడే, బొల్లారం

వయోధికుల బాధ్యత ప్రభుత్వానిదే: మంత్రి సీతక్క



హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని సన్మానిస్తున్న మంత్రి సీతక్క, చిత్రంలో వాకాటి కరుణ, బి.శైలజ

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం రవీంద్రభారతిలో రాష్ట్ర వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోధికుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. వయోధికుల కోసం ఇప్పటికే ఉచిత టోల్‌ఫ్రీ నంబరు 14567 సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని, అన్ని జిల్లా కలెక్టరేట్లు, ప్రధాన కార్యాలయాల్లో బోర్డులు, వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించామన్నారు. వయోధికులైన పురుషులకు బస్సు ప్రయాణంలో రాయితీ కల్పించే అంశాన్ని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయపరమైన సహాయం అందించడానికి 'లీగల్ ఎయిడ్ కేంద్రాలు ప్రారంభించబోతున్నామన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల 'మీసేవా' ద్వారా ఫిర్యాదు చేయడానికి 'oah evoluation', 'senior citizens maintenance case monitoring system' పోర్టళ్లను ప్రారంభించారు. వయోధికుల సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మంత్రి సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ ముఖ్యకార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ శైలజా తదితరులు పాల్గొన్నారు.


సీనియర్ సిటిజన్ల హక్కుల పరిరక్షణకు కృషి



ప్రొ.కోదండరాంను సత్కరిస్తున్న డీబ్ల్యూఏబీ ప్రతినిధులు, జస్టిస్ పి.నవీన్‌రావు తదితరులు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: వయోవృద్ధులను ఆదరించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం పేర్కొన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆధ్వర్యంలో మంగళవారం కోఠిలోని ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను నిర్వాహకులు సత్కరించారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు, డీడబ్ల్యూఏబీ అధ్యక్షుడు జి.అజిత్ కుమార్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, రాక సుధాకర్, శ్వేత, అనిత, సాయన్న, రామకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా మైండ్ కేర్ హ్యాకథాన్



కార్యక్రమంలో పాల్గొన్న యువత

రాయదుర్గం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని ప్రోత్సహించేందుకు డాక్టరైట్, విన్సిబుల్, టీ హబ్, మ్యాథ్ (మెషిన్ లెర్నింగ్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ హబ్) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాయదుర్గం టీహబ్‌లో మైండ్ కేర్ పేరుతో 24 గంటల హ్యాకథాన్ నిర్వహిస్తున్నారు. చిన్న సమస్యలు, సవాళ్లు ఎదురైనా విద్యార్థులు ఆందోళన చెంది మానసికంగా కుంగిపోతున్నారు. ఈ క్రమంలో విద్యార్థులే ఆ సమస్యలకు సాంకేతికత ఆధారంగా పరిష్కారాలు కనుగొనేలా ప్రోత్సహించేందుకు హ్యాకథాన్ చేపట్టామని డాక్టరైట్, విన్సిబుల్ సహ వ్యవస్థాపకురాలు రజని తెలిపారు. టీహబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కచ్, భుజ్‌లకు నేరుగా రైళ్లు నడపాలి



కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి వినతిపత్రమిస్తున్న రితీష్ జాగిర్దార్, జస్మత్‌పటేల్ తదితరులు

కాచిగూడ, న్యూస్‌టుడే: నగరం నుంచి గుజరాత్‌లోని కచ్, భుజ్‌కు నేరుగా రైళ్లను నడపాలని గుజరాతీ సంఘాలు కోరాయి. జంటనగరాల్లోని 5 లక్షల మంది గుజరాతీయులు ముంబయి, అహ్మదాబాద్‌లో రైళ్లు మారి వెళ్లేందుకు పడుతున్న ఇబ్బందులను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని అభ్యర్థించాయి. మంగళవారం తెలంగాణ గుజరాతీ సమాజ్ కన్వీనర్ జస్మత్‌పటేల్, కచ్ సమాజ్ అధ్యక్షుడు రితీష్‌జాగిర్దార్, ప్రతినిధులు తరుణ్‌మెహతా, శ్రీనివాస్ సోమాని తదితరులు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

బసవతారకం ఆస్పత్రిలో మహిళా రోగులకు ఉచిత కన్సల్టేషన్

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అక్టోబరు 1 నుంచి 20వ తేదీ వరకు మహిళా క్యాన్సర్ రోగులకు ఉచిత కన్సల్టేషన్ ఉంటుందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. 'స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఉమెన్' పేరిట ఈ సౌకర్యం కల్పించారు. అన్ని పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కన్సల్టేషన్ ఉంటుంది. మ్యామోగ్రామ్ పరీక్షల్లో 25 శాతం రాయితీ, ఇతర పరీక్షల్లో 10 శాతం రాయితీ ఇస్తారు. వివరాలకు ఫోన్ నం.040- 23551235, 23550967.

నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం



జీఎస్ కోహ్లీ

ఇబ్రహీంపట్నం: సాంకేతిక మార్పులకు అనుగుణంగా భవిష్యత్తులో రాణించాలంటే ఇంజినీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని గురునానక్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ జీఎస్ కోహ్లీ తెలిపారు. మంగళవారం ఇబ్రహీంపట్నం గురునానక్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయస్థాయి అండర్ 25 సమ్మిట్ నిర్వహించారు. అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు అరవింద్ కృష్ణ, చలనచిత్ర నటుడు కునాల్ కిషోర్, ఎండీ సైనీ పాల్గొన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

TS07 FM9746, 2016 మోడల్ మహీంద్రా బొలెరో డీజిల్ వాహనం అమ్మకమునకు కలదు. ఆసక్తి కలవారు సంప్రదించగలరు. ✆ +91 8466997031. మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గండిపేట, Hyd.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ఇన్వెస్ట్‌మెంట్ 50K టు 5L+ తో బిజినెస్‌లు & రెగ్యులర్ ఇన్‌కమ్ వచ్చే ఆదాయ మార్గాలు. వర్కింగ్ & కోలెటరల్ సెక్యూరిటీ పార్టనర్‌కి ఫిక్స్‌డ్ పేమెంట్/ షేర్ ఇవ్వబడును. Ph: 6371797847

TENDER

స్క్రాప్ కాంట్రాక్ట్: 30 మె.ట. అలాయ్ స్టీల్/ స్టెల్లైట్/ ఇన్కోనెల్ బోరింగ్స్ & ఎండ్ బిట్స్, రాగి, SS, MS, కార్బైడ్, MS టూల్స్, గ్రైండింగ్ వీల్స్, కంటైనర్లు, వాడిన ఆయిల్, తుక్కు. రాణే ఇంజన్ వాల్వ్ లి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, మేడ్చల్, హైదరాబాద్- 501401 వద్ద 4-10-2024 న మ. 2 గం. లకు టెండరు వేయబడును. 3&4 న తనిఖీ. వెల్కమ్ ఆక్షనీర్స్, చెన్నై- 14. సెల్: 09840731925, www. welcomeauctioneers.com.

BUILDING CONSTRUCTION

ఆద్య కన్‌స్ట్రక్షన్. ఇండ్లు 20 సం. Exp గల మేస్త్రీలతో కట్టించబడును. & ఇండ్ల ఆల్ట్రేషన్, టైల్స్, పెయింటింగ్, వాటర్ ప్రూఫింగ్ & కాంపౌండ్ వాల్స్ కట్టించబడును. Ph: 8125062459

FINANCIAL SERVICES

తక్కువ వడ్డీతో లోన్స్ * ఇళ్ళ స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీలు, ఫ్యాక్టరీలు, సొసైటీ ఆస్తులపై /ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. బ్యాంకులో ఉన్నా ఇవ్వబడును, నో సిబిల్ & బ్రోకర్స్, MSR గ్రూప్, వైజాగ్. సంప్ర॥ 7095322311.

HOME NEEDS

PEST CONTROL

Om Pest Control: Termites Cockroaches Cupboards Doors New Houses 5 Yrs Guaranty Treatment: ✆ 9550446581, 9666566081

INDUSTRY

MACHINERY FOR SALE

A perfect Working Condition 20 Tons Capacity / Day, MS Pipe & Tube Mill for Sale with Complete Setup Including Electricals & the Tool Room. Interested Parties can Contact us. ✆ 92464 12645.

PERSONAL CLASSIFIEDS

LOST

I, Shabari Ryaga, W/o. R. Krishnaiah, R/o. Vidya Nagar, Hyd- 44, TS. Lost my original Link Doc. No. 2647/2022 & 468/2023, SRO, Mominpet. Have been misplaced. If any one found Pls ✆ 9849154107.

I, G.Ananthaiah, S/o. G.Yadaiah, R/o. Vidya Nagar, Hyd- 44, T.S. Lost my original Link Doc. No. 2647/2022, SRO Mominpet. Have been misplaced. If found pls ✆ 9849154107.

M/S. Raja Developers And Builders, Rep By it's Managing Partner Sri. Inturi Ramesh S/o Sri Inturi Kondaiah R/o 5-19-1, Badevaripalem village, Voletivari Palem Mandal, SPSR Nellore district, AP- 523113, I lost my Original sale Deed Document No: 2361/1991, Dt: 16/07/1991 at SRO Sangareddy, while taking xerox copies at Ameenpur x road on 04-07-2024, if any body found call: 7995757585

PEOPLE CARE

OLD AGE HOME

వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘ కాలిక మంచాన నున్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & ECIL- కీసర రోడ్, చీర్యాల్ X రోడ్. భోజన వసతితో. Ph: 7981467036, 9391039990, 8074327715.

REAL ESTATE

FLAT FOR SALE

CHIKKADPALLY

6 Number X Road, Amberpet, 2BHK Flat 1110 sft 5th floor west facing 18 yrs old Flat for Sale. Cont: 9246552833

HAYATHNAGAR

Hayathnagar near Mother Dairy New 2BHK Deluxe Flats 43 Lakhs only. 100% Payment ✆ 7013520667, 9666155725.

HITECH CITY

New 3BHK 2800 Sft, North, 38th Floor, 3 Car Parkings in Gated Community, Beside Yashodha with all Amenities ✆ 9246643146.

HOUSE FOR SALE

L.B.NAGAR

Vaidehinagar: Plot No 465/ N, Ind. House In G +1, 135 Sq.Yds, Vansthalipuram. Mobile: 8790635042, 7730012111.

PLOT FOR SALE

ADIBATLA

JB Serene County HMDA plots @ Adibatla, Kongara Kalan beside kaynes, FOXCONN, RR Dist collectrate. Ph: 9063061177

BHEL

Ameenpur 267 Sq.Yds (2 Plots) for Sale at Janmabhoomi Sairam Enclave Phase-II. Contact: 9014766805, 9246506595.

ECIL

కీసర బొమ్మలరామారం, HMDA లిమిట్స్‌లో గే.క. ఫుల్ డెవలప్‌మెంట్స్ 4 లైన్స్ రోడ్‌కు దగ్గర్లో ప్లాట్స్ కలవు. Rs.6000/-, sq.yd. Ph: 9951685471, 6281244462.

HAYATHNAGAR

Hayatnagar, Batasingaram 400 Sq.yds Open Plot, 2 Side Road South 100 Ft, North 25 Ft, Full LRS Paid. Ph: 9866794213

SRISAILAM HIGHWAY

కందుకూరు టౌన్‌లో (Fourth City) హైవే ప్రక్కన ఇళ్ల మధ్య HMDA గేటెడ్ టౌన్‌షిప్‌లో ప్రీమియం ప్లాట్స్ కలవు. & కందుకూరు దగ్గర 70 Acr ఫామ్‌ల్యాండ్ ప్రాజెక్ట్‌లో రిసార్ట్ ఫెసిలిటీతో చక్కని ప్లాట్స్ కలవు. గజం 8000/- ✆ 9030121310.

SHANKARPALLI

JB's Infra వారి అతితక్కువ ధరలో @ మోమిన్‌పేట. DTCP Appvd. ప్రీమియం లేఅవుట్ VKB Dt. Spl ఆఫర్- 7500/- P. Sq.Yd. 9010277299, 9032645065.

GENERAL

Open Plots for Sale 200 Sq.yds E/F at uppal Peerzadiguda & 387 Sq.yds Hayathnagar Defence Cly. Ph: 9989093939

సువర్ణభూమి హైదరాబాద్, వైజాగ్‌లో. డిటిసిపి హెచ్‌ఎండిఏ హుడా అప్రూవల్ కలిగిన ప్లాట్లు గలవు. ఎటువంటి ఏజెంట్ బ్రోకర్ లేకుండా డైరెక్ట్ కంపెనీ ద్వారా కొనుక్కోవచ్చు. చాలా తక్కువ ధరకే 70% లోన్ ఫెసిలిటీ కలదు. ✆ 9966777773.

LEASE/ RENT

Kushaiguda Chakripuram 100 Mts from Main Road 2000 Sq.Yd. Open Land for Lease/ Rent. Any Comm. Purpose. ✆ 9177623965.

PROPERTY FOR SALE

Adibatla, Adjacent TCS, 500 mtrs to ORR, 200 Sq.Yrds, west face, HMDA layout, TVR Murthy: 9949958280

JOBS

Wanted Female front office Excutives for A Reputed Construction company at Kompally. Contact: 9000216443, 9000216448.

Business Opportunity meet with India's most trusted Brand.. Work Part/ Full Time. For Insurance Rtd, Professional, Housewife, Teachers & Businessman. Contact: 9440707007

Famous Infra Company Req. Financial Advisors & Mrkt Officer's Preferably Rtd, Govt. Pvt Emp (Bank & LIC). 7207713145, 9704923618.

Wanted Godown Incharge for FMCG Products Preferable Areas: Alwal & Secunderabad. Good Salary. ✆ 7893003525.

Reputed Furniture Showroom @ Kukatpally Requires Salesman (M/F) Attractive salary + incentives. Should have Mini 1-2 exp in any sales field. Ph: 9908040333

Wanted for showroom in koti & abids office assistant (female) with computer knowledge. Contact: 9440091832

సువర్ణావకాశం: మీరు VRS/ రిటైర్డ్ అయ్యి బోర్ ఫీలౌచున్నారా? మరలా మేనేజర్స్‌గా చేస్తూ నెలకు 60,000/- ఆపైన సంపాదన కొరకు స్త్రీ/పు సంప్ర॥ Ph: 6301413560.

హైవేకు 5km దూరంలో ఉన్న మా యొక్క ఫామ్ ల్యాండ్ రిసార్ట్ వెంచర్‌ను అమ్ముటకు కమిట్మెంట్‌తో కూడిన మార్కెటింగ్ డైరెక్టర్లు, మార్కెటింగ్ కోసం ఆఫీస్ మేనేజర్స్, సేల్స్ మేనేజర్లు, ఏజెంట్స్ కావలెను. జీతంతో పాటుగా ఇన్సెంటివ్స్, మంచి కమీషన్. Phone: 6301405889, 8121026963.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

వాచ్‌మెన్ కావలెను. ప్రముఖ విద్యా సంస్థలో పని చేయుటకు వాచ్‌మెన్ కుటుంబం కావలెను. భోజనం + వసతి ఇవ్వబడును. ✆ 9493979566/ 7780266711

అనుభవజ్ఞులైన ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్లు & కార్పెంటర్లు కావలెను. ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, మంగళ్‌పల్లి, ఇబ్రహీంపట్నం నందు మ: 2 గంటల నుండి సా: 4.30 గంటల వరకు సంప్రదించగలరు. ✆ 9963477871/ 9963488553.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబం నందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్ టేకర్ కావలెను. Ph: 9866252220.

మా కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్‌గా పని చేయడానికి భార్యాభర్తలు కావలెను. వసతి కల్పించబడును. జీ: 30,000/-. ఏరియా మౌలాలి. Ph: 8978780667, 7330911313.

MARKETING/ SALES

JR Jewel Palace, Miyapur New Showroom is hiring for Sales Staff. Salary: 20K- 50K PM. Interested can share your resume on WhatsApp: 9515278203.

Aquaflow systems P. Ltd., Recruiting for ETP plant supervisors (Exp. 3-5Y) Ameerpet. Ph: 8712378590: hrd@aquaflowsystems.co.in

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ HMDA & DTCP ప్రాజెక్ట్స్ శ్రీశైలం, సాగర్, విజయవాడ హైవే లలో మార్కెటింగ్ చేయుటకు. M/F కావలెను. శాలరీ+ కమీషన్, ఫ్రీ ట్రైనింగ్. Ph: 9032882395

రియల్ ఎస్టేట్ చరిత్రలో ఫస్ట్ టైం మా సంస్థ యొక్క DTCP గేటెడ్ కమ్యూనిటీ వెంచర్స్. మార్కెటింగ్ చేయుటకు టీం లీడర్స్ శాలరీ 45K, టెలికాలర్స్ శాలరీ 25K+ గిఫ్ట్స్+ ఇన్సెంటివ్స్+ బోనాంజా. ✆ 8341965559.

DRIVERS

ఫిలింనగర్ ఇంటి నందు పని చేయుటకు డ్రైవర్లు కావలెను. సిటీ రోడ్స్ పూర్తిగా తెలిసిన వారికి ప్రాధాన్యత, వయస్సు 29 సం॥ లోపు. జీతం: 23 to 25000. ఎటువంటి చెడు అలవాట్లు లేని వారు మాత్రమే కాల్ చేయండి: 8985678833.

పర్సనల్ కార్ డ్రైవర్ కావలెను. 5 సం॥ అనుభవం. జీతం: 23 to 25K. శ్రీనగర్ కాలనీ పరిసరాల వారికి ప్రాధాన్యత. 7331111657.

ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ MD గారికి కారు డ్రైవర్ కావలెను. వయస్సు 30-50 సం॥లు. కొండాపూర్, గచ్చిబౌలిలో ఉండే వారికి ప్రాముఖ్యత. Phone: 9394462127. వసతి లేదు.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ సూరారం నందు హాస్పిటల్ మరియు హాస్టల్ లలో పనిచేయుటకు కావలెను. మంచి జీతం. Ph: 7799766169, 8688010536

TOURS AND TRAVELS

కార్తీకమాసం జ్యోతిర్లింగాలు భీమశంకర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, ఔండా నాగనాథ్, పరళీ వైద్యనాథ్, షిరిడి, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్+ 20 క్షేత్రములు 8 రోజులు మహారాష్ట్ర ఏసీ బస్సు Nov. 4 & 26. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

దక్షిణ భారత యాత్ర 14-10-24 రామేశ్వరం, శబరిమల, కన్యాకుమారి 40 యా. 13 రో. 3-11-24. 6 జ్యోతిర్లింగాలు, పంచద్వారకలు, గుజరాత్, రాజస్థాన్ 51 యా. 14 రో. బ+భో+ వ. ✆ 9397617094.

కార్తీకమాసం యాత్రలు ★ పంచారామాలు 17/11. ★ తమిళనాడు 19/11 ★ గుజరాత్ & M.P. 25/11. ★ వైష్ణోదేవి యాత్ర 2/12, ★ UP- కాశీ, అయోధ్యయాత్ర 7/12 ★ ఒరిస్సా, కలకత్తా, కామాఖ్య, భూటాన్ యాత్ర 17/12. శ్రీటూర్స్- 8985246542.

రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, కంచి 10 వేలు, 8 రో॥ 25-11 ★ కాశీ, ప్రయాగ, నైమిషారణ్యం, అయోధ్య 12 1/2 వేలు. 9 రో॥ 17-10. అన్ని టూర్స్ మా స్వంత వంట భోజనం & రూమ్స్. సత్యసాయి. 9618933189.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR CLASSIFIED
Ad ₹1450/- (5 Lines B/w)
3 Ads Package ₹ 3695/-
7 Ads Package ₹ 8580/-
★ GST 5% Extra
Ph: 040- 23440304, 23318181, Extn: 6422
Through Online
www.eenaduclassifieds.com

(c) eenadu

ఖైరతాబాద్
• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలి



నారాయణగూడ, న్యూస్‌టుడే: అవంతి పీజీ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం సందడిగా సాగింది. నారాయణగూడ తాజ్‌మహల్ హోటల్‌లో జరిగిన ఈ వేడుకలో యువతీ యువకులు ఉత్సాహంగా గడిపారు. స్మారిటి టాలెంట్ అక్రెడిషన్ 'హెచ్.ఆర్ హైదరాబాద్ మార్ మాట్లాడుతూ.. డిగ్రీ అందుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు

వెంగళరావునగర్, న్యూస్‌టుడే: కృష్ణకాంత్ పార్కు ఆవరణలో బతుకమ్మల నిమజ్జనానికి నీటి కుంటల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సర్కిల్-19 డీసీ జకియా సుల్తానా తెలిపారు. మంగళవారం పార్కు ఆవరణలోని నీటి కుంటల వద్ద పారిశుద్ధ్య, వీధిదీపాల ఏర్పాటు పనులను డీసీ పర్యవేక్షించారు. ఈఈ రాజ్‌కుమార్, ఏఎంహెచ్‌ఓ సులోచనా, డీఈ రామారావు, ఎంటమాలజీ విభాగం, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణకాంత్‌పార్కు వద్ద పనులు పర్యవేక్షిస్తున్న డీసీ జకియా సుల్తానా

రేపటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

వెంగళరావునగర్: జీటీఎస్ దేవస్థానం ప్రాంగణంలోని శ్రీసీతల భవానీ అమ్మవారి ఆలయంలో రేపటి నుంచి 12వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ● దేవస్థానం ఈఓ సుధాకర్‌ని హిందూ వాహిని కూకట్‌పల్లిబాగ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు కలిశారు. ప్రతిరోజు ప్రసాద వితరణతో పాటు గురువారం అన్నదాన కార్యక్రమాలు, ధూపదీప నైవేద్యం గతంలో మాదిరిగా జరిగేలా చేయాలని కోరారు. హిందూ వాహిని కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, సుదర్శన్ ముదిరాజ్, శ్రీలత పాల్గొన్నారు.

3 నుంచి చికున్ గున్యా నివారణ చర్యలు

ఈనాడు, హైదరాబాద్: నగరవ్యాప్తంగా చికున్ గున్యా జ్వరాలు పెరుగుతుండటంతో నివారణ చర్యలను ఈ నెల 3 నుంచి ప్రారంభించనున్నట్టు కమిషనర్ ఆమ్రపాలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. బాధితులను గుర్తించి, వారి ఇంటి చుట్టూ 50 ఇళ్లలో దోమల మందు పిచికారీ, ఇతరత్రా దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. దోమలు పెరిగేందుకు అవకాశమున్న నీటి నిల్వ ప్రాంతాలను ధ్వంసం చేయాలని సూచించారు.

ఏడేళ్లుగా నిరీక్షణ.. ఇప్పుడు ఆందోళన

కమలానగర్ డిగ్నిటీ కాలనీ లబ్ధిదారుల పరిస్థితి ఇదీ



బోరబండ, న్యూస్‌టుడే: రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ కమలానగర్‌లో '2 బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ కాలనీ' ఇళ్లను ఎప్పుడు ఇతరులకు కేటాయించేస్తారోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. మూసీనది సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో డిగ్నిటీ కాలనీలో ఇళ్లు దక్కుతాయో లేదో అని వారు నిరసన వ్యక్తంచేస్తున్నారు. తాజాగా జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 అధికారులు మంగళవారం కమలానగర్‌కు రాగా, ఏళ్లతరబడి ఎదురుచూస్తున్న తమకు ముందుగా ఇళ్లను కేటాయించిన తర్వాతే ఇతరులకు ఇవ్వాలని లబ్ధిదారులు వాగ్వాదానికి దిగడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు.

స్థలాలు అప్పగించాలని...

స్థలాలను అప్పగించిన అసలైన 56 మంది లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించాలని కమలానగర్ వృద్ధ స్థాపక అధ్యక్షుడు షేక్ హైదర్ కోరుతున్నారు. ఈ మేరకు పలువురు మంత్రులతో పాటు ఖైరతాబాద్ తహసీల్దార్, సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీఓ, జిల్లాకలెక్టర్, ఉపకమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఇప్పటివరకు ఇళ్లు కేటాయించిన వారిలో, ఇంకా ఇల్లు రావాలని చెబుతున్న వారిలో కొంత మంది నకిలీలు ఉన్నారని, అధికారులు విచారణ జరిపితే అవి వెలుగులోకి వస్తాయని చెబుతున్నారు.

ఇళ్ల నిర్మాణంలో జాప్యం

కొండ ప్రాంతమైన కమలానగర్ బస్తీలోని గుడిసెలు, రేకుల ఇళ్లస్థానంలో పక్కాఇళ్లు నిర్మించేందుకు ఏడేళ్ల క్రితం అధికారులు స్థలాలను సేకరించారు. ఏడాదిలోగా గృహనిర్మాణం పూర్తిచేస్తామన్న అధికారుల మాటలు నమ్మి స్థలాలను అప్పగించారు. పరిసర ప్రాంతాల్లోని అద్దెఇళ్లల్లో నివాసముంటూ పక్కా గృహాలకోసం సంవత్సరాల తరబడి నిరీక్షించారు. వీరిలో కొంతమంది మృతి చెందారు. అయితే పరిసర బస్తీల్లో నిర్మించినట్లు కమలానగర్‌లోనూ జీ ప్లస్ 2 విధానంలో నిర్మాణం చేపట్టాలని కోరుతూ బస్తీకి చెందిన 50మంది వరకు కోర్టును ఆశ్రయించారు.

సంఖ్యపై అయోమయం

కమలానగర్‌లో ఇళ్ల కేటాయింపునకు అర్హులైన లబ్ధిదారుల సంఖ్యపై మొదటి నుంచి అయోమయం నెలకొంది. ఇళ్లనిర్మాణంకోసం స్థలాలు ఇచ్చిన వారితోపాటు గతంలో ఆ స్థలాలను లబ్ధిదారులకు విక్రయించిన వారికి గృహాలను కేటాయిస్తున్నట్లు సమాచారం. గతంలో ఓ వ్యక్తి తన ఇంటిని గృహనిర్మాణం కోసం అప్పగించినా, ఆ స్థలాన్ని అధికారులు వినియోగించలేదని, అయినా లబ్ధిదారుల జాబితాలో అతడి పేరును చేర్చినట్లు తెలిసింది. కొంతమంది స్థానిక నాయకులు తమ అనుచరుల పేర్లను జాబితాలో చేర్పించారని ప్రచారం జరుగుతోంది.

చీరకట్టు.. అదిరేట్టు



సినీ నటి శృతిహాసన్ మంగళవారం నగరంలో సందడి చేశారు. లండన్‌లోని ప్రముఖ యూనివర్సిటీలో చేరబోతున్న విద్యార్థులకు ప్రవేశ పత్రాలను అందించారు.
– న్యూస్‌టుడే, సోమాజిగూడ

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

యూసుఫ్‌గూడ, బంజారాహిల్స్, న్యూస్‌టుడే

? శ్రీకృష్ణానగర్ ఎ-బ్లాకులో ఆదివారం సంత నిర్వహిస్తారు. పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మరుసటిరోజు మధ్యాహ్నం వరకు తొలగించడం లేదు.–శ్రీనివాస్, శ్రీకృష్ణానగర్

✓ చెత్తచెదారాన్ని వెంటనే తరలించేలా చర్యలు తీసుకుంటాం.
– సోల్మన్‌రాజ్, ఏఎంఒహెచ్, జీహెచ్‌ఎంసీ సర్కిల్ నం.19

? బంజారాహిల్స్ రోడ్డు నం. 7లోని మెరిడియన్ స్కూల్ ప్రాంతంలో కొన్ని వీధిదీపాలు పగటి సమయంలో వెలుగుతున్నాయి.
–శ్రీధర్, ప్రైవేటు ఉద్యోగి, బంజారాహిల్స్

✓ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం.
– సుష్మ, మున్సిపల్ ఏఈ (వీధిదీపాల విభాగం), సర్కిల్–18.

గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ
రంగారెడ్డి జిల్లా
O.S. No. 373 OF 2022

మధ్యన
చిత్తిగిద్ద జ్యోతి ...వాది
మరియు
అత్తపురం బల్వంత్ రెడ్డి మరియు ఇతరులు ....ప్రతివాదులు
శ్రీయుత
12. వంగల్ల స్వామ్య ప్రభా రెడ్డి భర్త జనార్ధన్ రెడ్డి, వయస్సు: 67 సం॥లు,
13. అరుంధతిరెడ్డి భర్త సురేందర్ రెడ్డి వయస్సు: 68 సం॥లు, వృత్తి: గృహిణి, 12 & 13 ఇద్దరి నివాసం: ఇంటి నెం.602, తిరుమల గార్డెన్ రోడ్ నెం.1 బంజారా హిల్స్, హైదరాబాద్.
14. కపిల్ హెల్త్ క్లబ్ ప్రైవేట్ లిమిటెడ్., rep by its ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు తండ్రి చొక్కా రావు having it's రిజిస్టర్ ఆఫీసు, at ఫ్లాట్ నెం.2, మధుపల ఎన్‌క్లేవ్, అక్బర్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్.
18. మిద్దె రామ్ సంజీవ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి వయస్సు: 47 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: 4-5-90/19/1/6/1/ఏ, అత్తాపూర్ తేజస్విని నగర్, హైదరాబాద్.
పైన తెలిపిన వాది గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదుల పైన Suit For Partition And separate Possession దావా సర్వే నెం. 56/ఆ, విస్తీర్ణం ఎకరములు 4-38 గుం॥, సర్వే నెం. 57, విస్తీర్ణం ఎకరములు 3-34 గుం॥, సర్వే నెం. 58/ఆ, విస్తీర్ణం ఎకరములు 4-15 గుం॥, సర్వే నెం. 60/ఆ, విస్తీర్ణం ఎకరములు 2-22 గుం॥, సర్వే నెం. 61/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-08 గుం॥, సర్వే నెం. 62/ఆ, విస్తీర్ణం ఎకరములు 2-25 గుం॥, సర్వే నెం. 63/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-38 గుం॥, సర్వే నెం. 64/ఆ, విస్తీర్ణం ఎకరములు 1-27 గుం॥ మరియు సర్వే నెం. 65/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-06 గుం॥ మొత్తం విస్తీర్ణం ఎకరములు 22-13 గుం॥ శ్రీరంనగర్ గ్రామం, మొయినాబాద్ మండలము రంగారెడ్డి గల భూమి పై దావా వేసియున్నారు. అట్టి కేసులో మిమ్మల్ని ప్రతి వాదిగా చేర్చారు. కావున గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం తమరి హాజరుకై దావాను 17-10-2024 నాటికి మార్చియున్నరు. కావున తమరు 17-10-2024 నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.
"కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది".
శ్రీ ఎస్.రఘునాథ్ రెడ్డి, అడ్వకేట్
సన్ సిటీ, హైదరాబాద్., ఫోన్ నెం: 9948344621

బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో 'సఫాయి మిత్ర సురక్ష శివిర్'



కార్మికురాలికి పరీక్షలు చేస్తూ..

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: స్వభావ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత అంశంపై భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న 'స్వచ్ఛతా హి సేవ 2024' కార్యక్రమాల్లో భాగంగా బంజారాహిల్స్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో మంగళవారం 'సఫాయి మిత్ర సురక్ష శివిర్' నిర్వహించారు. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని సిటీ మేనేజర్స్ ట్రైనింగ్ సెంటర్‌కు చెందిన దాదాపు 250 మంది కార్మికులు పరీక్షలు చేయించుకున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా హైదరాబాద్ జోన్ డీజీఎం (కంప్లైయిన్స్ అండ్ అస్యూరెన్స్) కె.సూర్యప్రసాద్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాజ్‌కృష్ణలో వస్త్రాభరణాల ప్రదర్శన



బంజారాహిల్స్: 'సూత్ర' ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ పేరిట బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణలో వస్త్రాభరణాల ప్రదర్శనను మంగళవారం సామాజికవేత్త సుశీల బొకాడియా ప్రారంభించారు. ప్రదర్శన గురువారం వరకు కొనసాగనుంది.

ప్రజావాణికి 381 అర్జీలు



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచుల సంఘం నేతలు

సోమాజిగూడ, న్యూస్‌టుడే: మహాత్మాజ్యోతిబా పులే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 381 అర్జీలు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేకాధికారి దివ్య బాధితులతో మాట్లాడి వినతిపత్రాలు స్వీకరించారు. గృహ నిర్మాణ శాఖ- 72, ఎస్సీ సంక్షేమం - 56, రెవెన్యూ - 51, విద్యుత్తు - 40, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి - 28, మైనార్టీ సంక్షేమ శాఖ - 25, ప్రవాసీ ప్రజావాణికి 5, ఇతర శాఖలకు 94 అర్జీలు వచ్చాయి.

● గ్రామాల్లో సర్పంచులు చేసిన పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల సంఘాల ఐకాస విజ్ఞప్తిచేసింది. సంఘం అధ్యక్షుడు ఎస్.యాదయ్యగౌడ్ నేతృత్వంలోని సర్పంచులు వినతిపత్రం సమర్పించారు.

● రాష్ట్రంలో పొరుగు సేవల కింద పనిచేస్తున్న ఉద్యోగులకు మధ్యవర్తులుగా ఉన్న ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, వేతనాలు నేరుగా చెల్లించాలని తెలంగాణ పొరుగుసేవల ఉద్యోగుల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సమస్యలు అధికారులకు వివరించారు.

మాంసం వద్దు.. శాకాహారం మేలు

జూబ్లీహిల్స్: మాంసం వద్దు..శాకాహారం ఎంతో మేలని పెటా ఇండియా, తెలంగాణ వీగన్స్ సంయుక్తంగా మంగళవారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ ఉద్యానం ముందు అవగాహన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ వీగన్స్‌కు చెందిన భువన, భారతి, అనితలు మాంసాన్ని భుజించొద్దని తెలియజేస్తూ ఆయా వేషధారణలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వీగన్స్ ప్రతినిధి సంతోష్ పుల్లూరి మాట్లాడుతూ.. ప్రపంచ శాకాహార అవగాహన మాసం సందర్భంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పెటా సభ్యులు ఉత్కర్ష్ గార్గ్, హిరాజ్ లాల్‌జనీ పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

ఫిలింనగర్, న్యూస్‌టుడే: వెంకటగిరిలోని గుడ్ సిటిజన్స్ కాన్సెప్ట్ స్కూల్‌లో మంగళవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు సీపీఆర్‌పై డా.రవికుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆపద సమయంలో ప్రాణాలు కాపాడేందుకు సీపీఆర్ ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠశాల కరస్పాంటెండెంట్ నసీం ఉన్నీసాబేగం, మామిడి రిషిషేక్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడేదెలా..?



ఖైరతాబాద్‌లోని మహాభారత్‌నగర్‌లో కొన్నాళ్లుగా మురుగు పొంగుతూ బస్తీలో దారి పొడవునా ప్రవహిస్తోంది. బతుకమ్మ పండగ నాటికైనా చేయాలని అధికారులకు విన్నవిస్తే పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఖైరతాబాద్.

వయోధికులకు సన్మానం

బోరబండ: ప్రపంచ వయోధికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మోతీనగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శేషగిరిరావు, జి.ముక్తేశ్వర్, వీర్రాజు, సీతారామయ్యను సత్కరించారు. డా.ప్రసాద్, మోతీనగర్ సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షుడు అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఈత పోటీల్లో హుస్నాకు రజతం

బోరబండ: జాతీయ అంతర్ పాఠశాలల ఈత పోటీల్లో నగర విద్యార్థిని కె.ఎస్.హుస్నా వరుసగా మూడోసారి రజత పతకాన్ని సాధించారు. దిల్లీలో సోమవారం జరిగిన 11వ వార్షిక జాతీయ అంతర్ పాఠశాలల ఈత పోటీల్లో ఆమె ఈ ఘనతను సాధించింది.

గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి
చేవెళ్ళ రంగారెడ్డి జిల్లా
IA.No. 697 OF 2022
IN
O.S. No. 373 OF 2022

మధ్యన
చిత్తిగిద్ద జ్యోతి ...వాది
మరియు
అత్తపురం బల్వంత్ రెడ్డి మరియు ఇతరులు ....ప్రతివాదులు
శ్రీయుత
12. వంగల్ల స్వామ్య ప్రభారెడ్డి భర్త జనార్ధన్ రెడ్డి, వయస్సు : 67 సం॥లు,
13. అరుంధతి రెడ్డి భర్త సురేందర్ రెడ్డి వయస్సు : 68 సం॥లు, వృత్తి : గృహిణి.
12 & 13 ఇద్దరి నివాసం: ఇంటి నెం.602, తిరుమల గార్డెన్ రోడ్ నెం.1 బంజారాహిల్స్, హైదరాబాద్.
14. కపిల్ హెల్త్ క్లబ్ ప్రైవేట్ లిమిటెడ్, rep by its ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు తండ్రి చొక్కా రావు having it's రిజిస్టర్ ఆఫీసు, at ఫ్లాట్ నెం.2, మధుపల ఎన్‌క్లేవ్ అక్బర్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్.
18. మిద్దె రామ్ సంజీవ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి వయస్సు : 47 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసం: 4-5-90/19/1/6/1/ఏ, అత్తాపూర్ తేజస్విని నగర్, హైదరాబాద్.
పైన తెలిపిన వాది గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదుల పైన Suit For Partition And separate Possession దావా సర్వే నెంబర్ 56/ఆ, విస్తీర్ణం ఎకరములు 4-38 గుం॥, సర్వే నెంబర్ 57, విస్తీర్ణం ఎకరములు 3-34 గుం॥, సర్వే నెంబర్ 58/ఆ, విస్తీర్ణం ఎకరములు 4-15 గుం॥, సర్వే నెంబర్ 60/ఆ, విస్తీర్ణం ఎకరములు 2-22 గుం॥, సర్వే నెంబర్ 61/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-08 గుం॥, సర్వే నెంబర్ 62/ఆ, విస్తీర్ణం ఎకరములు 2-25 గుం॥, సర్వే నెంబర్ 63/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-38 గుం॥, సర్వే నెంబర్ 64/ఆ, విస్తీర్ణం ఎకరములు 1-27 గుం॥ మరియు సర్వే నెంబర్ 65/ఆ, విస్తీర్ణం ఎకరములు 0-06 గుం॥, మొత్తం విస్తీర్ణం ఎకరములు 22-13 గుం॥ శ్రీరాంనగర్ గ్రామము, మొయినాబాద్ మండలము రంగారెడ్డి గల భూమి పై దావా వేసియున్నారు. అట్టి కేస్‌లో మిమ్మల్ని ప్రతి వాదిగా చేర్చారు కావున గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం IA.No. 697 OF 2022 తమరి హాజరుకై దావాను 17-10-2024 నాటికి మార్చియున్నారు. కావున తమరు 17-10-2024 నాడు ఉదయం 10:30 గంటలకు గౌరవనీయ కోర్టుయందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.
"కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది".
శ్రీ ఎస్.రఘునాథ్ రెడ్డి, అడ్వకేట్,
సన్ సిటీ, హైదరాబాద్. ఫోన్ no. 9948344621

బతుకమ్మ వచ్చే.. సందడి తెచ్చే



రాజ్‌భవన్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు



యూసుఫ్‌గూడలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో..



యూసుఫ్‌గూడలోని శ్రీసాయిరామ్ పాఠశాలలో



జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్స్‌లో..



జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ప్రదర్శన

పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ, దసరా వేడుకలు సందడిగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు అందంగా బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. పండగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు అమ్మవారి వేషధారణతో ఆకట్టుకున్నారు.
- న్యూస్‌టుడే, బృందం



భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో విద్యార్థుల వేషధారణ



టోలిచౌకి సూర్య నగర్ కాలనీ ఎస్తేర్ గ్రామర్ స్కూల్‌లో..



బంజారాహిల్స్‌లోని సరస్వతీ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పేర్చుతూ..



బంజారాహిల్స్‌లోని గతి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో..

BEFORE THE ARBITRATOR, CITIZEN HOUSE, HUDA COMPLEX SAROORNAGAR, HYDERABAD-35
Arbitration No. 01 of 2024
Between
The Citizen Co-operative Society Ltd ...Petitioner
AND
Sri P Narotham Rao and others ...Respondents
NOTICE
To
1. Sri P. Varada Rajeshwar Rao, S/o. P.Prakash Rao, R/o. F.No.203, Golden Palace, F.B. Nagar, Old Alwal, Secunderabad. (Respondent 4)
2. Mrs. Juwwadi Vijaya Lakshmi, W/o. Dr. J. Jagannadha Rao, R/o. H.No.5-4-192, Saraswathi Nagar, Nizamabad. (Respondent 5)
3. Mr.Juwwadi Narasimha Rao, S/o. Dr. J. Jagannath Rao, Rep.by GPA Holder Smt. Punnamaneni Lakshmi, W/o. P. Narotham Rao, R/o. H.No. 6-3-655/2/4, Somajiguda, Civil Supply Bhavan Road, Hyderabad-500082. (Respondent 6)
Also at
Flat No.101, Padmaja Residency, Road No.2 Banjara Hills, Hyderabad-500034.
Whereas the above named petitioner filed the above case against you for recovery of loan amount U/S 84 MSCS act.
Please take notice that the above case stands posted to 19-10-2024 for your appearance. You are required to appear before the court on 19-10-2024 at 10.30 a.m. in person or through advocate; failing which, the matter will be heard and decided in your absence.
//BY ORDER OF THE COURT//
K.VENKATESWARLU, Advocate
2-43/A/2, Sai Nagar, Chaitanyapuri
Hyderabad-500060., Mobile No. 9849273581
E-mail: venkateswarlukilaru19@gmail.com
Counsel for the Petitioner

అనుమతి లేని ఫ్లాట్ విక్రయానికి యత్నం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: అనుమతిలేని ఫ్లాటును అమ్మడానికి రూ.25 లక్షలను అడ్వాన్సుగా తీసుకుని వేధిస్తున్న వ్యక్తితో పాటు అతనికి సహకరించిన పలువురిపై మధురానగర్ ఠాణాలో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్యాణ్‌నగర్‌కు చెందిన అఖిల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు ఆమె నాగేశ్వర్‌రావు అనే ఏజెంట్‌ను సంప్రదించారు. అతడు కల్యాణ్‌నగర్ ప్రాంతంలో ఓ ఫ్లాట్‌ను చూపెట్టి యజమాని గిరీష్‌ను ఆమెకు పరిచయం చేశాడు. ఫ్లాట్ నచ్చడంతో అడ్వాన్సుగా రూ.25 లక్షలను చెల్లించాలని షరత్తుపెట్టి, ఫ్లాట్‌కు 30 రోజుల్లో రుణం ఇప్పిస్తానని యజమాని నమ్మించాడు. అతని మాటలను నమ్మిన అఖిల ఈ ఏడాది మే 25న యజమాని గిరిష్ ఇంట్లో అతని స్నేహితులు అశోక్ చౌదరి, సామ్లా నాయక్, ఏజెంట్ సమక్షంలో రూ.25 లక్షలు ఇచ్చింది. గడువు ముగిసిన రుణం ప్రస్తావన ఎత్తకపోవడంతో నీలదిసింది. ఫ్లాట్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకుని ఓ బ్యాంకులో రుణం కోసం వెళ్లగా ఫ్లాట్‌కు అనుమతి లేదని, అపార్టుమెంట్‌కు బీఆర్ఎస్ లేదని రుణం మంజూరు కాదని బ్యాంకు అధికారులు చెప్పడంతో రూ.25 లక్షలు తనకు తిరిగి చెల్లించాలని యజమానిని అడిగింది. జులై 20న మరోసారి అతడి ఇంటికి వెళ్లి అడగ్గా డబ్బులు ఇవ్వడానికి నిరాకరించాడు. అక్కడే ఉన్న అతడి స్నేహితుడు అశోక్‌చౌదరి ఆమెను అసభ్య పదజాలంతో దూషించగా... మరో స్నేహితుడు సామ్లా నాయక్ బెదిరించాడు. బాధితురాలు మధురానగర్ ఠాణాలో మంగళవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆంటీ అంటూ.. ఆన్‌లైన్‌లో మోసం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: ఫోన్ ఎత్తగానే ఆంటీ అని పలకరించి, రూ.50 వేలు కావాలని మోసం చేసిన సంఘటన మధురానగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్ ప్రాంతానికి చెందిన నిర్మలా దేవి(69)కి గతనెల 29న ఓ యువతి ఫోన్ చేసింది. ఆంటీ అని పలకరించి, తన బ్యాంకు ఖాతాలో సాంకేతిక సమస్య ఏర్పడిందని, వెంటనే రూ.50 వేలు వేయాలని కోరడంతో కోడలే అనుకుని నిర్మలాదేవీ రూ.50 వేలను చెప్పిన ఖాతాలోకి ఆన్‌లైన్ ద్వారా పంపించింది. అనంతరం కోడలి చరవాణి నంబర్‌కి ఫోన్ చేసి అడగ్గా.. తానేమీ ఫోన్ చేయలేదని, డబ్బులు అడగలేదని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన నిర్మలాదేవి ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసింది. అనంతరం మంగళవారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార కేంద్రంపై దాడి

యూసుఫ్‌గూడ,: మధురానగర్ ప్రాంతంలో ఇళ్లమధ్య గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న వ్యభిచార కేంద్రంపై సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జీ-బ్లాకు ప్రాంతంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు మంగళవారం దాడి చేసి సహ నిర్వాహకురాలు వరలక్ష్మిని అరెస్టు చేసి మధురానగర్ పోలీసులకు అప్పగించారు.

ఆర్ఎంపీ వైద్యుడి భార్య హత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఆర్ఎంపీ వైద్యుడి భార్య హత్యకేసును ఛేదించేందుకు పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. జూబ్లీహిల్స్ ఠాణా పరిధిలోని నవోదయ కాలనీలో నివసించే ఆర్ఎంపీ వైద్యుడు ఉమామహేశ్వర్‌రావు భార్య సుధారాణి(44)ని గుర్తుతెలియని ఆగంతుకుడు గొంతు కోసి హతమార్చిన సంగతి విదితమే. సోమవారం అర్ధరాత్రి పశ్చిమ మండల డీసీపీ విజయ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతురాలి భర్తను విచారించారు. సంఘటన జరిగిన తీరును, ఇతర వివరాలను ఆరా తీశారు. టాస్క్‌ఫోర్స్, జూబ్లీహిల్స్‌తోపాటు పశ్చిమ మండలంలోని పోలీసులు బృందాలుగా ఏర్పడి ఇప్పటికే కొన్ని ఆధారాలను గుర్తించినట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి 6.20 గంటల ప్రాంతంలో ఓ యువకుడు ముఖానికి మాస్క్ ధరించి వైద్యుడి ఇంట్లోకి వెళ్లినట్లు గుర్తించారు. దాదాపు 20 నిమిషాల తరువాత ఆగంతుకుడు తాను తీసుకొచ్చిన బ్యాగుతోపాటు మరో పెట్టెను చేతిలో పట్టుకొని మధురానగర్ వైపు వెళ్లినట్లు పోలీసులు సీసీ కెమెరాల్లో గుర్తించారు. అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాడనే అంశంపై ఆరా తీస్తున్నారు. ప్రాథమికంగా నిందితుడిని గుర్తించామని, అదుపులోకి తీసుకుంటే అన్ని విషయాలు తెలుస్తాయని ఓ పోలీసు అధికారి తెలిపారు. తన భార్యను హతమార్చి ఆగంతుకుడు దాదాపు 15 తులాల బంగారు ఆభరణాల పెట్టె తీసుకొని వెళ్లాడని ఉమామహేశ్వర్‌రావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

వైకుంఠధామంలో పరికరాల చోరీ

బోరబండ, న్యూస్‌టుడే: బోరబండ వైకుంఠధామంలో రూ.25.43 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన గ్యాస్ ఆధారిత దహనవాటిక పరికరాలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. విషయం తెలుసుకున్న జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 ఏఈఈ భరత్ దహనవాటిక బర్నింగ్ యూనిట్, మోటారు, పైపులు, ఎస్పీజీ గ్యాస్ చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఐ బి.భూపాల్‌గౌడ్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.



కూకట్‌పల్లి



ప్రదర్శన నిర్వహిస్తున్న న్యాయమూర్తి తిరుపతి, న్యాయవాదులు, సిబ్బంది

న్యాయస్థానంలో 'స్వభావ్-స్వచ్ఛతా'

మూసాపేట, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి కోర్టు పరిసరాల్లో 'స్వభావ్ స్వచ్ఛతా-సంస్కార్ స్వచ్ఛతా' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కోర్టు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన 3వ అదనపు జిల్లా జడ్జి బి.తిరుపతి స్వయంగా చీపురుతో ఊడ్చారు. మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకలకు ముస్తాబైన ఆలయాలు



పర్వతవర్ధిని అమ్మవారు

అల్లాపూర్, న్యూస్‌టుడే: శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి ఆలయాలు, ఉత్సవ కమిటీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలు ముస్తాబయ్యాయి. పర్వత్‌నగర్ కూడలిలోని శ్రీదుర్గామల్లేశ్వరి ఆలయం, పర్వతవర్ధిని ఆలయం, శ్రీవివేకానందనగర్‌లోని శ్రీనాగదేవత కనకదుర్గా ఆలయం, ఆర్.కె.సొసైటీలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, గాయత్రీనగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని ఆయా ఆలయ కమిటీలు, నిర్వాహకులు తెలిపారు.


రోడ్డు ప్రమాదాలపై అవగాహన



మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ ముత్తుయాదవ్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ ముత్తుయాదవ్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అధ్యాపకురాలు డాక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్ కౌంటర్ ప్రారంభం



దివ్యాంగుడికి బస్‌పాస్ అందజేస్తున్న హరి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ భవనంలో దివ్యాంగులకు బస్‌పాస్ కౌంటర్‌ను మంగళవారం డిపో మేనేజర్ హరి ప్రారంభించారు. సీపీఐ నేతల వినతిమేరకు కౌంటర్ ఏర్పాటుచేసి దివ్యాంగులు పలువురికి పాస్‌లు అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ, ఇక్బాల్, మనోచారి తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ జూబ్లీ భవనం.. ఎప్పుడు ప్రారంభం?

రెండేళ్లు గడుస్తున్నా పూర్తికాని పనులు



జేఎన్‌టీయూలో నిర్మించిన భవనం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: రూ.కోట్ల నిధులు వెచ్చించి ఒక భవనం నిర్మిస్తున్నామంటే.. దానికి సార్థకత, సకాలంలో పూర్తిచేయం ముఖ్యం. కానీ, బిల్లుల కోసం గుత్తేదారు పనులు నిలిపేస్తూ వస్తుండడం.. వాటి విడుదలలో జాప్యం.. వెరసి.. ఏళ్లు గడుస్తున్నా.. పనులు కొనసాగుతూనే ఉండడం ఆందోళనకరం. ఒక ఆలోచనతో భవనం నిర్మాణం చేపట్టినా.. మారిన పరిస్థితులతో ఆలోచనలోనూ మార్పు రావడం గమనార్హం. అసంపూర్తిగా ప్రారంభం చేయడం హడావుడి జరిగినప్పటికీ.. ప్రొటోకాల్ అంశం తెరపైకి రావడంతో ఆగిపోవడం.. తర్వాత చొరవ లేకపోవడం కనిపిస్తుంది. జేఎన్‌టీయూలో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనం తాజా పరిస్థితి గురించి తెలుసుకుందాం.

2022లో రూ.50కోట్లతో పనులు

జేఎన్‌టీయూ గోల్డెన్ జూబ్లీని పురస్కరించుకొని ప్రతిష్ఠాత్మకంగా ఓ భవనం నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. రెండున్నరేళ్ల క్రితం సాంకేతిక విద్యలో చోటుచేసుకుంటున్న విప్లవాత్మక మార్పులు, కొత్త కోర్సులు, పరిశోధనలు, ఆవిష్కరణలు.. ఇలా అన్నిరకాల ప్రత్యేకతలకు చోటు కల్పిస్తూ 2022 అక్టోబరులో రూ.50కోట్లతో జీ ప్లస్ 6అంతస్తుల్లో గోల్డెన్ జూబ్లీ భవనం నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో కొంత జాప్యం జరిగినా తర్వాత మొదలై కొనసాగుతూ వచ్చాయి. గుత్తేదారు బిల్లుల జారీ జాప్యం జరిగిన ప్రతిసారి.. పనులు పెండింగులో పడుతూ వచ్చాయి. రెండేళ్లు కావస్తున్నా.. ఇప్పటికీ తుది మెరుగులు దిద్దుతుండడం గమనార్హం. తాజాగా సైతం బిల్లు పెండింగులో ఉండడంతో నెలరోజులైనా లిఫ్టులు, అగ్నిమాపక ఏర్పాట్లు జరగకపోవడం గమనార్హం.



ఇంకా ఏర్పాటుకాని లిఫ్టులు

రెండుసార్లు ప్రయత్నించినా..

ఈ భవనాన్ని ప్రారంభించేందుకు రెండుసార్లు ప్రయత్నాలు జరిగాయి. పనులు అసంపూర్తిగా ఉండగానే గత వీసీ కట్టా నరసింహారెడ్డి పదవీకాలం ముగిసే చివరిరోజు ప్రారంభించాలని అనుకున్నప్పటికీ.. వీలుపడలేదు. రెండుమాసాల క్రితం వర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యక్రమంలో భాగంగా కూడా ప్రారంభించాలని ఏర్పాట్లు చేశారు. ప్రొటోకాల్ అంశం తెరపైకి రావడం.. ఎంపీ వర్గీయులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రారంభోత్సవాన్ని ఉపసంహరించుకున్నారు. దీనికితోడు ఈ భవనం ప్రారంభంలో ఒక ఆలోచన ఉండగా.. తాజాగా ఆలోచన ప్రాధాన్యతతో మార్పు రావడం గమనార్హం. పరిపాలనా విభాగాన్ని పూర్తిస్థాయిలో ఈ భవనంలోకి మార్పు చేయాలన్న సమాలోచనల్లో ఉన్నారు.

వెంటనే పూర్తి చేయిస్తాం: చంద్రశేఖర్, ఈఈ, జేఎన్‌టీయూ

గుత్తేదారు బిల్లు పెండింగులో ఉన్నమాట వాస్తవమే. అయినప్పటికీ. పనులు కొనసాగించాలని చెప్పాం. లిఫ్టు, అగ్నిమాపక ఏర్పాట్లు తొందరలోనే పూర్తిచేయించి ప్రారంభానికి సిద్ధం చేస్తాం.

ఈనాడు మీతోడు

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే


కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418
కేపీహెచ్‌బీకాలనీ:8008573195, మూసాపేట:8008573423, అల్లాపూర్:9491124918

ఛాంబర్‌పై శ్లాబు నిర్మాణం



కూకట్‌పల్లి: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్‌బీఎస్‌నగర్ నుంచి ఇందిరాగాంధీపురం వెళ్లే రోడ్డులో మంజీరా ఛాంబర్ ధ్వంసమై మలుపులో ప్రమాదకరంగా మారింది. రాకపోకలకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా వారు స్పందించి సిబ్బందితో శ్లాబు నిర్మించి, సమస్యను పరిష్కరించి రాకపోకలు పునరుద్ధరించారు.

నడి రోడ్డులోని విద్యుత్తు స్తంభం తొలగింపు



కేపీహెచ్‌బీకాలనీ: మూడోఫేజ్‌లో నడిరోడ్డులోని విద్యుత్తు స్తంభాన్ని అధికారులు తొలగించి రహదారి పక్కన కొత్త స్తంభాన్ని పాతారు. బస్తీ దవాఖాన ఎదురు ఎలిజబెత్ సమయాలయానికి రహదారి సగం లేకపోవడంతో కష్టంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల జీహెచ్‌ఎంసీ సీసీ రోడ్డు వేసింది. 40వ బ్లాక్ వద్ద నడిరోడ్డులో ఉన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించాలని 'ఈనాడు' కేపీహెచ్‌బీ విద్యుత్తు కేంద్రం ఇన్‌ఛార్జ్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లడంతో సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ సురేశ్ క్రేన్ తెప్పించి దాన్ని తొలగించారు. రహదారి పక్కన కొత్త స్తంభం ఏర్పాటుచేశారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు



మూసాపేట, న్యూస్‌టుడే: అల్లాపూర్ డివిజన్ సఫ్దర్‌నగర్‌లో భూగర్భ మ్యాన్‌హోల్ వ్యవస్థ ధ్వంసమైంది. వారం రోజులుగా కొనసాగుతున్న సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్యను 'ఈనాడు' జలమండలి ప్రాంతీయ మేనేజర్ విలియమ్స్ ప్రకాష్ దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన ఆయన మ్యాన్‌హోల్‌కు మంగళవారం మరమ్మతులు చేయించారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి: ఎమ్మెల్యే



గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలికి వినతిపత్రం అందిస్తున్న కృష్ణారావు, కార్పొరేటర్లు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో గతంలో మంజూరైన, తాజా అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కృష్ణారావు గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలిని కోరారు. మంగళవారం ఆయన కార్పొరేటర్లతో ఆమెను కలిసి పలు అంశాలను వివరించారు. వై జంక్షన్, జేఎన్‌టీయూ రోడ్డులో అండర్‌పాస్, వంతెన, వసంత్‌నగర్ నుంచి గోకుల్‌ప్లాట్స్ మీదుగా హైటెక్‌సిటీకి, మూసాపేట ఆంజనేయనగర్ నుంచి కైత్లాపూర్‌కు వంతెనలు నిర్మించాలని, ఫతేనగర్ వంతెన విస్తరణ, సనత్‌నగర్ వైపు అండర్‌పాస్ సత్వరమే పూర్తి చేయాలని, బాలానగర్‌లో పాదచారుల పైవంతెన నిర్మించాలని తదితర విషయాలతో వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, సతీశ్‌గౌడ్, సబిహాబేగం, నర్సింహయాదవ్, శిరీష, మల్లేశ్వరి, రోజాదేవి తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ ప్రధానికి ఎదురైన పరాభవాన్ని తెచ్చుకోవద్దు

బాలానగర్: ప్రజలు తిరగబడే పరిస్థితులు వస్తే.. బంగ్లాదేశ్ ప్రధానికి ఎదురైన పరాభవాన్ని చవిచూడాల్సి ఉంటుందని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం హస్మత్‌పేట బోయిని చెరువును సందర్శించారు. హరిజనబస్తీ మహిళలు ఎమ్మెల్యే కాళ్లమీద పడి తమ ఇళ్లు కాపాడాలని వేడుకున్నారు. అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కొందరు సామాజిక మాధ్యమాల్లో ఇళ్లు కూలుస్తారని చేస్తున్న ప్రచారం మానుకోకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. చెరువు ఆక్రమణలపై అందరికి తెలిసేలా అధికారులు లెక్కలు బహిర్గతం చేయాలన్నారు. కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, బాలానగర్ తహసీల్దారు శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఏఈ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పొంగుతోన్న వరద కాలువ



శ్రీసాయికాలనీలో..



రోడ్డుపై ప్రవాహం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి శ్రీసాయి కాలనీలో వరద కాలువ అస్తవ్యస్తంగా మారింది. ఈ కాలువలో ఇప్పటికే మురుగు కలుస్తుండడం.. వర్షపు నీటితో ఇది తోడవ్వడంతో జామైంది. పూడిక తీసేవారు లేక దాని నుంచి పలుచోట్ల ఉప్పొంగి బయటికి వస్తుంది. ఇప్పటికే భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం కొన్ని నెలల క్రితం రోడ్డు తవ్వకాలు జరగ్గా. పునరుద్ధరణ చేయకపోవడం.. తాజాగా మురుగు రోడ్డుపైకి వస్తుండడంతో రాకపోకలకు మరింత అంతరాయంగా మారింది. కొన్నిరోజుల క్రితం చిన్నగా మొదలైన ప్రవాహం.. తాజాగా ఉద్ధృతంగా మారి.. వరద రోడ్లను ముంచెత్తింది. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించి రోడ్డు నిర్మాణం కూడా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

తవ్వినచోట బారికేడ్ల ఏర్పాటు

స్పందనకు వందనం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో వసతిగృహం నిర్మాణం కోసం చేపట్టిన ప్రాంతం వద్ద ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. జేఎన్ ఆడిటోరియం సమీపంలో బాలికల వసతిగృహం నిర్మాణానికి ఇటీవల గుత్తేదారు తవ్వకాలు చేసి చుట్టూ జాగ్రత్తలు లేకుండా వదిలేశాడు. ఈ విషయమై 'ఈనాడు'లో కథనాన్ని ప్రచురించడంతో స్పందించిన అధికారులు సెల్లార్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటుచేయించారు. దీని పక్కనుంచి కాకుండా మరోవైపు బాలికలు రాకపోకలు సాగించేలా ఏర్పాట్లు చేసి సమస్యను నివారించారు.






బతుకమ్మలతో కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు



ఓల్డ్‌బోయిన్‌పల్లి కృష్ణవేణి స్కూల్‌లో..



నృత్యాలు చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు



సందడిగా బతుకమ్మ సంబరాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి గ్రామంలో రెండోరోజు మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా కొనసాగాయి. మహిళలు ఊరేగింపుగా వచ్చి బతుకమ్మలతో ఆడి.. పాడి సందడి చేశారు. రాత్రి వర్షం పడడంతో అంతరాయం ఏర్పడింది. దీంతో మహిళలు బతుకమ్మలను కార్లలో తీసుకెళ్లి రంగధాముని చెరువులో నిమజ్జనం చేశారు. కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఓల్డ్‌బోయిన్‌పల్లి కృష్ణవేణి స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో బుధవారం నుంచి బతుకమ్మ సంబరాలు ప్రారంభంకానున్నాయి.

మోస్తరు వర్షం.. రోడ్లు జలమయం

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో మంగళవారం రాత్రి ఓ మోస్తరు భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లు యథావిధిగా వర్షపు నీటితో నిండిపోయాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రశాంత్‌నగర్ డబుల్‌రోడ్డు, వై జంక్షన్ మెట్రోస్టేషన్ కింద, బాలానగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి సమతానగర్ తదితర ప్రాంతాల్లోని రోడ్లలో నీరు నిలిచింది.



సమతానగర్‌లో రోడ్డుపై నీరు



గోపాల్‌నగర్ రోడ్డులో వరదను మళ్లిస్తున్న సిబ్బంది

పౌష్టికాహారంతో ఆరోగ్యం సొంతం



మాట్లాడుతున్న వైద్యురాలు

బాలానగర్, న్యూస్‌టుడే: బాలానగర్ రాజుకాలనీ సామాజిక భవనంలో మంగళవారం పౌష్టికాహారంపై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీలు కృష్ణయ్య, రమేశ్ మాట్లాడుతూ.. ఆరోగ్య పరిరక్షణకు కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పౌష్టికాహారం లభించే ఆహారంపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 148కార్మికులను వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.5 భోజనం తినేదెలా?

టెంపుల్ బస్టాప్ స్టాల్ చుట్టూ అధ్వాన పరిసరాలు



టెంపుల్ బస్టాప్ వద్ద భోజనం స్టాల్

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద జీహెచ్‌ఎంసీ ఏర్పాటుచేసిన రూ.5 భోజనం స్టాల్ పరిసరాలు దుర్వాసనతోపాటు అధ్వానంగా మారాయి. అక్కడ రూ.5 భోజనం తినాలంటే జనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బస్టాప్ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పుడో కుంటుపడింది. ఆర్టీసీ, పలు రాజకీయ పార్టీల జెండాల దిమ్మెలు, పండగల కార్యక్రమాలు, సమావేశాలు, విజయోత్సవాలు.. ఇలా ప్రతి ఒక్కరూ బస్టాప్ ప్రాంగణాన్ని వాడుకుంటారు. వీళ్లెవరూ కూడా బస్టాప్ ప్రాంగణంలో గూడు కట్టుకున్న అధ్వాన పారిశుద్ధ్య నిర్వహణను పట్టించుకోరు. జీహెచ్‌ఎంసీ అధికారులైతే కన్నెత్తిచూడరనే విమర్శలున్నాయి.



ఎడమవైపు, కుడివైపు అపరిశుభ్రంగా పరిసరాలు

తగ్గిన జనం

రూ.5భోజనానికి గతంలో రద్దీ ఉండేది. క్రమంగా స్టాల్ పరిసరాల్లో బహిరంగ మూత్ర విసర్జన, రాత్రిళ్లు మందు కొట్టి సీసాలు చెల్లాచెదురుగా పడేయటం, చెత్తాచెదారం పేరుకోవడంతో గతంలో వచ్చిన జనం రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయమై పలువురు సామాజిక మాధ్యమాల్లో కూడా పోస్టులు పెట్టారు. రోజుకు 300 ప్లేట్లు భోజనం సిద్ధంగా ఉంటోంది. గతంలో గంటలో పూర్తయ్యే వడ్డన ఇప్పుడు కష్టంగా మారిందని సిబ్బంది చెబుతున్నారు. వడ్డించినంతసేపు దుర్వాసన భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్టాల్ పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటే భోజనం అవసరం ఉన్నవారికి బాసటగా ఉంటుంది.

దుర్వాసన వస్తోంది: కుమార్, ఫుడ్ డెలివరీ బాయ్

నేను బస్టాప్ ప్రాంతంలో ఆర్డర్ పడితే రూ.5 భోజనమే తింటాను. తిన్నప్పుడల్లా చుట్టూ తీవ్ర దుర్వాసన కొడుతోంది. పరిస్థితి మారితేనే మాలాంటోళ్లు కడుపు నిండా తినగలుగుతాం. భోజనం వాసన కంటే ఈ దుర్వాసనే ఎక్కువగా ఉంటోంది.

పుట్టిన రోజు వేడుకలకు భోజనం అందజేస్తాం: ఖుద్దూస్, ఏడుకొండలు, మూడోఫేజ్

పిల్లల పుట్టిన రోజు వేడుకలకు మేమే ఖర్చు ఇస్తాం. స్టాల్ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. పరిసరాలను శుభ్రంగా ఉంచి తినే వారి సంఖ్య పెంచేలా అధికారులు శ్రద్ధ వహించాలి.

కొండా సురేఖపై పోస్టులకు నిరసన



కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: మంత్రి కొండా సురేఖపై అభ్యంతరకర పోస్టులకు నిరసనగా మంగళవారం కేపీహెచ్‌బీలో మహిళ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చేశారు. టెంపుల్ బస్టాప్ వద్ద జరిగిన కార్యక్రమంలో భారాస నేతల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మహిళలపై దాడులు, అసభ్యపదజాలం, అభ్యంతరకర పోస్టులు పెడితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

సమస్యలపై వినతి

అల్లాపూర్: అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని మంగళవారం కలిశారు. డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్ ముస్లిం గ్రేవీయార్డ్‌లో అభివృద్ధి పనులతోపాటు, యూసుఫ్‌నగర్‌లోని హిందూ శ్మశానవాటికలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు.

వింతగా వీధిదీపాల నిర్వహణ



మూడోఫేజ్ పంచతత్వ పార్కు లేన్‌లో పగలు వెలుగుతున్న దీపం


కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: వీధిదీపాలు మొరాయిస్తున్నట్టు అందుతున్న ఫిర్యాదులకు కొత్త దీపాలు, మరమ్మతుల సామగ్రి లేదంటూ అధికారులు జవాబు ఇస్తున్నారు. ఇది ఇలా ఉంటే పట్టపగలే దీపాలు వెలుగుతూ భారీగా విద్యుత్తు వృథా అవుతుందని కాలనీలవాసులు మండిపడుతున్నారు. కేపీహెచ్‌బీ పరిధిలో పలుచోట్ల నిత్యం దీపాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు వెలుగుతుండటం పరిపాటిగా మారింది. ఇటీవల వీటి సంఖ్య పెరిగిందనే చెప్పుకోవాలి. వీధుల నుంచి మొదలుపెడితే పై వంతెనలపై దీపాల వెలుగులు మిట్ట మధ్యాహ్నం ప్రసరిస్తున్నాయి. టైమర్ల నిర్వహణ విచిత్రంగా ఉంది. టెక్నీషియన్లు వచ్చి ఒకచోట సమస్యను పరిష్కరించే లోపే మరో చోట సమస్య ఉత్పన్నమవుతోంది. నాలుగోఫేజ్‌లో పలుచోట్ల సోమవారం మరమ్మతులు నిర్వహించిన చోట దీపాలు వెలిగాయి. ఇదే ప్రాంతంలో తరచూ దీపాలు ఉదయం పూట వెలుగుతూనే ఉన్నాయి. వసంతనగర్‌లో దీపాలు వెలుగుతున్నట్టు కాలనీలవాసులు తరచూ ఫిర్యాదు చేస్తున్నారు.



అయిదో రోడ్డులో మధ్యాహ్న సమయంలో..

ప్రజావాణికి 381 అర్జీలు

సోమాజిగూడ: మహాత్మాజ్యోతిబా పులే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి 381 అర్జీలు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేకాధికారి దివ్య వినతిపత్రాలు స్వీకరించారు. గృహ నిర్మాణశాఖ- 72, ఎస్సీ సంక్షేమం-56, రెవెన్యూ-51, విద్యుత్తు-40, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి-28, మైనార్టీ సంక్షేమశాఖ-25, ప్రవాసీ ప్రజావాణికి 5, ఇతర శాఖలకు 94 అర్జీలు వచ్చాయి.



(c) eenadu

శేరిలింగంపల్లి

• శేరిలింగంపల్లి • పటాన్‌చెరు

పరిశుభ్రత పాటించాలి



పటాన్‌చెరులో స్వచ్ఛత ర్యాలీ

పటాన్‌చెరు అర్బన్, పటాన్‌చెరు: పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన ప్రాంగణంలో స్వచ్ఛభారత్ చేపట్టారు. ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పరిశుభ్రతను పాటించాలన్నారు. ● రుద్రారంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధికారులు ప్రాంగణాన్ని శుభ్రం చేశారు.

జిల్లా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ



రోగులతో మాట్లాడుతున్న రవీందర్‌నాయక్

మాదాపూర్: కొండాపూర్‌లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని మంగళవారం ప్రజా ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్‌నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, వారికి అందిస్తున్న సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైరల్ ఫీవర్ కారణంగా పెరుగుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వసతులు సద్వినియోగం చేసుకొని మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో అదనంగా కావాల్సిన వసతుల వివరాలను సూపరింటెండెంట్ డా.అనురాగినిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆర్ఎంఓ డా.చంద్రకృష్ణ పాల్గొన్నారు.

వ్యర్థాలతో కంపోస్ట్ తయారీకి ప్రాధాన్యం



చిట్కుల్‌లో డంపింగ్ యార్డు పరిశీలిస్తున్న కలెక్టర్ క్రాంతి

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పోగవుతున్న వ్యర్థాలతో వర్మీ కంపోస్ట్ తయారు చేసేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ మేరకు మంగళవారం పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామం గురుకుల పాఠశాలలో సోమవారం రాత్రి బస చేసిన తర్వాత మంగళవారం ఉదయం గ్రామంలో సందర్శించారు. ఎంపీఓ యాదగిరి, ఎంపీడీ హరిశంకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కవితతో కలిసి గ్రామంలో పర్యటించారు. డంపింగ్ యార్డ్‌లో వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకృతి వనంలో మొక్కల పెంపకాన్ని పరిశీలించారు.

రోడ్డు దాటాలంటే దడ

ఎఫ్ఓబీల ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం



బొటానికల్‌గార్డెన్ వద్ద భయంగా..

మాదాపూర్, న్యూస్‌టుడే: ఐటీ క్షేత్రంలోని పలు రద్దీ ప్రాంతాల్లో రోడ్డు దాటలేక పాదచారులు జంకుతున్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రోడ్లు దాటడం ప్రాణాంతకంగా మారింది. రోడ్డు దాటుతుండగా ప్రమాదాల బారిన పడుతున్న ఘటనలు తరుచూ వెలుగుచూస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు ఎక్కువగా ప్రమాదాల బారినపడుతున్నారు. సమస్య పరిష్కారానికి ఆయా ప్రాంతాల్లో పాదచారుల కోసం ఫుట్ఓవర్ బ్రిడ్జి(ఎఫ్ఓబీ)లు నిర్మించేందుకు ఎంతో కాలంగా ప్రతిపాదనలు చేసినా అవి ఆచరణకు నోచుకోలేదు. వివిధ కారణాలతో నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో ఇక్కట్లు తప్పడం లేదు.

ఎక్కడెక్కడ అవసరం..

● పర్యాటక ప్రాంతాల వద్ద ఎఫ్ఓబీ ఏర్పాటుకు ఎంతోకాలంగా డిమాండ్ ఉంది. ముఖ్యంగా కొత్తగూడలోని బొటానికల్‌గార్డెన్, మాదాపూర్‌లోని శిల్పారామం ఎదుట ఎఫ్ఓబీ లేక సందర్శకులు ఇబ్బందిపడుతున్నారు.

● కొండాపూర్‌లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులు దాటడం కష్టతరంగా మారింది. ఇక్కడ ఉన్న యూటర్న్‌ను ట్రాఫిక్ పోలీసులు మూసివేశారు. ఇక రోడ్డు మధ్యలో ఎత్తైన డివైడర్లు ఉండటంతో రోగులు వాటిని దాటేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది.

● హైటెక్‌సిటీ నుంచి జేఎన్టీయూ వెళ్లే స్పైనల్ రోడ్డులో సైతం పాదచారుల వంతెన నిర్మించాలని స్థానిక కాలనీవాసులు కోరుతున్నారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీ ఉండే ఈ రోడ్డు దాటలేక అవస్థలు పడుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరేం..?

కొత్తగూడలోని బొటానికల్‌గార్డెన్‌కు నిత్యం వందలాది మంది వాకింగ్‌కు వస్తుంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదాపు 2-3వేల వరకు సందర్శకులు వస్తుంటారు. వారాంతాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. గార్డెన్‌కు వచ్చే సందర్శకులు తమ వాహనాలను ప్రధాన గేటు ఎదురుగా రోడ్డు అవతలి వైపున్న పార్కింగ్ ప్రదేశంలో నిలిపాల్సి ఉంటుంది. అక్కడి నుంచి నడుచుకుంటూ ప్రధాన రోడ్డు దాటి గార్డెన్ లోపలికి వెళ్లాలి. విశాలంగా ఉండే ఈ రోడ్డులో వాహనాలు అతివేగంగా రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో సందర్శకులు రోడ్డు దాటే క్రమంలో వాహనాలు ఢీకొని గాయాలపాలవుతున్నారు.

● జీహెచ్ఎంసీ మూడేళ్ల క్రితం ఇక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 220కేవీ విద్యుత్ తీగలు ఉండటంతో అది కార్యరూపం దాల్చలేదు. వాకర్స్ విజ్ఞప్తి మేరకు మరోసారి నిర్మించేందుకు ఇటీవల అధికారులు పరిశీలించారు. ఆ తర్వాత ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు.

● శిల్పారామం వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. శిల్పారామం నుంచి బయటకు వచ్చే సందర్శకులు జూబ్లీహిల్స్ వైపు వెళ్లాలంటే కష్టతరంగా రోడ్డు దాటాల్సిన పరిస్థితి.


మరో చోట నిర్మించాం: జగదీశ్వర్, ఏఈ ఇంజినీరింగ్ విభాగం, శేరిలింగంపల్లి సర్కిల్

బొటానికల్‌గార్డెన్ వద్ద ప్రతిపాదించిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం రద్దైంది. అక్కడ అనువైన స్థలం లేకపోవడంతో ఖాజాగూడ కిమ్స్ ఆసుపత్రి వద్ద నిర్మాణ పనులు చేపట్టాం. త్వరలోనే దాన్ని ప్రారంభిస్తాం. మిగితా ప్రాంతాల్లో వంతెనల నిర్మాణం అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలు పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

ప్రజావాణికి 381 అర్జీలు

సోమాజిగూడ: మహాత్మా జ్యోతిబా పులే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి 381 అర్జీలు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేకాధికారి దివ్య వినతిపత్రాలు స్వీకరించారు. గృహ నిర్మాణ శాఖ- 72, ఎస్సీ సంక్షేమం-56, రెవెన్యూ-51, విద్యుత్తు-40, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి-28, మైనార్టీ సంక్షేమశాఖ-25, ప్రవాసీ ప్రజావాణికి 5, ఇతర శాఖలకు 94 అర్జీలు వచ్చాయి. ● గ్రామాల్లో సర్పంచులు చేసిన పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల సంఘాల ఐకాస విజ్ఞప్తి చేసింది.

జన్మదిన శుభాకాంక్షలు



శ్రీ K. సత్యనారాయణ గారు
Ex MLA, పటాన్‌చెరు

జనహృదయనేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రధాత, మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషులు శ్రీ K. సత్యనారాయణ గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ... మీ



ఎన్.గోకుల్ శ్రీధర్ యాదవ్
President,
BHEL Ancillary Industries Association

IN THE COURT OF THE HON'BLE IIND ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
I.A.No. 451 of 2022
IN
O.S.No. 710 of 2022

Between:
Sri N.Suresh Chandra and others. ...Petitioners/Plaintiffs
AND
Sri Palle Sitharamulu Goud and others. ...Respondents/Defendants

To,
Sri M.Amruth Reddy, S/o: Sri Satyanarayana Reddy, Aged:about 53 yrs., Occ:Business, R/o: Flat No.914, My Homes Residency, Hi-Tech City, Madhapur, Hyderabad. ...Respondent-2/Defendant No.2

Please take Notice that, the Plaintiffs filed the above I.A.No.451/2022 in OS.No.710/2022 not to Change the nature of the Petition Schedule Properties. As you are the Respondent - 2 / Defendant No.2 in the above Petitioner and the Notices could not be served on you, in spite of the best efforts, the Hon'ble Court ordered for substituted service by way of this publication. The matter is posted to 21/10/2024 for your appearance.

Therefore, you are directed to be present before the Hon'ble Court on 21/10/2024 at 10-30 A.M., before the above Hon'ble Court either in person or through an Advocate, failing which the matter will be decided exparte in accordance with law.

// By the Order of the Court //
A.V.SRAVAN KUMAR
T.SRINIVASA REDDY, Advocates
H.No.30-1592/1,Plot No.96, Chandragiri Colony, Opp: Krupa Complex, Safilguda, Neredmet, Secunderabad - 500 056.
Cell Nos: 9985742829, 9849747753.

వాలీబాల్‌లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

మియాపూర్: శేరిలింగంపల్లి మండల స్థాయిలో స్కూల్ జోన్ ఫెడరేషన్ నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో అండర్-14 విభాగంలో మదీనాగూడలోని త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలజట్టు ప్రథమ స్థానానికి ఎంపిక కావడంతో విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వీరేంద్రచౌదరి, సీఆర్ఓ సాయి నరసింహారావు, ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న, ఇంఛార్జి జగదీష్‌బాబు, నాగరాజు, పీఈటీ వేణు అభినందించారు.

బీరంగూడ ఆలయ హుండీ ఆదాయం రూ.9లక్షలు

పటాన్‌చెరు: అమీన్‌పూర్ పురపాలక పరిధి బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం హుండీ ఆదాయం లెక్కించారు. రూ.9.2లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ పాలకమండలి ఛైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. దేవాదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈవో శశిధర్ పర్యవేక్షించారు.

తాజ్‌కృష్ణలో వస్త్రాభరణాల ప్రదర్శన



ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న సుశీల తదితరులు

బంజారాహిల్స్: 'సూత్ర' ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ పేరిట బంజారాహిల్స్ తాజ్‌కృష్ణలో వస్త్రాభరణాల ప్రదర్శనను మంగళవారం సామాజికవేత్త సుశీల బొకాడియా ప్రారంభించారు. ప్రదర్శన గురువారం వరకు సాగనుంది.

12న దసరా వైభవంగా జరగడానికి సహకరించాలి

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాలను ఈనెల 12న నిర్వహించడానికి పెద్దలు నిర్ణయించారని కార్పొరేటర్ పుష్ప తెలిపారు. మంగళవారం రామచంద్రాపురంలో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. 9న సద్దుల బతుకమ్మ ఉత్సవం, 12 దసరా నిర్వహించాలని పెద్దలు తేదీలు ఖరారుచేశారని చెప్పారు. ఉత్సవాలు వైభవంగా జరగడానికి అంతా సహకరించాలని కోరారు.

ఉత్సాహంగా టీఐఈ ఉమెన్ రీజినల్ ఫైనల్స్



కార్యక్రమంలో ఔత్సాహిక వ్యాపారవేత్తలు, టీఐఈ ప్రతినిధులు

గచ్చిబౌలి: ది ఇండస్ ఆంత్రప్రెన్యూర్స్ (టీఐఈ) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీఐఈ ఉమెన్ రీజినల్ ఫైనల్స్ 2024 ఉత్సాహంగా సాగాయి. ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు తమ వ్యాపార ఆలోచనలను ప్రదర్శించేందుకు వేదిక కల్పిస్తూ టీఐఈ హైదరాబాద్ ఈ పోటీలు నిర్వహించింది. మొత్తం 142 మంది మహిళలు పోటీల్లో పాల్గొనగా 10 మందిని ఫైనల్స్‌కు ఎంపిక చేశారు. గచ్చిబౌలిలోని క్లబ్ బొటినికాలో నిర్వహించిన తుది పోటీల్లో పది మంది మహిళలు వినూత్నమైన వ్యాపార ఆలోచనలు ప్రదర్శించారు. డా.నీతిక అశ్విని మొదటి స్థానం దక్కించుకొని రూ.25వేల నగద, డా.నల్లూరి హిమబిందు రెండోస్థానంలో నిలిచి రూ.15వేలు, మూడోస్థానంలో డా.రమ్య రూ.10వేల నగదు పురస్కారం అందుకున్నారు. రాగ శైలజ ఎలివేటర్ పిచ్ అవార్డు పొందారు. టీహబ్ సీఈవో మహంకాళి శ్రీనివాస్, టీఐఈ హైదరాబాద్ వైస్ ఛైర్ మురళీ బుక్కపట్నం, టీఐఈ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీనివాస్ చందుపట్ల పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

వివేకానందనగర్‌కాలనీ: వివేకానందనగర్‌కాలనీ డివిజన్ భాగ్ అమీర్ జీవీ హైట్స్‌లో ఓపెన్ జిమ్‌ను మంగళవారం ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. సీఎస్ఆర్‌లో భాగంగా భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ రూ.15.35లక్షలతో జిమ్ ఏర్పాటు చేశారు. కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి, నార్నె శ్రీనివాసరావు, భాగ్యనగర్ గ్యాస్ మేనేజింగ్ డైరెక్టర్ రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు గాంధీ పరామర్శ



మాదాపూర్: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం మసీద్‌బండ సైబర్‌మిడోస్‌లోని నివాసంలో ఎమ్మెల్యే గాంధీ పరామర్శించారు. ఉత్తమ్ తండ్రి పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి గాంధీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

IN THE COURT OF THE HON'BLE IIND ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
I.A.No. 450 of 2022
IN
O.S.No. 710 of 2022

Between:
Sri N.Suresh Chandra and others. ...Petitioners/Plaintiffs
AND
Sri Palle Sitharamulu Goud and others. ...Respondents/Defendants

To,
Sri M.Amruth Reddy, S/o: Sri Satyanarayana Reddy, Aged:about 53 yrs., Occ:Business, R/o: Flat No.914, My Homes Residency, Hi-Tech City, Madhapur, Hyderabad. ...Respondent-2/Defendant No.2

Please take notice that, the Plaintiffs filed the above I.A.No.450/2022 in OS.No.710/2022 not to alienate the Petition Schedule Properties. As you are the Respondent-2 / Defendant No.2 in the above Petitioner and the Notices could not be served on you, in spite of the best efforts, the Hon'ble Court ordered for substituted service by way of this publication. The matter is posted to 21/10/2024 for your appearance.

Therefore, you are directed to be present before the Hon'ble Court on 21/10/2024 at 10-30 A.M., before the above Hon'ble Court either in person or through an Advocate, failing which the matter will be decided exparte in accordance with law.

// By the Order of the Court //
A.V.SRAVAN KUMAR
T.SRINIVASA REDDY, Advocates
H.No.30-1592/1,Plot No.96, Chandragiri Colony, Opp: Krupa Complex, Safilguda, Neredmet, Secunderabad - 500 056.
Cell Nos: 9985742829, 9849747753.

పాఠశాలల్లో సందడిగా బతుకమ్మ సంబరాలు





కొండాపూర్ సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో దసరా విశిష్టతను చాటుతూ నాటిక. బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు

మాదాపూర్, మియాపూర్, ఆల్విన్ కాలనీ: పాఠశాలల్లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో విచ్చేసి రంగురంగుల పువ్వులతో బతుకమ్మను సిద్ధం చేసి ఉపాధ్యాయులతో కలిసి ఆటపాటలతో సందడి చేశారు. దసరా విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు నాటిక ప్రదర్శించారు. పలువురు విద్యార్థినులు అమ్మవార్ల వేషధారణలో ఆకట్టుకున్నారు.



బతుకమ్మలతో ప్రేమ్‌నగర్ లిటిల్‌స్టార్ టాలెంట్ స్కూల్ విద్యార్థులు, సిబ్బంది



ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎస్ఎస్‌డీ గ్రామర్ స్కూల్‌లో

గర్భాశయం బయట గర్భం.. చికిత్స విజయవంతం

శేరిలింగంపల్లి: అధునాతన లాప్రోస్కోపిక్ సర్జరీతో అరుదైన సిజేరియన్ స్కార్ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. సంక్లిష్టమైన సిజేరియన్ స్కార్ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీతో ఇబ్బందిపడుతున్న 29 ఏళ్ల యువతికి గైనకాలజీ విభాగం చికిత్స అందించింది. రోగి 2 రోజుల క్రితం కడుపు నొప్పితో ఆస్పత్రికి వచ్చారు. ఆమెను పరీక్షించిన తర్వాత, గతంలో సిజేరియన్ సమయంలో చేసిన కోత దగ్గర ఎక్టోపిక్(గర్భాశయం బయట గర్భం) గర్భం పెరుగుతున్నట్లు తేలింది. ఇది అరుదైన, ప్రాణాంతక పరిస్థితి. గైనకాలజీ నిపుణురాలు జ్యోతి కంకణాల నేతృత్వంలో రోగికి లాపరోస్కోపిక్ స్కార్ ఎక్టోపిక్ ఎక్సిషన్, రిపేర్ చికిత్స చేశారు. విజయవంతంగా ఎక్టోపిక్ కణజాలాన్ని తొలగించినా, సమస్య పునరావృతం నిరంతర పర్యవేక్షణ అవసరమని వైద్యులు పేర్కొన్నారు. సీటీఎస్ఐ-దక్షిణాసియా సీఈఓ హరీష్ త్రివేది, సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆర్‌సిఓఓ డాక్టర్ ప్రభాకర్ వైద్య బృందం ఈ చికిత్స విధానం అసాధారణ నైపుణ్యమని అభినందించారు.

వాసిరెడ్డి స్వగృహఫుడ్స్
సంప్రదాయ పిండివంటల నిలయం
బీరంగూడ, అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ దగ్గర
అన్ని శుభకార్యములకు క్యాటరింగ్ చేయబడును
స్వచ్ఛమైన నేతితో తయారుచేసిన అన్నిరకములైన పిండివంటలు మా వద్ద లభించును.
NRI Packing with Reasonable Prices.
92462 13050
83748 75733
రుచికరమైన పచ్చళ్ళు, కారప్పొడులు లభించును

IN THE COURT OF THE HON'BLE IIND ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL
O.S.No. 710 of 2022

Between:
Sri N.Suresh Chandra and others. ...Plaintiffs
AND
Sri Palle Sitharamulu Goud and others. ...Defendants

To,
Sri M.Amruth Reddy, S/o: Sri Satyanarayana Reddy, Aged:about 53 yrs., Occ:Business, R/o: Flat No.914, My Homes Residency, Hi-Tech City, Madhapur, Hyderabad. ...Defendant No.2

Please take Notice that, the Plaintiffs filed the above OS.No.710/2022 for Declaration to Declaring the Plaintiffs as the Owners of the Suit Schedule Plots and Consequently declare the Sale Deeds are not binding on the Plaintiffs and also declared as Null and Void and for recovery of possession of the Suit Schedule Properties by demolishing the illegal fencing to the Plaintiffs. As you are the Defendant No.2 in the above suit and the summons could not be served on you, in spite of the best efforts, the Hon'ble Court ordered for substituted service by way of this publication. The matter is posted to 21/10/2024 for your appearance.

Therefore, you are directed to be present before the Hon'ble Court on 21/10/2024 at 10-30 A.M., before the above Hon'ble Court either in person or through an Advocate, failing which the matter will be decided exparte in accordance with law.

// By the Order of the Court //
A.V.SRAVAN KUMAR
T.SRINIVASA REDDY, Advocates
H.No.30-1592/1, Plot No.96, Chandragiri Colony, Opp: Krupa Complex, Safilguda, Neredmet, Secunderabad - 500 056.
Cell Nos: 9985742829, 9849747753.

వాహనం ఢీకొని విద్యార్థి దుర్మరణం

మేడ్చల్, న్యూస్‌టుడే: బొలేరో వాహనం ఢీకొని ఓ విద్యార్థి దుర్మరణం చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నగరంలోని హైటెక్‌సిటీ ప్రాంతానికి చెందిన జాజిబ్ ఇక్బాల్(25) మంగళవారం మధ్యాహ్నం తన ద్విచక్రవాహనంపై శామీర్‌పేట ఐపీఈ కళాశాలకు బయలుదేరాడు. దారిలో బాహ్యావలయ రహదారి సర్వీస్ రోడ్డు మునీరాబాద్ ప్రాంతంలో ఎదురుగా అతివేగంగా వచ్చిన వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

నీడనివ్వని బస్సు షెల్టర్



నానక్‌రాంగూడ ఐటీ క్షేత్రంలో బస్సు షెల్టర్ పూర్తిగా శిథిలమైంది. పైకప్పు నామరూపాలు లేకుండా పోయింది. అక్కడి విప్రో బస్టాపులో దశాబ్దం క్రితం షెల్టర్ ఏర్పాటు చేశారు. పాతబడిపోయి శిథిలమైంది. ఈ స్టాపు నుంచి గోపన్‌పల్లి, గౌలిదొడ్డి, వేవ్‌రాక్ వైపు నుంచి.. ఇటు రాయదుర్గం, మెహిదీపట్నంతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు నిలుపుతారు. ప్రయాణికులు వానలకు తడుస్తూ, ఎండకు ఇబ్బంది పడుతూ నిరీక్షిస్తున్నారు. దీనికి కూతవేటు దూరంలోనే టీజీఐఐసీ కార్యాలయం ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఐటీ ఉద్యోగులు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రాయదుర్గం

శ్రీ రాజరాజేశ్వరీ శక్తి పంచాయతన దేవాలయం
(అవధూత దత్తపీఠ పాలిత క్షేత్రం)
సిటిజన్ కాలనీ, ఇంద్రేశం, పటాన్‌చెరు మండలం,
సంగారెడ్డి జిల్లా 9493660011.
శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవములు
తేది: 03-10-2024 నుండి 12-10-2024 వరకు





అవధూత దత్త పీఠాధిపతి, జగద్గురు, పరమపూజ్య
శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ
మరియు ఉత్తరాధికారి పరమపూజ్య
శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ వారల
దివ్య అనుగ్రహ పూర్వక ఆదేశములతో దేవీ శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించుటకు నిర్ణయించడమైనది.
కావున భక్తులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని శ్రీ మాత కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.
❖ ప్రతి రోజు విశేష అలంకరణ, పూజా కార్యక్రమములు నిర్వహించబడును.
❖ తేది: 10-10-2024 గురువారం చండీహోమము జరుపబడును.
Sponsored by:
NEULAND LABS LTD. HYDERABAD

NOTICE
BEFORE THE ARBITRAL TRIBUNAL OF THE HON'BLE JUSTICE SRI. A.SANTOSH REDDY
Plot No.46, H.No.16-2-740/46, Opp: Vasu Apartments, Kalyan Nagar, Gaddiannaram, New Malakpet, Hyderabad-500060.
Arising from Arbitration Application No.118 of 2024 on the file of the Hon'ble High Court for the State of Telangana

Between:
J.RAJAMOULI ... Applicant
AND
M/s. SAHITI INFRATECVENTURES INDIA PVT LTD & another ...Respondents

To,
The Respondents:
1. M/s. SAHITI INFRATECVENTURES INDIA PVT LTD, A company incorporated under the Companies Act 2013, registered office at Plot 1222, 4th Floor, H.No.8-2-293/82/A/1222/F4, Road No. 36, Jubilee Hills, Hyderabad-500033.
2. BOODATI LAKSHMI NARAYANA, Son of Sri. B.Anjaneyulu, Managing Director, M/s. Sahiti Infratecventures India Pvt Ltd, R/o Flat No.507, Plot No. 77, in H.No. 1-98/9/17, Hara's Habitat, Jai Hind Layout, Madhapur, Hyderabad-500081.

Whereas the above arbitration proceedings are initiated by the above Applicant against the Respondents above, arising from Arbitration Application No. 118 of 2024 on the file of the Hon'ble High Court for the State of Telangana.

Therefore you, Respondents No. 1 & 2 above, are hereby informed that you may appear in person or through your Counsel duly instructed before the Arbitral Tribunal presided by Hon'ble Justice A. Santosh Reddy at Plot No.46, H.No.16-2-740/46, opp: Vasu Apartments, Kalyan Nagar, Gaddiannaram, New Malakpet, Hyderabad-500060 on 26th October 2024, by 11:00 AM to present your case.

If you fail to appear on the aforementioned day, the matter will be heard and decided in your absence.

By Order of the Arbitral Tribunal.
K.KRISHNA Advocate
Plot No.18, Nandagiri Hills, Jubilee Hills, Hyderabad-500033, Mobile: 9246508677
(Counsel for the Applicant)

యువతి హత్య కేసు దర్యాప్తు ముమ్మరం

మియాపూర్: మియాపూర్ ఠాణా పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీలో సోమవారం హత్యకు గురైన యువతి కేసులో విచారణ కొనసాగుతోంది. పట్టపగలే హత్య జరగడంతో కేసు విచారణను ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. మాదాపూర్ జోన్ డీసీపీ వినీత్ పర్యవేక్షణలో మియాపూర్ ఏసీపీ నరసింహారావు, సీఐ దుర్గారామ లింగ ప్రసాద్ ప్రత్యేక బృందాలతో విచారణ సాగిస్తున్నారు. హత్యకు గురైన ప్రాంతంలో సరైన సీసీటీవీ ఫుటేజ్ లభించకపోవడంతో పోలీసులు ఏర్పాటుచేసిన కెమెరాతోపాటు ప్రధాన రహదారిలో ఉన్న వాటిని పరిశీలించారు. మృతురాలి కుటుంబ సభ్యులతో సన్నిహితంగా ఉండే వారితోపాటు, వివిధ కోణాల్లో పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆమెతో కొంతకాలంగా స్నేహంగా ఉన్న ఓ యువకుడు ఈ హత్యకు ప్రధాన కారణంగా పోలీసులు ఇప్పటికే నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.

మేమున్నాం.. మీకు తోడుగా

శేరిలింగంపల్లి: 8008573411 మాదాపూర్: 8008573414
మియాపూర్- 7569067467 ఆల్విన్‌కాలనీ -9154945201
రాయదుర్గం - 9848990352,
పటాన్‌చెరు(రూ) - 8008573228
చందానగర్ - 8008555322

న్యూస్‌టుడే, పటాన్‌చెరు, చందానగర్, పటాన్‌చెరు అర్బన్, మియాపూర్

? పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామం పెద్దకంజర్ల వైపు వెళ్లే రోడ్డు పూర్తిగా మలుపు ఉంది. రెండువైపులా ఎవరు వస్తున్నారో తెలియడం లేదు. ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలి. – యాదయ్య, ఇంద్రేశం

✓ గుంతల వల్ల మలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. హెచ్చరిక బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాను. – సుభాష్, పంచాయతీ కార్యదర్శి ఇంద్రేశం

? చందానగర్ హుడాకాలనీలో వర్షాలకు సీసీ రోడ్డు దెబ్బతింది. మరమ్మతులు చేయాలి. – ప్రభాకర్‌రావు, సీనియర్ సిటిజన్

✓ వర్క్ఇన్‌స్పెక్టర్‌తో కలిసి పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – ప్రతాప్, ఏఈ ఇంజినీరింగ్ విభాగం జీహెచ్ఎంసీ

? పటాన్‌చెరు పట్టణంలో ప్రధానంగా ఉన్న ఎంజీరోడ్డు గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నాం. మరమ్మతులు చేయించాలి.–గోపాల్, పటాన్‌చెరు

✓ ప్రధాన రహదారి అయిన ఎంజీరోడ్డు కొత్తది నిర్మించేలా ప్రతిపాదనలు తయారుచేశాం. ఈలోపు మరమ్మతులు చేయిస్తాం. – సురేష్, ఉపకమిషనర్

? మియాపూర్ గురునాథం చెరువు సమీపంలో చికెన్ వ్యర్థాలు పడవేస్తున్నారు. దుర్వాసన వస్తుంది. –పూజారి శ్రీనివాస్, జేపీఎన్ నగర్

✓ వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –కనకరాజు, ఎస్సార్పీ, మియాపూర్

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: ? మియాపూర్ బీకే ఎంక్లేవ్ ప్రాంతంలో వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నాం. – శారద, మియాపూర్

✓ ఎలక్ట్రికల్ విభాగం అధికారులకు ఆదేశాలు ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటాం. – మోహన్ రెడ్డి, ఉప కమిషనర్, చందానగర్ సర్కిల్

ఉరేసుకొని కార్మికుడి ఆత్మహత్య

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పరిశ్రమలో కూలి పనిచేసుకునే కార్మికుడు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పటాన్‌చెరు ఎస్సై అభిమాన్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్‌కు చెందిన మానయ్య, అతని కుమారుడు ప్రకాష్(25), కోడలితో కలిసి ఇస్నాపూర్‌లో ఉంటూ పరిశ్రమల్లో కూలీ పనిచేసుకుంటున్నారు. మానయ్య మంగళవారం ఉదయం పని వెళ్లగా.. ప్రకాష్ ఉదయం తానుంటున్న ఇంట్లో పడక గది గొళ్లెం పెట్టుకుని ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ప్రకాశ్ భార్య చూసేసరికి వేలాడుతూ కన్పించడంతో పక్కవాళ్ల సహాయంతో తలుపు పగులగొట్టి అతని మృతదేహాన్ని కిందకు దింపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తండ్రి మానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన ఘటన పటాన్‌చెరు ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై అంబర్య తెలిపిన వివరాల ప్రకారం పటాన్‌చెరు మండలం ముత్తంగి బస్టాండులో గుర్తుతెలియని వ్యక్తి దాదాపు(28) ఉన్న వ్యక్తి చనిపోయి ఉన్నాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కుత్బుల్లాపూర్


చెక్కు అందజేస్తున్న వివేకానంద్

సీఎం సహాయ నిధితో భరోసా: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: నిరుపేదలకు సీఎం సహాయ నిధి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్, హెచ్‌ఏఎల్ కాలనీలకు చెందిన ఇద్దరు వ్యక్తులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయాన్ని స్థానిక నేతల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఒకరికి రూ. 50 వేలు, మరొకరికి 1.10 లక్షలను సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయించారు. చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

బాలికల వసతిగృహం తనిఖీ


నిర్వాహకులతో మాట్లాడుతున్న శారద

నిజాంపేట,న్యూస్‌టుడే: బాచుపల్లిలోని నారాయణ కళాశాలకు చెందిన బాలికల వసతిగృహాన్ని మంగళవారం రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద తనిఖీ చేశారు. సదుపాయాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిగా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేసినా నిర్వాహకులు పట్టించుకోవడంలేదని విద్యార్థినులు వాపోయారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ దసరా సెలవులు పూర్తయ్యేలోగా సమస్యలు పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.

నిజాంపేట ఏసీపీగా జ్యోత్స్న

నిజాంపేట, న్యూస్‌టుడే: నిజాంపేట నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం సహాయ సిటీ ప్లానర్ (ఏసీపీ)గా జ్యోత్స్న మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాసరావు మార్చి 18న అనిశాకు పట్టుబడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి సూపర్‌వైజర్ పర్యవేక్షణలో విభాగం కొనసాగుతుంది. దీన్ని గుర్తించిన పురపాలక శాఖ డైరెక్టర్ ప్రస్తుతం మహబూబ్‌నగర్ పురపాలికలో విధులు నిర్వహిస్తున్న జ్యోత్స్నకు నిజాంపేటకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆమె సోమ, మంగళ, బుధవారాల్లో నిజాంపేటలోనూ మిగతా రోజులు మహబూబ్‌నగర్‌లో విధులు నిర్వహించనున్నట్లు సమాచారం.

రక్తదాన శిబిరం నేడు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి రాజీవ్‌గృహకల్ప కాలనీలోని వార్డు కార్యాలయం వద్ద బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని భాగ్యలక్ష్మి ఫౌండేషన్, కూకట్‌పల్లిలోని శ్రీఅంజనీపుత్ర బ్లడ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.

తొలగింపులో జాప్యం.. దుర్వాసనతో సతమతం

నిమజ్జనం పూర్తయి 15 రోజులవుతున్నా పట్టించుకోని వైనం

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: వినాయక నిమజ్జన ప్రక్రియ ముగిసి 15 రోజులు కావస్తున్నా.. ఆయా చెరువుల్లో పూర్తిస్థాయిలో విగ్రహాల వ్యర్థాలను తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిమజ్జనం ముగిసిన వెంటనే వాటిని తొలగించి డంపింగ్ యార్డునకు తరలించాలి. కానీ గుత్తేదార్లు అరకొరగా వ్యర్థాలను విగ్రహాలను తొలగించి మమ అనిపించుకున్నారు. దీంతో ప్రమాదకర రసాయనాలతో తయారుచేసిన గణేశ్ విగ్రహాలు ఆయా చెరువుల్లోనే కరిగిపోతుండటంతో జలాశయాలు కలుషితమవుతున్నాయని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు తటాకాల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనాన్ని నియంత్రించేందుకు రెండు,మూడేళ్లుగా ప్రత్యేకంగా పోర్టబుల్, తాత్కాలిక కొలనులను అందుబాటులోకి తెచ్చిన విషయం విదితమే. వాటితోపాటు గతంలో నీటిపారుదల శాఖ అధికారులు జీడిమెట్ల ఎన్నాచెరువు, సూరారం లింగం చెరువు వద్ద సుమారు రూ.2.5 కోట్లతో నిర్మించిన రెండు కోనేర్లతోపాటు.. జలాశయాల్లో కూడా పీఓపీ విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిబంధనల ప్రకారం రోజువారీగా వాటిని చెరువుల్లో నుంచి తొలగించి జీడిమెట్లలోని సీ అండ్ డీ (కన్‌స్ట్రక్షన్ అండ్ డిమాలిషన్ వ్యర్థాల నిర్వహణ)ప్లాంటునకు తరలించాలి. కానీ నిమజ్జన సమయంలో అరకొరగా వ్యర్థాలను తొలగించిన గుత్తేదార్లు తర్వాత చేతులెత్తేయడంతో అవి కుళ్లిపోయి దుర్గంధం వెలువడుతోందని స్థానికులు వాపోయారు.

చెరువుల వద్ద ఏర్పాట్లకు నిధులు..

సూరారం లింగం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లకు రూ.10 లక్షలు.. గాజులరామారం పరికి చెరువుకు రూ. 3.50 లక్షలు.. జీడిమెట్ల ఎన్నా చెరువు వద్ద రూ.4.90 లక్షలు కేటాయించిన విషయం తెలిసిందే. అంచనా వ్యయంపై సుమారు 10 నుంచి 15 శాతం తక్కువతో టెండర్లు దక్కించుకున్న గుత్తేదార్లు అరకొరగా పనులు చేపట్టినట్లు ఆరోపణలున్నాయి. కేవలం విగ్రహాల వ్యర్థాలను తొలగించడానికే ఒక్కో చెరువునకు సుమారు రూ. 80 వేల నుంచి రూ.లక్ష వరకు కేటాయించినట్లు సమాచారం. నిమజ్జన ప్రక్రియ ముగిసి పదిహేను రోజులు కావస్తున్నా సంబంధిత గుత్తేదార్లు విగ్రహాల వ్యర్థాలను తొలగించడం లేదు. వ్యర్థాలతోపాటు పూలు, ఆకులు, చెత్త, చెదారాన్ని కూడా నిర్వాహకులు చెరువుల్లోనే పడేయడంతో అవి కుళ్లిపోయి దుర్వాసన వెలువడుతోంది.


సూరారం లింగం చెరువులో తేలిన వ్యర్థాలు

చర్యలు తీసుకుంటాం

– తిరుపతి, ఇన్‌ఛార్జి ఏఈ, సూరారం డివిజన్

నిమజ్జనం చేసిన జలాశయాల వద్ద కేవలం 11 రోజులు మాత్రమే క్రేన్ల ఏర్పాటునకు అనుమతిచ్చారు. ఆ తర్వాత నిమజ్జనం చేసి విగ్రహాల తొలగింపునకు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయి. అయినా పరిశీలించి సంబంధిత గుత్తేదారుతో వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.

'కుత్బుల్లాపూర్‌కు మెట్రో రైలు విస్తరించాలి'

బేగంపేట, న్యూస్‌టుడే: హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) ఫేజ్-2లో కుత్బుల్లాపూర్‌కు మెట్రో సేవలను విస్తరించాలని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆశాభావం వ్యక్తం చేశారు. బేగంపేటలోని హైదరాబాద్ మెట్రో రైల్ భవన్‌లో మంగళవారం మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నిత్యం ఎంతోమంది ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చుతూ దేశంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైల్ సంస్థగా నిలిచిన హెచ్ఎంఆర్‌ను విస్తరించాలని భావిస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. భాగ్యనగరానికి ఉత్తర దిక్కున అతివేగంగా అభివృద్ధి చెందుతున్న కుత్బుల్లాపూర్ ప్రాంతం నుంచి లక్షలాది ఉద్యోగులు నగరంలోని వివిధ ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని పేర్కొన్నారు.













రహదారి అధ్వానం.. ప్రయాణం ప్రమాదకరం



గాజులరామారం గ్రామం నుంచి లాల్‌సాబ్‌గూడ వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు తారు ధ్వంసమైంది. లాల్‌సాబ్‌గూడ, వోక్షిత్ హిల్‌వ్యూకాలనీ, వీనస్ ఎన్‌క్లేవ్ కాలనీ, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, ప్రాణవాయుపార్కు తదితర ప్రాంతాలకు స్థానికులు రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళల్లో గుంతల్లో అదుపుతప్పి పడిపోయే ప్రమాదముంది.

–న్యూస్‌టుడే, షాపూర్‌నగర్

శాకాహార జీవనశైలిపై అవగాహన


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

దుండిగల్, న్యూస్‌టుడే: ప్రపంచ శాకాహార దినోత్సవం సందర్భంగా బౌరంపేటలోని ఓక్రిజ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం యునైటెడ్ వెజిటేరియన్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు శాకాహార జీవనశైలిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రోటీన్, ఐరన్, బి12 వంటి పోషకాలను తగినంతగా తీసుకోవాలని సూచించారు. సమతుల్య శాకాహారం గురించి వివరించారు.

నిమజ్జనానికి బతుకమ్మ ఘాట్‌లు సిద్ధం



షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: బతుకమ్మ ఉత్సవాలకు బతుకమ్మఘాట్‌లు సిద్ధమయ్యాయి. గాజులరామారం, జగద్గిరిగుట్ట, సూరారం ప్రాంతాల్లోని బతుకమ్మ ఘాట్‌లను చదును చేశారు. జగద్గిరిగుట్ట పరిధిలోని రింగ్‌బస్తీ, రాజీవ్‌గృహకల్ప, సోమయ్యనగర్, భూదేవిహిల్స్‌లోని బతుకమ్మ కుంటలకు మరమ్మతులు చేశారు. గాజులరామారం పరిధి బతుకమ్మబండలోని చింతల్‌చెరువు వద్ద బతుకమ్మఘాట్‌ను మట్టితో చదును చేశారు. నిమజ్జనానికి అనువుగా తయారుచేశారు.

కాలనీ అభివృద్ధికి కృషి


కె.ఎం. ప్రతాప్‌తో కమిటీ నేతలు

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు కె.ఎం.ప్రతాప్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధి భాగ్యలక్ష్మి కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా సాగర్‌రెడ్డి మూడోసారి ఎన్నికయ్యారు. కాలనీలోని షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ నేతలు కె.ఎం.ప్రతాప్‌ను సీపీఆర్ కాలనీలోని నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సాగర్‌రెడ్డి, యాదగిరి, నందం తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి మెట్రో డీలక్స్‌లు



జీడిమెట్ల: రెండు మెట్రో డీలక్స్ బస్ సర్వీసులు అందుబాటులోకి వచ్చినట్లు జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు సర్వీస్‌లు బుధవారం నుంచి ప్రయాణికులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అపురూప కాలనీ నుంచి మెహిదీపట్నం, గండిమైసమ్మ, సీబీఎస్ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తాయని పేర్కొన్నారు.

రైతు హామీల సాధన దీక్షకు నేతలు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: ఇందిరాపార్కు వద్ద భాజపా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రైతు హామీల సాధన దీక్షకు కుత్బుల్లాపూర్ నుంచి భాజపా కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డిల నాయకత్వంలో కార్యకర్తలు దీక్షలో కూర్చున మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు సంఘీభావం తెలిపారు. నాయకులు చక్రధర్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, రాజు, మురళి, జగదీష్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 381 అర్జీలు

సోమాజిగూడ, న్యూస్‌టుడే: మహాత్మాజ్యోతిబా పులే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 381 అర్జీలు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేకాధికారి దివ్య బాధితులతో మాట్లాడి వినతిపత్రాలు స్వీకరించారు. గృహ నిర్మాణ శాఖ- 72, ఎస్సీ సంక్షేమం - 56, రెవెన్యూ - 51, విద్యుత్తు - 40, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి - 28, మైనార్టీ సంక్షేమ శాఖ - 25, ప్రవాసీ ప్రజావాణికి 5, ఇతర శాఖలకు 94 అర్జీలు వచ్చాయి. ● గ్రామాల్లో సర్పంచులు చేసిన పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల సంఘాల ఐకాస విజ్ఞప్తిచేసింది. సంఘం అధ్యక్షుడు ఎస్.యాదయ్యగౌడ్ నేతృత్వంలోని సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. ● రాష్ట్రంలో పొరుగు సేవల కింద పనిచేస్తున్న ఉద్యోగులకు మధ్యవర్తులుగా ఉన్న ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, వేతనాలు నేరుగా చెల్లించాలని తెలంగాణ పొరుగుసేవల ఉద్యోగుల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సమస్యలు అధికారులకు వివరించారు.

బతుకమ్మను పేర్చి.. సందడి చేసి

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: రంగారెడ్డినగర్ డివిజన్ నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం బతుకమ్మ సంబరాలు అలరించాయి. రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కె.ఎం.ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

దుండిగల్: దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆడి, పాడారు. కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి మమత, డైరెక్టర్ శ్రేయారెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● బహదూర్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ నాగేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

షాపూర్‌నగర్: గాజులరామారం డివిజన్ పరిధి సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లోని ఫాదర్స్ మోడల్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సందడి చేశారు.

షాపూర్‌నగర్: గాజులరామారం డివిజన్ ద్వారకానగర్‌లోని ఫాదర్స్‌మోడల్ స్కూల్, చిత్తారమ్మదేవినగర్‌లోని ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఫాదర్స్ మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ నిరంజని, ఉపాధ్యాయినులు, ఎస్పీఆర్ గ్లోబల్‌స్కూల్ ఛైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.


రంగారెడ్డినగర్ డివిజన్ నందానగర్‌లో..


దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో..


కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


పెయింటింగ్‌తో విద్యార్థినులు


సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని ఫాదర్స్ మోడల్ స్కూల్‌లో..


జీడిమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో..


కొంపల్లి సెయింట్ అంథోనీస్ హైస్కూల్‌లో..


కొంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..


పేట్‌బషీరాబాద్ నారాయణ హైస్కూల్‌లో..


విమానపురి కాలనీ డీప్ రూట్ స్కూల్‌లో..


ద్వారకానగర్‌లో బతుకమ్మలతో చిన్నారులు


ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో..

సందడిగా డిగ్రీ కళాశాలలో స్వాగతోత్సవం


కార్యక్రమంలో ఏసీపీ హనుమంతరావు, గాయని ఉష

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని క్యాపిటల్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని హెచ్ఏఎల్ కాలనీలోని న్యూసిటీ ఫంక్షన్ హాలులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. క్యాపిటల్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ముఖ్య అతిథులు బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, ప్రముఖ గాయని ఉష మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ముందుకు పోవాలంటే తెలివితేటలు, నైపుణ్యాలతోపాటు దేహ దారుడ్యం పెంపొందించుకోవాలని సూచించారు. మంచి ఉద్యోగాలు సాధించి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. గాయని ఉష తన పాటలతో విద్యార్థులను అలరించారు. అనంతరం విద్యార్థినులు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. డి.. వి.వి. సత్యనారాయణ, కళాశాల ఛైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్ హేమలత పాల్గొన్నారు.







సత్యనారాయణతో పూర్వ ఈఓ శ్రీనివాసరాజు, దేవస్థాన అర్చక సిబ్బంది

హనుమాన్ దేవస్థానం ఈఓ బాధ్యతల స్వీకరణ

సనత్‌నగర్, న్యూస్‌టుడే: ప్రసిద్ధి చెందిన ఏడు గుళ్ల సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానానికి కార్యనిర్వహణ అధికారిగా జి.సత్యనారాయణ మంగళవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ దేవస్థానానికి ఈఓగా పనిచేసిన ఇ.శ్రీనివాసరాజు పదవీ విమరణ పొందడంతో సికింద్రాబాద్ విఠలేశ్వర ఆలయం ఈఓగా ఉన్న సత్యనారాయణకు ఇక్కడికి బదిలీ చేస్తు దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

సికింద్రాబాద్

• సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

పెండింగ్ పనులు పూర్తి చేయాలని వినతి

బేగంపేట: బేగంపేట డివిజన్‌లో పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ టి.మహేశ్వరి మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. డివిజన్‌లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, సీవరేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. గతంలో నిధులు కేటాయింపు జరిగినప్పటికీ నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సీనియర్ భారాస నాయకులు శ్రీహరి ఉన్నారు.



ఆమ్రపాలికి వినతిపత్రం ఇస్తున్న మహేశ్వరి

సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: నగరంలో ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్యను పెంచాలని, రెగ్యులర్‌గా నడిపి సమయపాలన పాటించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను విన్నవిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలు, ప్రయాణికుల నుంచి సంతకాలను సేకరించారు. సికింద్రాబాద్, సీతాఫల్ మండి రైల్వే స్టేషన్లలో కరపత్రాలు పంచారు. సీపీఎం కార్యదర్శి ఎం.అజయ్ బాబు నాయకులు మల్లేశ్, నరసింహ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు విరాళం

సికింద్రాబాద్: బన్సీలాల్ పేట డివిజన్ భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు మంగళవారం ఎన్టీపీసీ సంస్థ 4 బీరువాలు, టేబుల్లు, 15 కుర్చీలతో పాటు విద్యార్థులకు బూట్లు అందజేశారు. ఎన్టీపీసీ జనరల్ మేనేజర్ సూర్యనారాయణ పన్నీ, సీనియర్ మేనేజర్లు గౌతమ్ సింగ్ బాటి, ప్రియాంక, జేసీఐ పూర్వ అధ్యక్షులు గోపికృష్ణ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని స్వరూప, పూర్వ ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలకు ఎన్టీపీసీ సంస్థ అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉట్టిపడే ఆధ్యాత్మికం.. శరన్నవరాత్రోత్సవ శోభితం



విద్యుద్దీపాలతో దేవస్థానం

విశిష్టతగా సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం

సనత్‌నగర్, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రోత్సవాలు సమీపించాయంటే ఆ దేవస్థాన ప్రాంగణంలో సందడి నెలకొంటుంది. పేరుకు ఏడుగుళ్ల దేవస్థానంగా ప్రసిద్ధికెక్కినప్పటికీ మొత్తం 16 ఆలయాలు, సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం ఉంటుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఎప్పుడూ ముందుంటుంది. పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఈ దేవస్థానం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. సుమారు 14 ఎకరాల స్థలంలో ఏర్పడిన హనుమాన్ ఆలయం అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. క్రమంగా ఆలయ ప్రాంగణంలో కనకదుర్గా, గ్రామదేవత, మల్లికార్జున, సంతోషి మాత, వినాయక, వేంకటేశ్వర, అయ్యప్ప సన్నిధానం, సరస్వతి, సాయిబాబా, దత్తాత్రేయ మందిరం, శ్రీకృష్ణ, నవగ్రహ, నాగదేవత, కబీర్ ధ్యానమందిరం, శ్రీరామ ఆలయాలను నిర్మించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షలతో పాటు యేడాది పొడవునా ఉత్సవాలను నిర్వహిస్తుంటారు.

దసరా ఉత్సవాలు ప్రత్యేకం

హనుమాన్ దేవస్థానంలో దసరా ఉత్సవాలను ప్రత్యేకంగా నిర్వహిస్తుంటారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆవరణలోని కనకదుర్గా ఆలయంలో అమ్మవారికి విశేష అలంకరణలు చేస్తారు. ప్రతీ రోజు చండీ హోమాలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపుతారు. విజయదశమి రోజున ఇక్కడి రామలీల మైదనంలో నిర్వహించే 45 అడుగుల ఎత్తైన రావణ దహన కార్యక్రమాన్ని లక్షమందికి పైగా భక్తులు వీక్షిస్తుంటారు. 10న జరిగే శమీపూజ, సామ్రాజ్య పట్టాభిషేకం తదితర కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశామని దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి.సత్యనారాయణ తెలిపారు.



కనకదుర్గ అమ్మవారు

సామాజిక కార్యక్రమాల వేదికగా..

దేవస్థానం ప్రాంగణంలో వేలాదిగా పావురాలు నివాసం ఏర్పాటు చేసుకున్నాయి. వీటికి మేత, మంచినీరు అందించడం కోసం ప్రత్యేంగా పావురాల వేదికను నిర్మించి, నీటి వసతిని కల్పించారు. గోశాలలో 60కి పైగా గోవులను సంరక్షిస్తుంటారు. భక్తులు అందజేసే మేతతో పాటు దేవాదాయశాఖ గో సంరక్షణ కోసం నిధులను ఖర్చు చేస్తోంది. హనుమాన్ దేవస్థానం ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తారు. జల సంరక్షణ, హరితహారం కార్యక్రమాల్లో దేవస్థానం సిబ్బంది ఉత్సాహంగా పాల్గొంటుంటారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

సికింద్రాబాద్:	8008573368
కంటోన్మెంట్:	8008573361
సనత్‌నగర్:	8008573356

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే:

? బల్కంపేట బీజేఆర్‌నగర్ బస్తీలో దోమల బెడద తీవ్రంగా ఉంది.
– రామేశ్వరం రమేష్, బీజేఆర్‌నగర్, బల్కంపేట

✓ ఫాగింగ్ చేయిస్తాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.
– భాస్కర్, ఎంటమాలజీ విభాగం ఏఈ

ఆకట్టుకున్న 'ఫ్రెషర్స్ డే'

సనత్‌నగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ వేషధారణ, ఫ్యాషన్ షో తదితర కార్యక్రమాలతో ఫ్రెషర్స్ డే వేడుకలు అలరించాయి. సనత్‌నగర్‌లోని హిందూ మహిళా కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అదిరే దుస్తులతో క్యాట్‌వాక్, నృత్య రూపకాలతో అబ్బురపరిచారు. హిందూ విద్యా సంస్థల ఛైర్మన్ బూర్గుల శ్యామ్‌సుందర్, కార్యదర్శి డా. హెచ్.ఎన్.త్రిపాఠి, ప్రిన్సిపాళ్లు వై.ఎల్.వి.ఎన్.శర్మ, డా.రీమా సర్కారి శ్రీవాత్సవ, రాధిక తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం

సంజీవరెడ్డినగర్: తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానంలో 3 నుంచి నిర్వహించే దేవీ దసరా శరన్నవరాత్రోత్సవాలకు దేవస్థానం ఈఓ బి.కృష్ణ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనను మంగళవారం కలిసి ఉత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించినట్లు ఈఓ తెలిపారు. సూపరింటెండెంట్ హైమావతి, ముఖ్య అర్చకులు అనిల్‌కుమార్, వేదపండితులు పాల్గొన్నారు.



సంజీవరెడ్డినగర్: శరన్నవరాత్రోత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి డా.కోట నీలిమను దేవస్థానం సూపరింటెండెంట్ హైమావతి ఆహ్వానపత్రిక అందజేశారు.

ఉత్సాహంగా మారథాన్ రన్

కార్ఖానా, న్యూస్‌టుడే: కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మారథాన్ రన్ నిర్వహించారు. ఇందులో బోర్డు సీఈవో మధుకర్ నాయక్‌తో పాటు డిప్యూటీ సీఈవో పల్లవి ఇతర అధికారులు, పలువురు మాజీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 7గంటలకు మడ్‌ఫోర్డ్ దోబీఘాట్ మైదానం నుంచి ప్రారంభమైన పరుగు బాంటియా చౌరస్తా, మడ్‌ఫోర్డ్ విద్యుత్ కార్యాలయం, మీదుగా కంటోన్మెంట్ వర్క్‌షాప్ వరకు కొనసాగింది. అర్జున అవార్డు గ్రహీత అనూప్, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మన్ జంపన ప్రతాప్, మాజీ సభ్యుడు పాండుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి

బౌద్ధనగర్, న్యూస్‌టుడే: డివిజన్‌లో లోప్రెషర్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ కంది శైలజ జలమండలి జీఎం వినోద్‌ను కోరారు. మంగళవారం ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. తరచు పవర్ బోర్లలో కలుషిత జలాలు వస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



లాలాపేట, న్యూస్‌టుడే: తార్నాకలోని మర్రి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. నగరంలోని పలు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధ్యక్షురాలు గురజాడ శోభ పెరిని దేవి, వాయిస్ ఆఫ్ సీనియర్ సిటిజన్ చీఫ్ ఎడిటర్ భూమారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ జాతీయ అధ్యక్షుడు రాఘవరావు, హెల్ప్ ఏజ్ ఇండియా స్టేట్ హెడ్ రాజా మొహమ్మద్ హాజరై మాట్లాడారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం హెల్ప్ ఏజ్ ఇండియా చేస్తున్న కృషిని కొనియాడారు. సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాలతో హైడ్రా న్యాయ కమిటీ వేయాలి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: ప్రజా సంఘాలతో హైడ్రా న్యాయ కమిటీ వేయాలని, ఇళ్లు కోల్పోయిన పేదలకు న్యాయం చేయాలని తెలంగాణ కామన్‌మెన్ ఫోరం సంస్థ అధ్యక్షుడు చంద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ నందికంటి సాయికుమార్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. మంగళవారం సికింద్రాబాద్ బుద్ధభవన్‌లోని కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో నిర్మించిన ఇండ్ల కూల్చివేతలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, హైడ్రాపై అనేక దుష్ప్రచారులు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. బిల్డర్లు, అనుమతులు ఇచ్చిన జీహెచ్ఎంసీ అధికారులను బాధ్యులను చేస్తూ, పేద ప్రజలకు నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.



రంగనాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కామన్‌మెన్ ఫోరం సంస్థ ప్రతినిధులు

ప్రజాపాలన పేరుతో హైడ్రామా

లాలాపేట, న్యూస్‌టుడే: కేటీఆర్ కారుపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని భారాస విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు అన్నారు. ఓయూలో మంగళవారం మాట్లాడుతూ.. గాంధీ పార్టీ అని గాడ్సే పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలవక తప్పదని విమర్శించారు. భారాస ప్రభుత్వంలో సామాన్యుల నుండి సంపన్నుల వరకు హైదరాబాద్‌లో సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల కుటుంబాలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు.

భాజపా సభ్యత్వ నమోదు

బౌద్ధనగర్: డివిజన్ పరిధిలోని న్యూఅశోక్ నగర్, పార్శీగుట్ట ప్రాంతాలలో మంగళవారం భాజపా మహిళా మోర్చా నాయకురాలు అమరావతి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి ప్రసాద్ గౌడ్ హాజరయ్యారు. దేశ సమగ్ర అభివృద్ధి మోదీతోనే సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నగర్ బస్తీ కమిటీ అధ్యక్షుడు ఓములు, డివిజన్ భాజపా అధ్యక్షుడు హనుమంతు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: తలసాని

సనత్‌నగర్, న్యూస్‌టుడే: సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జెక్‌కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగ విశిష్టత పెరిగిందని తలసాని వివరించారు. తాను అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభ అనంతరెడ్డి, ఎస్.అన్నపూర్ణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

మారేడుపల్లి, న్యూస్‌టుడే: ఈస్ట్ మారేడుపల్లి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు సందడిగా జరిగాయి. విద్యార్థినీలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వినోద్ అధ్యాపకురాలు విష్ణు ప్రియ పాల్గొన్నారు.

లాలాపేట, న్యూస్‌టుడే: లాలాపేటలోని ప్రభుత్వ బాలికల పాఠశాల (మార్కెట్ స్కూల్)లో మంగళవారం విద్యార్థినీలు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ సందడి నెలకొంది. ప్రధానోపాధ్యాయురాలు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌కు మెట్రో రైలు విస్తరించాలి: ఎమ్మెల్యే

బేగంపేట, న్యూస్‌టుడే: హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) ఫేజ్-2లో కుత్బుల్లాపూర్‌కు మెట్రో సేవలను విస్తరించాలని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆశాభావం వ్యక్తం చేశారు. బేగంపేటలోని హైదరాబాద్ మెట్రో రైల్ భవన్‌లో మంగళవారం మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నిత్యం ఎంతో మంది ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చుతూ దేశంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైల్ సంస్థగా నిలిచిన హెచ్‌ఎంఆర్‌ఎల్ విస్తరించాలని భావిస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. భాగ్యనగరానికి ఉత్తర దిక్కున అతివేగంగా అభివృద్ధి చెందుతున్న కుత్బుల్లాపూర్ ప్రాంతం నుంచి లక్షలాది ఉద్యోగులు నగరంలోని వివిధ ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని పేర్కొన్నారు.



మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కె. పి. వివేకానంద్

భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న భారతీయ మహోత్సవాలు

బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో సందడి

బొల్లారం, న్యూస్‌టుడే: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవాల సందడి నెలకొంది. మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మిజోరాం, మేఘాలయ, అస్సాం, త్రిపుర, నాగాలాండ్, సిక్కిం రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన శైలి దక్షిణాది ప్రాంతాలకు తెలియాలన్న లక్ష్యంతో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, సాంస్కృతిక శాఖ ఈ మహోత్సవాలను నిర్వహిస్తోంది. ఇప్పటికే నగరంలో 50 విద్యాసంస్థలకు చెందిన 10వేల మంది విద్యార్థులు, మూడు వేల మంది సాధారణ పౌరులు ప్రదర్శనను తిలకించారు. ఉదయం ఆయా రాష్ట్రాల సంప్రదాయలకు అద్దం పట్టే స్టాల్స్‌తో ప్రదర్శనలు చేస్తున్నారు. సాయంత్రం జానపద, శాస్త్రీయ నృత్యాలతో ఆకట్టుకుంటున్నారు. నాగగిరిజన నృత్యం, మిజోరాంకు చెందిన చెరావ్, బాంబు నృత్యం, హంబిల్ పండుగ, వెదురుతో చేసిన త్రిపుర గొడుగులు, కేర్‌బాయ్ నృత్యం, నాగాలాండ్ గిరిజన తెగల జీవన విధానం, ఆహార పద్ధతులు సందర్శకులను కనువిందు చేస్తున్నాయి.



నాగాలాండ్ గిరిజన నృత్యం

జెక్‌కాలనీ ఉత్సవ కమిటీ కార్యవర్గం

సనత్‌నగర్: సనత్‌నగర్‌లోని జెక్‌కాలనీలో బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ కోసం నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ ప్రధాన కార్యదర్శి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా చింతిరెడ్డి ప్రభ, ఉపాధ్యక్షులు కె.వి.రమణమ్మ, లంకా హైమావతి, పూర్మాని భాగ్యలత, హరిత తదితరులను నియమించారు. సంయుక్త కార్యదర్శులుగా కె.వాణి, మాధవి, జ్యోతి, సుధ, రాజ్యలక్ష్మి, సంధ్య నియమితులయ్యారు.

జేఎల్ పోస్టింగ్‌లు వెంటనే ఇవ్వాలని డిమాండ్

లాలాపేట: జూనియర్ లెక్చరర్ తుది జాబితా ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని జేఎల్ అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మంగళవారం వారు మాట్లాడుతూ... ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసినా పోస్టింగ్‌లు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పోస్టింగ్ ఇచ్చి ఇంటర్ విద్యను గాడిలో పెట్టాలని కోరారు.

దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం



కరపత్రాన్ని చూపుతున్న ఈఓ జి.మనోహర్‌రెడ్డి, ఎస్.కామేశ్వర్

బన్సీలాల్‌పేట్ రాణిగంజ్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ శ్రీఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో 3న ప్రారంభం కానున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ జి.మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ అనువంశిక ధర్మకర్త కుటుంబ సభ్యుడు సురిటి కామేశ్వర్‌తో కలిసి మహోత్సవ వేడుకల వివరాలను వెల్లడించారు. తొమ్మిదిరోజుల పాటు అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: నవరాత్రోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానం ఈఓ బి.కృష్ణ చెప్పారు. ఉత్సవాలకు సంబంధించిన కరపత్రికను మంగళవారం ఛైర్మన్ కె.సాయిబాబా గౌడ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే విద్యుత్ దీపాలతో దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు.

సందడిగా పోషకాల అవగాహన ప్రదర్శన

బౌద్ధనగర్, న్యూస్‌టుడే: డివిజనలోని భారతి విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు పోషకాల అవగాహన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ సాయిలక్ష్మి, కరస్పాండెంట్ చంద్రమౌళి ప్రారంభించారు. పోషకాలలో వచ్చే సమస్యలను విద్యార్థులకు తెలియజేయాలన్న సంకల్పంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిన్ననాటి నుంచే పిల్లలకు సమతుల ఆహారం అందించాలన్నారు.



అవినీతి మరకలు లేనివారిని వీసీలుగా నియమించాలి

లాలాపేట: సమర్థులైన, అవినీతి మరకలు లేని వారిని వర్సిటీలకు వీసీలుగా నియమించాలని ఉన్నత విద్యా ముఖ్య కార్యదర్శి బుర్ర వేంకటేశంను బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్, బహుజన విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. మంగళవారం ఆయనను కలిశారు. విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ నాణ్యమైన ఉన్నత విద్యను అందించేవారు ఉండాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బహుజన విద్యార్థి సంఘాల జేఏసీ ఛైర్మన్ సంజయ్, బీఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు అంబేడ్కర్, నాయకులు పాల్గొన్నారు.



చెత్త తొలగించండి సారూ..



కంటోన్మెంట్ రెండోవార్డులోని కృష్ణానగర్ బస్తీలో గత కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయింది. దీంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కార్ఖానా

వేలాడుతున్న కేబుళ్లు.. ప్రమాదానికి సంకేతాలు



పలు విద్యుత్ నియంత్రికల వద్ద విద్యుత్ కేబుళ్లు ప్రమాదకరంగా వేలాడుతూ ఉన్నాయి. వీటిని బహిరంగంగా వదిలేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సార్‌నగర్ యస్సార్టీ కాలనీలోని ఓ పాఠశాల ముందు ఉన్న విద్యుత్ నియంత్రిక వద్ద ఇలా కేబుళ్లు వేలాడుతూ ఉన్నాయి.

– న్యూస్‌టుడే, సంజీవరెడ్డినగర్

అపూర్వ కలయిక.. ఆత్మీయ వేడుక

అమీర్‌పేట, న్యూస్‌టుడే: అమీర్‌పేట ధరం కరం రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆత్మీయ పలకరింపులతో పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు కలిసి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.



మెస్సీ రొనాల్డ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

కర్నూలు క్రీడలు (వి.క్యాంపు), న్యూస్‌టుడే: ఫుట్‌బాల్ క్రీడాకారులు దిగ్గజ మెస్సీ రొనాల్డ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి టీజీ భరత్ సూచించారు. నగరంలోని రిడ్జ్ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న సీబీఎస్ఈ క్లస్టర్-7 ఫుట్‌బాల్ క్వార్టర్ ఫైనల్స్ పోటీలను మంత్రి మంగళవారం ప్రారంభించారు. పోటీలకు రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకుడు జి.పుల్లయ్య అధ్యక్షత వహించారు.

విజయం సాధించిన జట్లు

అండర్-14 విభాగంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, ఏపీ గన్నవరం జాన్సన్ పాఠశాల, మహబూబ్‌నగర్ సమర్థ పాఠశాల, హైదరాబాద్ లెర్నింగ్ సెంటర్, సన్‌ఫ్లవర్ పాఠశాలలు విజయం సాధించాయి. అండర్-17 విభాగంలో చిత్తూరు సైనిక్ పాఠశాల, కర్నూలు కల్లూరు మాంటే పాఠశాల తదితర జట్లు విజయం సాధించాయి. అండర్-19 విభాగంలో బోయిన్‌పల్లి ఆండ్యూస్ ఉన్నత పాఠశాల, రంగారెడ్డి మిలూహా పాఠశాలలు గెలుపొందాయి.

రైల్లో నుంచి జారి పడి విద్యార్థి దుర్మరణం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైల్లో నుంచి జారి పడి విద్యార్థి మృతిచెందాడు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ మర్రిపెడకి చెందిన మాలోత్ బాలాజీకి నలుగురు సంతానం, చిన్నకుమారుడు దేవేందర్(30) ఎంబీఏ వరకు చదువుకున్నాడు. కోయంబత్తూరులో గతనెల 29న బ్యాంకు ఉద్యోగానికి పరీక్ష రాసి సోమవారం సికింద్రాబాద్‌కు బయలుదేరి వచ్చాడు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు వెళ్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. మేడ్చల్ రైల్వేస్టేషన్ నుంచి రైలు బయలుదేరి వెళ్తుండగా ప్రమాదవశాత్తు జారీ పడటంతోనే మృతి చెందాడు. జీఆర్పీ పోలీసులకు సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీమార్చురీ తరలించారు. కుటుంబసభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంపై ఉన్న వృద్ధుడి మృతదేహాన్ని సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు మార్చురీకి తరలించారు. హెడ్‌కానిస్టేబుల్ నారాయణ కథనం ప్రకారం... సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని 5వ నంబరు ప్లాట్‌ఫాంపై ఓ గుర్తుతెలియని వృద్ధుడు(65) పడి ఉన్నట్లుగా ప్రయాణికులు గుర్తించారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో వారు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వద్ద చిరునామా లభించలేదు. కేసు నమోదు చేశారు.

హుస్సేన్‌సాగర్ జలాల్లో..

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: హుస్సేన్‌సాగర్ జలాల్లో తేలియాడుతున్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని సెక్రటేరియట్ పోలీసులు స్వాధీనం చేసుకుని మార్చురీకి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం... సోమవారం సాయంత్రం హుస్సేన్‌సాగర్ జలాల్లో ఓ వ్యక్తి(35) మృతదేహం తేలియాడుతున్నట్లుగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి వద్ద చిరునామా లభ్యం కాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

24 తులాల నగలు ఉన్న బ్యాగు మాయం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంపై ఉంచిన ప్రయాణికురాలి నగల బ్యాగు కనిపించకుండా పోయింది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. నిజాంపేట్‌లో నివాసం ఉంటున్న స్వాతి గృహిణి. తన కుమారుడు, అత్తతో కలిసి విశాఖపట్నం నుంచి నగరానికి వచ్చేందుకు గత నెల 25న గోదావరి ఎక్స్‌ప్రెస్ రైల్లో బయలుదేరింది. 26న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. బ్యాగును 2వ నంబరు ప్లాట్‌ఫాంపై ఉంచారు. అత్తతో కలిసి శౌచాలయానికి వెళ్లే వచ్చే సరికి బ్యాగు కనిపించలేదు. బ్యాగులో 24 తులాల బంగారు నగలు ఉన్నట్లు పోలీసుల ఫిర్యాదులో తెలిపారు.

సంవత్సరం చిన్నారిని జేబీఎస్‌లో వదిలివెళ్లిన కర్కోటకుడు

కంటోన్మెంట్: తల్లి ఒడి తప్ప మరో ప్రపంచం తెలియని చిన్నారి. ఆ పాపను తీసుకువచ్చిన ఓ గుర్తుతెలియని వ్యక్తి మరో మహిళకు అప్పగించి వెళ్లి తిరిగిరాలేదు... మారేడుపల్లి ఎస్సై లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... ఓ వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున జేబీయస్‌లోకి సంవత్సరం వయసున్న చిన్నారిని తీసుకువచ్చాడు. తాను శౌచాలయానికి వెళ్లి వచ్చేంత వరకు పాపను చూసుకోవాలని తన పక్కనే బస్సుకోసం వేచి ఉన్న మహిళను ఇచ్చాడు. ఆయన ఎంతసేపటికీ తిరిగిరాలేదు. దీంతో అనుమానం వచ్చి మహిళ పాపను తీసుకొని జేబీయస్‌లో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు జరిగిన విషయాన్ని చెప్పింది. విధి నిర్వహణలో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ గంగుల నరేందర్‌రెడ్డి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, చిన్నారిని శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (మంగళవారం నాటివి..కిలో రూ.లో) టమాటా 53, వంగ 28, బెండ 40, పచ్చిమిర్చి 28, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 19, క్యారెట్ 45, దొండ 35, ఆలు 39, ఉల్లి 49, సొర 19, పొట్ల 19, బీన్స్ 70, గోరు చిక్కుడు 35, చిక్కుడు 55, దోస 28, బీర 45, కాకర 45, చామగడ్డ 35, కీర 40, క్యాప్సికం 70, బీట్‌రూట్ 26, కందగడ్డ 55, మునగ 80, ముల్లంగి 7(ఒకటి).

రామకృష్ణాపురంలో..
డిఫెన్స్‌కాలనీ: టమాట కిలో రూ.55, వంగ 35, బెండ 40, పచ్చిమిర్చి 28, కాకర 45, బీర 45, క్యాబేజీ 19, బీన్స్ 70, క్యారెట్ 45, దొండ 40, చిక్కుడు 55, క్యాప్సికం 70, ఆలు 39, కీర 23, దోస 28, చామగడ్డ 40, అరటి 9, బీట్‌రూట్ 26, సొర 19, గోకర 40, చిలకడదుంప 38, మామిడి 66, మునగ 80.

క్యాబ్ డ్రైవర్ల జీవనోపాధిని పరిరక్షించండి

గౌతంనగర్: ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్లను నగరంలో ఎక్కువగా నడుపుతుండటంతో జీవనోపాధిని కోల్పోతున్నామని క్యాబ్ డ్రైవర్లు వాపోయారు. తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ నియోజకవర్గం పరిధిలోని అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే రవాణాశాఖ కమిషనర్‌కు డ్రైవర్ల సమస్య వివరించారు. నరేందర్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న క్యాబ్ డ్రైవర్లు

పచ్చదనం.. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి


మొక్క నాటుతున్న కార్పొరేటర్ విజయశాంతి

అల్వాల్, న్యూస్‌టుడే: పచ్చదనం పరిశుభ్రతకు కాలనీ సంఘాలు ప్రాధాన్యత ఇవ్వాలని కార్పొరేటర్ విజయశాంతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం పెంటారెడ్డినగర్‌లో స్వచ్ఛతా హీ సేవలో భాగంగా శ్రమదానం ద్వారా పరిసరాలను శుభ్రం చేశారు. మొక్కలు నాటారు. స్వచ్ఛ కార్యక్రమాలు ప్రజల కోసమే అన్న విషయం గుర్తించుకోవాలన్నారు. డివిజన్‌ను చెత్తరహిత ప్రాంతంగా మార్చేందుకు తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో ప్రజారోగ్యం అధికారి రజని పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ స్థానిక నేతలు మల్లేశ్‌గౌడ్, ప్రేంకుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలు.. ఘనంగా ఏర్పాట్లు

సర్కిల్ పరిధిలో 63 తొట్లు పెట్టేందుకు సమాయత్తం

గౌతంనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలను మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రేపటి నుంచి దసరా నవ రాత్రులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో తొమ్మిది రోజుల పాటు మహిళలంతా బతుకమ్మలతో ఆడి పాడతారు. అనంతరం పూజలు నిర్వహించి నిమజ్జనం చేస్తారు. నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా కాలనీల్లోని చెరువుల వద్ద, సామాజిక భవనాల వద్ద బతుకమ్మ తొట్లను జీహెచ్ఎంసీ అధికారులు ఏటా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది సర్కిల్ పరిధిలోని 6 డివిజన్లలో 63 బతుకమ్మ తొట్లు ఏర్పాటుకు ఇంజనీరింగ్ విభాగం అధికారులు సమాయత్తం అవుతున్నారు.

డివిజన్ల వారీగా తొట్ల ఏర్పాటు

నేరేడ్‌మెట్	– 8
వినాయకనగర్	– 9
మౌలాలి	– 16
తూర్పుఆనంద్‌బాగ్	– 11
మల్కాజిగిరి	– 10
గౌతంనగర్	– 9



నిమజ్జన ఘాట్లలో...

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో రూ.8.35 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు అధికారులు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్, బండచెరువు వద్ద నున్న నిమజ్జన ఘాట్లలో వ్యర్థ జలాలను తొలగించి, మంచి నీటిని నింపి వాటిని యథావిధిగా వినియోగించనున్నారు. వాటితో పాటు అన్ని డివిజన్లలోనూ తాత్కాలికంగా తొట్లు ఏర్పాటు చేయనున్నారు.


బండచెరువు నిమజ్జన ఘాట్

త్వరితగతిన పూర్తి: –లక్ష్మణ్, ఈఈ, మల్కాజిగిరి



సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో బతుకమ్మ తొట్లు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా వాటి వద్ద విద్యుత్తు దీపాలు, ఇతర సౌకర్యాలు కల్పిస్తాం. సామాజిక భవనాల వద్ద ఏర్పాటు చేసే వాటి విషయంలో స్థానిక కాలనీ సంఘాల సభ్యులు సహకరించాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..

మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395
వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818
గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

నేరేడ్‌మెట్, డిఫెన్స్‌కాలనీ, మల్కాజిగిరి, అల్వాల్, న్యూస్‌టుడే

? పాత నేరేడ్‌మెట్‌లో చెట్ల కొమ్మల్ని నరికి రోడ్లపై వేశారు. వాటిని తొలగించండి. – శ్రీకాంత్, నేరేడ్‌మెట్
✓ పరిశీలించి తొలగిస్తాం. – శ్రీనివాస్, పారిశుద్ధ్య అధికారి మల్కాజిగిరి
? నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి ఆఫీసర్స్ కాలనీలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రాత్రి సమయాల్లో బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. – నర్మద, ఆఫీసర్స్ కాలనీ
✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. –మారుతి, వెటర్నరీ అధికారి
? తూర్పుఆనంద్‌బాగ్ డివిజన్ ఎన్ఎండీసీ కాలనీలోని ప్రధాన రహదారిపై వర్షం కురిసిన సమయంలో నీరు సక్రమంగా ముందుకు సాగక మడుగు కడుతున్నాయి. రాకపోకలు సాగించేవారికి, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – సత్యనారాయణ, కాలనీవాసి
✓ మీరు సూచించిన ప్రాంతంలో పరిస్థితిని సమీక్షించి చర్యలు తీసుకుంటాం. – లక్ష్మణ్, సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
? మచ్చబొల్లారం అరుంధతి సామాజిక భవనం కూడలి వద్ద సీసీ రోడ్డు ధ్వంసమైంది. రాత్రి సమయాల్లో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – శరత్‌చంద్ర, తిరుమల ఎన్‌క్లేవ్
✓ అత్యవసర బృందం ద్వారా వెంటనే మరమ్మతులు చేయించి రోడ్డును బాగు చేసేలా చర్యలు తీసుకుంటా. – రవళి, ఏఈ

పాఠశాలల్లో ముందస్తు పూల పండుగ


జ్యోతినగర్ సామాజిక భవనంలో..


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..


విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాడుతూ..

గౌతంనగర్, న్యూస్‌టుడే: బతుకును ఇచ్చే అమ్మవారిని మదిలో తలుచుకుంటూ మగువలు బతుకమ్మ ఆడి పాడారు. పాఠశాలలకు నేటి నుంచి దసరా సెలవులు ప్రకటించడంతో గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్ సామాజిక భవనంలో స్థానిక జ్యోతి ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా ఆడిపాడారు. అవకీర్తి కంటికే ఉయ్యాలో... అత్తగారింటికే ఉయ్యాలో... అమ్మ గారింటికి ఉయ్యాలో... పోయిరా శాంతమ్మ ఉయ్యాలో... అంటూ బతుకమ్మ ఆట పాటలతో హోరెత్తించారు.

నేరేడ్‌మెట్ పరిధిలో..

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, అధ్యాపకులు ఒకరితో ఒకరు పోటీ పడుతూ అందమైన బతుకమ్మలు తయారు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ వేడుకల్ని ప్రారంభించారు.

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్‌లోని వివిధ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థినులు సందడి చేశారు. ఓల్డ్‌అల్వాల్ ప్రభుత్వ పాఠశాల, గీతా స్కూల్, త్రివేణి ఉన్నత పాఠశాలల్లో బాలికలు సంప్రదాయ దుస్తులతో బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఉదయం నుంచి పూలతో బతుకమ్మలను పేర్చి మధ్యాహ్నం ఉపాధ్యాయులతో కలిసి ఉత్సవాలు నిర్వహించారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని ప్రసన్నాంజనేయస్వామిని భక్తులు మంగళవారం పెద్దసంఖ్యలో దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. మారుతీనగర్ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని భక్తులు దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



ఆకట్టుకున్న చిన్నారుల దసరా ఉత్సవం



నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: నేరేడ్‌మెట్ [illegible] స్కూల్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాముడు, సీత, హనుమంతుడు, రావణుడు తదితర వేషాలతో రావణ దహనం నాటకం ప్రదర్శించారు. అనంతరం బతుకమ్మ వేడుకలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ మంజుల తెలిపారు.

బాధ్యతగా ఉందాం.. శుభ్రత పాటిద్దాం


చెత్త సేకరణ రిక్షాలు అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

గౌతంనగర్, న్యూస్‌టుడే: ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, ఇళ్లలోని చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త సేకరణ సిబ్బందికి అప్పగించాలని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్ అన్నారు. గౌతంనగర్ డివిజన్‌కు నూతనంగా కేటాయించిన 7 చెత్త సేకరణ రిక్షాలను మంగళవారం ఆమె పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగించారు. అందరం బాధ్యతగా మెలిగి పరిశుభ్రతను పాటిద్దామని అన్నారు. భాజపా నాయకులు రాముయాదవ్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం.. ఆరోగ్యంగా జీవిద్దాం



చేయి చేయి కలుపుదాం పర్యావరణాన్ని కాపాడుదాం.. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం.. అంటూ మల్కాజిగిరి జీహెచ్ఎంసీ అధికారులు సర్కిల్ పరిధిలోని అన్ని ప్రధాన మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ చెత్తను స్వచ్ఛ ఆటో సిబ్బందికి మాత్రమే అప్పగించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. – గౌతంనగర్, న్యూస్‌టుడే

భారతీయ సంస్కృతి మహోన్నతం


బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో అధ్యాపకులు, విద్యార్థులు

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని నేరేడ్‌మెట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మంగళవారం సందర్శించారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ కళా ఉత్సవంలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మంగళవారం వారు తిలకించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని.. భిన్నత్వంలో ఏకత్వంతో భారతదేశం విరాజిల్లుతోందని కొనియాడారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 381 అర్జీలు

సోమాజిగూడ: మహాత్మా జ్యోతిబా పులే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 381 అర్జీలు అందాయి. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేకాధికారి దివ్య బాధితులతో మాట్లాడి వినతిపత్రాలు స్వీకరించారు. గృహ నిర్మాణ శాఖ- 72, ఎస్సీ సంక్షేమం - 56, రెవెన్యూ - 51, విద్యుత్తు - 40, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి - 28, మైనార్టీ సంక్షేమ శాఖ - 25, ప్రవాసీ ప్రజావాణికి 5, ఇతర శాఖలకు 94 అర్జీలు వచ్చాయి. ★ గ్రామాల్లో సర్పంచులు చేసిన పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల సంఘాల ఐకాస విజ్ఞప్తిచేసింది. సంఘం అధ్యక్షుడు ఎస్.యాదయ్యగౌడ్ నేతృత్వంలోని సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. ★ రాష్ట్రంలో పొరుగు సేవల కింద పనిచేస్తున్న ఉద్యోగులకు మధ్యవర్తులుగా ఉన్న ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, వేతనాలు నేరుగా చెల్లించాలని తెలంగాణ పొరుగుసేవల ఉద్యోగుల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సమస్యలు అధికారులకు వివరించారు.


అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచుల సంఘం నేతలు

పార్శిల్ పేరుతో.. రూ.7.11లక్షల మోసం

నారాయణగూడ, న్యూస్‌టుడే: మీ ఆధార్ కార్డు నంబరుతో బుక్ అయిన పార్శిల్‌లో నిషేధిత వస్తువులు ఉన్నాయని భయపెట్టి నగదు దోచేశారంటూ బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ఓ యువకుడికి డీహెచ్ఎల్ కొరియర్ సంస్థ ప్రతినిధినంటూ ఫోన్ చేశాడు. మీ పేరు, ఆధార్ కార్డుతో తమ సంస్థలో బుక్ చేసిన ఓ పార్శిల్‌ను దిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని.. అందులో నిషేధిత మత్తుమందు, ఇతర వస్తువులు ఉన్నాయని చెప్పాడు. కేసును సీబీఐ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారన్నాడు. బాధితుడు ముందు తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పాడు. కొద్దిసేపటికే సీబీఐ పోలీసు అధికారినంటూ వీడియోకాల్ చేశాడు. కొద్దిసేపట్లో మా పోలీసులు మిమ్మల్ని అరెస్టు చేయడానికి వస్తున్నారని చెప్పాడు. అరెస్టు నుంచి బయటపడాలంటే కొంత డబ్బు ఇస్తే సహాయం చేస్తానని చెప్పాడు. ముందుగా బాధితుడి బ్యాంకు వివరాలను తెలుసుకున్నాడు. ఆ తర్వాత రూ.7.11 లక్షలు దిల్లీ పోలీస్ ఖాతాలో జమ చేయాలని.. విచారణ పూర్తయిన వెంటనే ఆ డబ్బు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చాడు. బాధితుడు ఆ మొత్తాన్ని పంపించిన కొద్దిసేపటికి నేరస్థుడు ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు.

గాంధీ జయంతి ఏర్పాట్ల పరిశీలన


గాంధీ పార్కులో కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని గాంధీపార్కులో మహాత్ముడి విగ్రహాన్ని కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ పరిశీలించారు. గాంధీ జయంతి ఏర్పాట్లను ఇక్కడ ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం దసరా నవరాత్రులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అమ్మవారి మండపాలను ఏర్పాటుచేసే కాలనీలో రహదారులకు మరమ్మతులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ మహేశ్, ఏఈ నవీన్, రమేశ్, గిరి పాల్గొన్నారు.

3 నుంచి చికున్ గున్యా నివారణ చర్యలు

ఈనాడు, హైదరాబాద్: నగర వ్యాప్తంగా చికున్ గున్యా జ్వరాలు పెరుగుతుండటంతో, ప్రత్యేక నివారణ చర్యలను ఈ నెల 3 నుంచి ప్రారంభించనున్నట్టు కమిషనర్ ఆమ్రపాలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. బాధితులను గుర్తించి, వారి ఇంటి చుట్టూ 50 ఇళ్లలో దోమల మందు పిచికారీ, ఇతరత్రా దోమల నివారణ చర్యలను ముమ్మరంగా చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో నమోదవుతోన్న కేసుల వివరాలను తెప్పించుకుని, ఆయా జిల్లాల వైద్యాధికారులతో కలిసి పనిచేయాలన్నారు. ఇంటింటి సర్వే ద్వారా ఇళ్లలో దోమలు పెరిగేందుకు అవకాశమున్న నీటి నిల్వ ప్రాంతాలను ధ్వంసం చేయాలని ఆమె యంత్రాంగానికి సూచించారు.

ఫ్లోర్ కర్లింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: జాతీయ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలు ఈ నెల 3 నుంచి 5 వరకు పుదుచ్చేరిలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగనున్నాయని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు రొయ్యూరు సురేష్, ప్రధాన కార్యదర్శి వసంత మాధురిలు తెలిపారు. పోటీలకు రాష్ట్రం నుంచి ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపికయ్యారన్నారు.

నిజాం కళాశాల స్నాతకోత్సవం నవంబరు 8న

నారాయణగూడ: నవంబరు 8న చారిత్రక నిజాం కళాశాల మూడో స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రొ.బి.బీమా వెల్లడించారు. మంగళవారం కళాశాలలో స్నాతకోత్సవ గోడపత్రికను ప్రిన్సిపల్ ఆవిష్కరించి మాట్లాడారు. యూజీ కోర్సుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 23 బంగారు పతకాలు అందించనున్నట్లు చెప్పారు. డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు ప్రదానం చేస్తామన్నారు.

సంక్షిప్త సమాచారం

పింఛనుదారులకు మెరుగైన సేవలకు కృషి

పటాన్‌చెరు అర్బన్: భవిష్యనిధి చందాదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషిచేస్తున్నట్లు పీఎఫ్ కమిషనర్ విశాల్ అగర్వాల్ తెలిపారు. సెప్టెంబర్‌లో పదవీ విరమణ పొందిన 13మందికి మంగళవారం పీఎఫ్ కార్యాలయంలో పెన్షన్ చెల్లింపు ఆర్డర్లను చందాదారులకు అందజేశారు. పీఎఫ్ కమిషనర్-2 శ్రీదేవి, రామారావు పాల్గొన్నారు.

ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

ఏఎస్ రావునగర్: వయోవృద్ధులు సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డి కోరారు. సోమవారం ఏఎస్ రావునగర్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బ్రిగేడియర్ డాక్టర్ రామయ్య తోపాటు వయోవృద్ధులను, సత్కరించి సన్మానించారు.

కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్



కాప్రా, న్యూస్‌టుడే: మేడ్చల్ మల్కాజిగిరి కోర్టుల సముదాయంలో మంగళవారం న్యాయమూర్తుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు, న్యాయమూర్తులు ఆర్.రఘునాథ్‌రెడ్డి, డి.కిరణ్‌కుమార్, మహేష్ నాథ్, వి.అరుణ్‌తేజ్, చిరాగ్ మెహతా, బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఎన్.అమరేందర్‌రెడ్డిలు కోర్టు ఆవరణలో చీపుర్లు, పారలు చేతపట్టి పరిసరాలను శుభ్రపరిచారు.

తల్లితో వాగ్వాదం.. విద్యార్థిని ఆత్మహత్య

గౌతంనగర్, న్యూస్‌టుడే: ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్కాజిగిరి ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సత్యనారాయణ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గానగర్‌లో నివాసం ఉండే రాజేష్‌కుమార్ మీనా రైల్వే ఉద్యోగి. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె శివాని(15) రాజస్థాన్‌లోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉండి ఇంటర్ చదువుతూ ఇటీవల తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. సెప్టెంబరు 30వ తేదీ సాయంత్రం ఇంట్లోని పాత బట్టలు కుట్టే విషయంలో తల్లితో వాగ్వాదానికి దిగింది. అనంతరం శివాని క్షణికావేశంలో తన గదిలోకి వెళ్లి ఉరి వేసుకుంది. కుటుంబ సభ్యులు మల్కాజిగిరి ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

హత్య కేసులో ఐదుగురి రిమాండ్

డిండి, న్యూస్‌టుడే: కూతురు వరుసయ్యే బాలికను తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడని పగ పెంచుకొని ఓ వ్యక్తిని అతని తోడల్లుడు, కుమారులు హత్య చేసిన ఘటన నల్గొండ జిల్లాలో సెప్టెంబరు 27న చోటు చేసుకుంది. డిండి మండలం చెర్కుపల్లిగేటు సమీపంలో ఇటీవల జరిగిన ఈ హత్య కేసులో ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు పోలీసులు తెలిపారు. డీఎస్పీ గిరిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా డిండి మండలం కామెపల్లి గ్రామానికి చెందిన రమాదేవికి కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామానికి చెందిన శ్రీపతి జగదీష్‌కు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. కొన్నేళ్ల పాటు హైదరాబాద్‌లో కలిసి జీవించారు. రెండేళ్ల నుంచి భార్యాభర్తల మధ్య విభేదాలు రావడంతో రమాదేవి తల్లిదండ్రుల వద్దకు వచ్చి జీవిస్తుంది. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగినా జగదీష్ వైఖరిలో మార్పు రాలేదు. రమాదేవి మరో సోదరి నిర్మలకు నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం కొరటికల్ గ్రామానికి చెందిన కొంకి పెద్దయ్యతో వివాహం జరిగింది. కూతురు వరుస అయ్యే పెద్దయ్య కుమార్తె(బాలిక)తో జగదీష్‌కు పరిచయం ప్రేమగా మారింది. వీరిద్దరు ఆరు నెలల క్రితం వివాహం చేసుకున్నారు. బాలికను కిడ్నాప్ చేశాడని ఆమె తల్లిదండ్రులు అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో జగదీష్ బాలికతో కలిసి ఉంటున్న ఫొటోలను వాట్సాప్ గ్రూపుల్లో బంధువులకు పంపించడం మొదలు పెట్టాడు. పరువు పోతుందని భావించిన పెద్దయ్య... సెప్టెంబరు 27న కుమారులు మధు, అరవింద్‌లతో పాటు భార్య నిర్మల, మరదలు రమాదేవితో కలిసి కారులో వారు నివాసం ఉంటున్న అల్వాల్‌కు వెళ్లారు. నిద్రిస్తున్న జగదీష్‌ను కాళ్లు, చేతులు తాళ్లతో.. నోరు, కళ్లు చున్నీలతో కట్టి కారులో దేవరకొండ మీదుగా చెర్కుపల్లికి తీసువచ్చారు. సమీపంలోని గుట్టకు తీసుకెళ్లి జగదీష్‌ను రాళ్లతో కొట్టి పెద్దయ్య, మధు, అరవింద్‌లు హత్య చేశారు. నిర్మల, రమాదేవిలు బయట కాపలా ఉన్నారు. సెప్టెంబరు 28న రైతుల గుర్తు తెలియని శవం ఉందని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి పోలీసులు దర్యాప్తు ప్రారంభించి పెద్దయ్యను విచారించగా.. కుమారులు అరవింద్, మధుతో కలిసి జగదీష్‌ను హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. స్థానిక పోలిసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పూలతో మార్కెట్లు కళకళ

★ వర్షాలకు పాడైన పంట
★ పెరిగిన దిగుమతులు

అల్వాల్, న్యూస్‌టుడే: బతుకమ్మ పండుగ ప్రారంభం కావడంతో అల్వాల్‌లోని మార్కెట్లు పూలతో కళకళలాడుతున్నాయి. ఎక్కడ చూసినా రహదారుల చెంత, కూడళ్లో పూల వ్యాపారులు కనిపిస్తున్నారు. ఈ నెలలో దసరా, దీపావళి పండగలు ఉండటంతో డిమాండ్ అధికంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం మచ్చబొల్లారం, ఓల్డ్‌అల్వాల్, రైతుబజార్ మార్కెట్‌లో వివిధ రకాల పూలు అందుబాటులో ఉన్నాయి. బంతి, చామంతి, గులాబీలతో పాటు బతుకమ్మకు ప్రత్యేకంగా ఉపయోగించే పువ్వు(గునుగు) విక్రయాలు చేస్తున్నారు. గునుగుపువ్వును మేడ్చల్, శామీర్‌పేట, ములుగు ప్రాంతాల వ్యాపారులు అమ్ముతుండగా.. ఇతర పూలను దిగుమతి చేసుకుంటున్నారు.

ధరలు	కిలోల్లో
బంతి :	రూ.80
చామంతి:	రూ.200
గులాబి :	రూ.220

భారీ వానలతో పెరిగిన ధరలు

వర్షాలతో బంతి, చామంతి పూలకు నష్టం వాటిల్లింది. దీంతో ఆయా పూలు అధిక ధరలు పలుకుతున్నాయి. వినాయక చవితి అనంతరం డిమాండ్ తగ్గింది. దీంతో వారం రోజులుగా ధరలు పడిపోయాయి. బతుకమ్మ పండుగ మొదలు కావడం, దిగుబడులు తక్కువగా ఉండటంతో ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ఇంకా వర్షాలు కురుస్తుండటంతో కోతకు వచ్చిన పూలు పాడవుతున్నట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అధిక శాతం ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. దసరా నాటి స్థానికంగా దిగుబడులు పెరిగితే ధరలు అందుబాటులో ఉండే అవకాశం ఉందని అంటున్నారు.


మచ్చబొల్లారం వద్ద..

అప్పుల బాధతో ఆర్టీఏ ఏజెంట్ బలవన్మరణం

అల్వాల్, న్యూస్‌టుడే: అప్పుల బాధతో మానసిక ఒత్తిడికి గురై ఆర్టీఏ ఏజెంట్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అల్వాల్ పోలీసుల కథనం ప్రకారం.. హస్మత్‌పేటలో నివసించే సతీష్‌కుమార్(40) పది సంవత్సరాలుగా ఆర్టీఏ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. అతనికి భార్య, కుమారుడు ఉన్నారు. ఆర్థిక సమస్యలు తలెత్తడంతో తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చిన వారు కొన్ని నెలల నుంచి అడగడంతో ఒత్తిడికి గురయ్యాడు. సోమవారం రాత్రి భార్యతో మాట్లాడి అనంతరం తన గదిలో నిద్రపోయిన సతీష్‌కుమార్ మంగళవారం ఉదయం తలుపులు తెరవకపోవడంతో కుటుంబ సభ్యులు బలవంతగా తెరిచారు. అప్పటికే ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడి సోదరుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

BEFORE THE ARBITRATOR, CITIZEN HOUSE, HUDA COMPLEX SAROORNAGAR, HYDERABAD-35
Arbitration No. 01 of 2024
Between
The Citizen Co-operative Society Ltd ...Petitioner
AND
Sri P Narotham Rao and others ...Respondents
NOTICE
To
1. Sri P. Varada Rajeshwar Rao, S/o. P.Prakash Rao, R/o. F.No.203, Golden Palace, F.B. Nagar, Old Alwal, Secunderabad. (Respondent 4)
2. Mrs. Juwwadi Vijaya Lakshmi, W/o. Dr. J. Jagannadha Rao, R/o. H.No.5-4-192, Saraswathi Nagar, Nizamabad. (Respondent 5)
3. Mr.Juwwadi Narasimha Rao, S/o. Dr. J. Jagannath Rao, Rep.by GPA Holder Smt. Punnamaneni Lakshmi, W/o. P. Narotham Rao, R/o. H.No. 6-3-655/2/4, Somajiguda, Civil Supply Bhavan Road, Hyderabad-500082. (Respondent 6)
Also at
Flat No.101, Padmaja Residency, Road No.2 Banjara Hills, Hyderabad-500034.
Whereas the above named petitioner filed the above case against you for recovery of loan amount U/S 84 MSCS act.
Please take notice that the above case stands posted to 19-10-2024 for your appearance. You are required to appear before the court on 19-10-2024 at 10.30 a.m. in person or through advocate; failing which, the matter will be heard and decided in your absence.
//BY ORDER OF THE COURT//
K.VENKATESWARLU, Advocate
2-43/A/2, Sai Nagar, Chaitanyapuri
Hyderabad-500060., Mobile No. 9849273581
E-mail: venkateswarlukilaru19@gmail.com
Counsel for the Petitioner

(c) eenadu

ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని వినతి


ఈవీ నరసింహారెడ్డిని సత్కరిస్తున్న ట్రస్మా సభ్యులు

రాంనగర్, న్యూస్‌టుడే: ఇటీవల ఏర్పాటైన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డిని మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, కార్పొరేట్ స్కూళ్లను నియంత్రించాలని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ట్రస్మా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, గౌరవాధ్యక్షుడు పాపిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ముషీరాబాద్
• ముషీరాబాద్ • అంబర్‌పేట

ప్రభుత్వ పాఠశాలకు ఐడీబీఐ బ్యాంకు వితరణ

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ముషీరాబాద్‌లోని ఐడీబీఐ బ్యాంకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రెండు కంప్యూటర్లను అందించింది. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో జరిగాయి. బ్యాంకు జోనల్ హెడ్ వి.వాసుదేవన్, అధికారులు శరత్‌కామత్, సందీప్, పాఠశాల హెచ్ఎం స్వరూపారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రెండు కంప్యూటర్లను అందిస్తున్న బ్యాంకు అధికారులు. చిత్రంలో ఉపాధ్యాయులు

మూసీ పరీవాహకంలో నేడు కిషన్‌రెడ్డి పర్యటన

గోల్నాక, న్యూస్‌టుడే: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బుధవారం ఉన్నతాధికారులతో కలిసి పర్యటించి మూసీ పరీవాహక ప్రాంతవాసులకు భరోసానిస్తారని భాజపా గోల్నాక అధ్యక్షుడు రవీందర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ...మధ్యాహ్నం 2.30 గంటలకు మూసీ ప్రభావిత బస్తీలు అంబేద్కర్‌నగర్, కమలానగర్, తులసీరాంనగర్ లంక, కృష్ణానగర్‌లో పర్యటిస్తారని పేర్కొన్నారు.

డ్రైనేజీ ఇక్కట్లు లేకుండా కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: డివిజన్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని కార్పొరేటర్ పావని అన్నారు. మంగళవారం హరిత అపార్ట్‌మెంట్ వీధిలో డ్రైనేజీ పొంగడంతో, ఆ ప్రాంతాన్ని ఆమె సందర్శించారు. జలమండలి అధికారులకు సమాచారం అందించి వెంటనే మరమ్మతులకు చర్యలు చేపట్టారు.

పేదలకు అల్పాహారం, పండ్ల పంపిణీ

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమాలు ఇతరుల్లో ఎంతో స్ఫూర్తి నింపుతాయని జీహెచ్ఎంసీ సర్కిల్-15 ఏఎంహెచ్ఓ వైద్యాధికారిణి ప్రవీణ అన్నారు. మంగళవారం చిక్కడపల్లిలో కందారి కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా అల్పాహారం, పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్.గోవిందరావు, కందారి కృష్ణ, ప్రమోద్ అగర్వాల్, హైకోర్టు న్యాయవాది కౌశిక్, మాజీ ఏసీపీ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తులో పోకిరీలు
బెంబేలెత్తుతున్న జనం


బాకారంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన ప్రాంతం

రాంనగర్, న్యూస్‌టుడే: ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పోకిరీలు పెట్రేగిపోతున్నారు. గంజాయి మత్తులో ఏమి చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి.. వీరి బెడదతో జనం ఆందోళనకు గురవుతున్నారు. మత్తులో ఎప్పుడు ఎవడు దాడి చేస్తాడోనని వణికిపోతున్నారు.



మత్తు పదార్థాలతో అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారుడు

శ్మశానవాటికలు, పార్కులే వీరి అడ్డా..

శ్మశాన వాటికలు, వైఎస్సార్ పార్కు, లక్ష్మమ్మ పార్కు, అశోక్‌నగర్, బాగ్‌లింగంపల్లిలోని పార్కులు, ఆగిపోయిన ఇంటి నిర్మాణాలు, ఖాళీ ప్రదేశాలు వీరికి అడ్డాగా మారాయి. ముషీరాబాద్ నుంచి, గాంధీ ఆస్పత్రి వరకు మెట్రో పిల్లర్ల బేస్‌మెంట్‌లను వీరు అడ్డాగా మార్చుకొంటున్నారు.

ప్రజా నాట్యమండలి ప్రదర్శనలు...

ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలు, డిగ్రీ కళాశాలల్లో మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయితో అనర్థాలపై నాటికల రూపంలో అవగాహన కల్పిస్తున్నారు. నెల రోజుల్లో 90 ప్రదర్శనలు ఇవ్వాలని నిర్ణయించుకున్న వీరు ఇప్పటి వరకు 69 ప్రదర్శించినట్లు నిర్వాహకుడు మారన్న తెలిపారు.

మచ్చుకు కొన్ని.. (ముషీరాబాద్, చిక్కడపల్లి ఠాణాల పరిధిలో గత నెలలో జరిగిన సంఘటనలు)

☛ రాంనగర్ డివిజన్ హరినగర్‌కు చెందిన మహ్మద్ షోయబ్(24) గంజాయి మత్తులో అర్ధరాత్రి కత్తితో సంచరిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పర్చారు. న్యాయమూర్తి నెల రోజుల జైలుశిక్ష విధించారు. ☛ భోలక్‌పూర్ రంగానగర్‌వాసి ఫైజ్ అహ్మద్(24), మహ్మద్ బాబా పరీద్(24) గంజాయి తాగి దారిన పోయేవారిని బెదిరిస్తుండటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో నెల రోజుల జైలు శిక్ష పడింది. ☛ బాగ్‌లింగంపల్లిలో ఓ మైనర్ నిర్లక్ష్యంగా కారు నడిపి ఇద్దరు విద్యార్థినులను ఢీకొట్టడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. అతడికి మత్తుపదార్థాలు వినియోగించే అలవాటు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ☛ బాగ్‌లింగంపల్లికి చెందిన ఇద్దరు పాత నేరస్థులు మైకంలో పాన్‌షాపు యజమాని, అందులో పనిచేసే యువకుడిపై దాడి చేసి గాయపర్చారు. ☛ నాలుగు రోజుల క్రితం ఓ వ్యక్తి ముషీరాబాద్ బాపూజీనగర్ వద్ద బైక్‌పై వెళ్తున్న యువకుడిపై కత్తితో దాడి చేయడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిందితుడు గంజాయి తాగి మైకంలో ఈ దురాగతానికి పాల్పడ్డాడు.

విక్రయం, వినియోగంపై సమాచారం ఇవ్వండి

–చిక్కడపల్లి ఏసీపీ రమేశ్‌కుమార్

ఇప్పటికే చాలా మంది పోకిరీలను అరెస్టు చేసి జైలుకు పంపించాం. అమ్మాయిలను వేధించినా, ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదు. కఠిన చర్యలు తీసుకుంటాం. ఎక్కడైనా గంజాయి తాగుతూ తిష్ఠవేసినా, దారిన వెళ్లే వారిని, స్థానికులను వేధించినా నేరుగా ఠాణాలో ఫిర్యాదు చేయండి. వెంటనే స్పందిస్తాం. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగంపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచుతాం. భయపడాల్సిన పనిలేదు. సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పెంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

ముషీరాబాద్, న్యూస్‌టుడే

? ముషీరాబాద్ డివిజన్ వైఎస్సార్ పార్కు వీధి జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు రాత్రిళ్లు రాకపోకలు సాగించేందుకు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.
–మశ్చేందర్, స్థానికుడు

✓ వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. –అనూష, ఏఈ

? రాంనగర్ డివిజన్ జెమినీకాలనీ సాయిబాబా ఆలయ సమీపంలో దోమల బెడద అధికమైంది. –ప్రమీల, రాంనగర్

✓ దోమల నిర్మూలన మందు చల్లిస్తాం.
–యాదగిరి, ఎంటమాలజీ విభాగం సూపర్‌వైజర్

భాగ్యనగర్ బస్తీలో ఉచిత వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న అమృత

నల్లకుంట, న్యూస్‌టుడే: వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ అమృత అన్నారు. భాజపా ఆధ్వర్యంలో సేవా పక్వాడా కార్యక్రమంలో భాగంగా మంగళవారం భాగ్యనగర్ బస్తీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పేదలకు సూచించారు. వైద్యులు పరీక్షించిన తర్వాత ఉచితంగా మందులు అందజేశారు. ఉడ్ లాండ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సురేష్‌గౌడ్, భాజపా నాయకులు డాక్టర్ వినోద్, కేబీ నర్సింగ్‌రావు, కేజే బాబు, ధర్మేందర్ పాల్గొన్నారు.

డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన


ప్రజల ఇబ్బందులు తెలుసుకుంటున్న ఉమారాణి

కాచిగూడ, న్యూస్‌టుడే: తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమారాణి తెలిపారు. మంగళవారం కుత్బిగూడ, చప్పల్‌బజార్, మణియార్‌పట్టి, మోతీమార్కెట్ ప్రాంతాల్లో పర్యటించారు. లోప్రెషర్‌తో ఎదుర్కొంటున్న స్థానికులు ఎదుర్కొంటున్న ఇక్కట్లను తెలుసుకున్నారు. జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈ భావన, భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్‌తో తదితరులు పాల్గొన్నారు.

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (సోమవారం నాటివి... కిలోకు రూపాయల్లో).. టమాట 55, ఆలుగడ్డ 40, వంకాయ 40, బెండ 55, దొండ 40, దోసకాయ 40, కాకర 60, బీర 60, సొర 25, క్యాబేజి 40, క్యాప్సికం 50, బీన్స్ 70, చిక్కుడు 60, క్యారెట్ 40, బీట్‌రూట్ 45, ఉల్లిగడ్డ 50, పచ్చిమిర్చి 40, వెల్లుల్లి 350, అల్లం 80.

కిషన్‌రెడ్డిపై కేటీఆర్ విమర్శలు సరికాదు: భాజపా


ఎన్.గౌతంరావు

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: మూసీ సుందరీకరణ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తుంటే... వారికి అండగా నిలవాల్సిన భారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రాజకీయ లబ్ధికి ప్రయత్నించడం సిగ్గు చేటని భాజపా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు విమర్శించారు. అంబర్‌పేటలో మూసీ పరీవాహక ప్రాంతాల పర్యటనకు వచ్చిన కేటీఆర్ పేదల గోడు పట్టించుకోకుండా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భాజపాపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళనకు పరీవాహక ప్రాంత వాసులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్న తీరును తొలుత భాజపానే ఎండగట్టిందన్నారు. గత భారాస ప్రభుత్వం పేదల స్థలాలను లాక్కుని అన్యాయం చేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లను నేలమట్టం చేస్తోందన్నారు. భారాస చవకబారు రాజకీయాలు మానుకుని నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

అభివృద్ధి పనుల పూర్తికి వినతి

అంబర్‌పేట, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ కోరారు. ఈ విషయమై మంగళవారం జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కొత్తగా చేపట్టబోయే పనులకు నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. భారాస అధికార ప్రతినిధి మహేష్‌ముదిరాజ్, నేతలు తిరుపతి, సంతోష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల కూల్చివేత అన్యాయం: ఎమ్మెల్యే

గోల్నాక, న్యూస్‌టుడే: మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్ల కూల్చివేత అన్యాయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ విమర్శించారు. నాలుగైదు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారి ఇళ్లను ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. మంగళవారం తులసీనగర్ లంకలో బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పట్టా స్థలాలు కొనుక్కుని ఇళ్లు కట్టుకుని, ప్రభుత్వానికి ఆస్తి పన్ను చెల్లిస్తున్నారని తెలిపారు. ఇళ్లను కూల్చివేస్తాం.. నగర శివార్లలో ఇచ్చే రెండు పడక గదుల ఇళ్లకు వెళ్లాలంటూ అధికారులు చెబుతుండటంతో బాధితులకు రాత్రిపూట కంటి మీద కునుకు కరవైందని పేర్కొన్నారు. కార్పొరేటర్లు లావణ్య, విజయ్‌కుమార్‌గౌడ్, పద్మ, మాజీ కార్పొరేటర్ పద్మావతి, నేతలు వెంకట్‌రెడ్డి, ఓంప్రకాష్‌యాదవ్, డా.శిరీష, భారాస డివిజన్ల అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, భీష్మదేవ్, నాగేందర్‌బాబ్జి, భరత్‌రాజ్, యూసుఫ్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

బాధితులకు అండగా ఉంటాం: ముఠా గోపాల్

గాంధీనగర్, న్యూస్‌టుడే: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం డివిజన్‌లోని ఎమ్మెల్యే ముఠా గోపాల్ నివాసానికి వచ్చారు. కొద్దిసేపు నేతలు, కార్యకర్తలతో మాట్లాడారు. కొందరు ఆయనతో స్వీయచిత్రాలు తీసుకునేందుకు పోటీపడ్డారు. అనంతరం ఇక్కడే భోజనం చేశారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, సుధీర్‌రెడ్డి, కౌశిక్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ముఠా గోపాల్ మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను తొలగించడం సరికాదన్నారు. బాధితులకు భారాస అండగా ఉంటుందని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రేపటి నుంచి శంకరమఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు


శారదాంబ అమ్మవారు

నల్లకుంట, న్యూస్‌టుడే: అమ్మవారి నవరాత్రుల సందర్భంగా నల్లకుంట శంకరమఠంలో ఈ నెల 3 నుంచి 12 వరకు శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగనున్నాయి. అమ్మవారికి రోజుకొక అలంకరణ చేయనున్నారు. 3న బ్రాహ్మీ, 4న మహేశ్వరి, 5న కౌమారి, 6న వైష్ణవి, 7న ఇంద్రాణి, 8న గజలక్ష్మి, 9న సరస్వతి, 10న దుర్గా మాత, 11న రాజరాజేశ్వరి, 12న కామధేను రూపంలో అమ్మవారు భక్తులకు కనువిందు చేస్తారని ఆలయ శాఖాధిపతి కృష్ణారావు తెలిపారు.

లోయర్ ట్యాంక్‌బండ్ కట్ట మైసమ్మ దేవాలయంలో..

రాంనగర్, న్యూస్‌టుడే: హుస్సేన్‌సాగర్ లోయర్ ట్యాంక్‌బండ్ వద్దనున్న కనకాల కట్ట మైసమ్మ దేవాలయంలో ఈ నెల 3 నుంచి 12 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ జి.గౌతమ్‌కుమార్ పటేల్, కార్యనిర్వహణాధికారి సాంబశివరావు తెలిపారు. పది రోజుల పాటు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో..

గాంధీనగర్, న్యూస్‌టుడే: వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేశామని ఈఓ దేవనాథం తెలిపారు. 3న బాలాత్రిపురసుందరి, 4న మహాలక్ష్మి, 5న గాయత్రిదేవి, 6న రాజరాజేశ్వరిదేవి, 7న అన్నపూర్ణదేవి, 8న మంగళగౌరి, 9న సరస్వతిదేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసురమర్దిని, 12న లలితాదేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తారన్నారు.

చిక్కడపల్లి నేతాజీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో..

బాగ్‌లింగంపల్లి: చిక్కడపల్లి నేతాజీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయ చౌరస్తా వద్ద నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజుగౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కందూరి కృష్ణ తెలిపారు. మంగళవారం సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు.

డిమాండ్ల సాధనకు దేశవ్యాప్త ఉద్యమం: ఆర్.కృష్ణయ్య

నల్లకుంట, న్యూస్‌టుడే: బీసీల డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టడం, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే ప్రధాన డిమాండ్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు గ్రామ స్థాయి నుంచి ఉద్యమ కమిటీల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కృష్ణయ్య మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని సామాజిక వర్గాలకు జనాభా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్నారు. బీసీ సంఘాల నేతలు గుజ్జ కృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్, అనంతయ్య, రవి, కృష్ణయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న జ్వరాలు..
ఆసుపత్రుల్లో బారులు



వాతావరణ మార్పులతో నగరంలో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. జ్వరం, జలుబు, దగ్గు సమస్యలతో బాధితులు ఆసుపత్రుల బాట పడుతున్నారు. మంగళవారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి ఓపీ విభాగం వద్ద తీసిన చిత్రమిది. పలు బస్తీ దవాఖానాలు, ప్రైవేట్ ఆసుపత్రుల వద్దా రద్దీ కనిపిస్తోంది.

మతోన్మాద ఫాసిజాన్ని ప్రతిఘటించాలి

నల్లకుంట, న్యూస్‌టుడే: దేశానికి ప్రమాదకరంగా మారుతున్న మతోన్మాద ఫాసిజాన్ని లౌకిక, ప్రగతిశీల, విద్యార్థి శక్తులు ఐక్యంగా ప్రతిఘటించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సెంట్రల్ పొలిట్ బ్యూరో సభ్యుడు పోటు రంగారావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం హిందూ మతోన్మాద సంస్థలను పెంచి పోషిస్తుండటంతో దేశ లౌకిక వ్యవస్థ, ప్రజాస్వామిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) వివిధ రాష్ట్రాల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. దేశ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాజపా ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రియంబసు (పశ్చిమ బెంగాల్), పెద్దింటి రామకృష్ణ (తెలంగాణ), మనోజ్ టిక్రీ (అసోం) తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోటు రంగారావు

వాహనాలతో సర్కస్ ఫీట్లు.. ముగ్గురి అరెస్టు

రాంనగర్: ద్విచక్ర వాహనాలపై అతివేగంగా.. ప్రమాదకరంగా వెళ్తున్న ముగ్గురిని చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం..వారం రోజుల క్రితం ఇందిరాపార్కు స్టీల్ బ్రిడ్జిపై ముగ్గురు మూడు వాహనాలను వేగంగా నడుపుతూ, ఫీట్లు చేస్తూ వాహనదారులను భయభ్రాంతులకు గురిచేశారు. సీసీ ఫుటేజీ ఆధారంగా మంగళవారం వారిని అదుపులోకి తీసుకొని వాహనాలను సీజ్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అజంతా ఎక్స్‌ప్రెస్‌లో నగదు, సెల్‌ఫోన్ల చోరీ

కాచిగూడ, న్యూస్‌టుడే: రైలులో మహిళ నగదు, సెల్‌ఫోన్ల చేతి బ్యాగు చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి కథనం ప్రకారం... నగరంలోని అఫ్జల్‌గంజ్‌కు చెందిన నర్సింగ్‌రావు, ఆయన భార్య పద్మ సోమవారం నాగర్‌సోల్ నుంచి కాచిగూడకు అజంతా ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నారు. రైలు ధర్మాబాద్ స్టేషన్ వద్ద ఉండగా రెండు తులాల గొలుసు, నల్లపుస్తెల తాడు, రెండు సెల్‌ఫోన్లు ఉన్న చేతి బ్యాగు కనబడలేదు. మంగళవారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నాందేడ్ రైల్వే పోలీసులకు బదిలీ చేశారు.

గోల్నాకలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, న్యూస్‌టుడే: కాచిగూడ పోలీసు స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, ఎస్సై సుభాష్ కథనం ప్రకారం... 45-50 ఏళ్ల వయసు వ్యక్తి మృతదేహం మంగళవారం గోల్నాక మార్కెట్ వద్ద ఉన్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందింది. స్వాధీనం చేసుకుని మార్చురీకి తరలించారు.

క్యారం విజేత ఆదిత్య



అంబర్‌పేట, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సీనియర్ పురుషుల క్యారం విజేతగా ఆదిత్య నిలిచారు. మంగళవారం అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ క్యారమ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.మదన్‌రాజ్, ఉపాధ్యక్షుడు ఉప్పు సుధాకర్ వివరాలు వెల్లడించారు. ఆనంద్‌నగర్‌లో జరిగిన తుది పోరులో ఆదిత్య ఏజీ ఆఫీస్‌కు చెందిన అనిల్‌కుమార్‌ను 25-09, 25-05 స్కోర్‌తో ఓడించినట్లు తెలిపారు.

ప్రజావాణికి 381 అర్జీలు

సోమాజిగూడ, న్యూస్‌టుడే: మహాత్మాజ్యోతిబా పులే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 381 అర్జీలు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేకాధికారి దివ్య బాధితులతో మాట్లాడి వినతిపత్రాలు స్వీకరించారు. గృహ నిర్మాణ శాఖ- 72, ఎస్సీ సంక్షేమం - 56, రెవెన్యూ - 51, విద్యుత్తు - 40, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి - 28, మైనార్టీ సంక్షేమ శాఖ - 25, ప్రవాసీ ప్రజావాణికి 5, ఇతర శాఖలకు 94 అర్జీలు వచ్చాయి. ☛ గ్రామాల్లో సర్పంచులు చేసిన పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల సంఘాల ఐకాస విజ్ఞప్తిచేసింది. సంఘం అధ్యక్షుడు ఎస్.యాదయ్యగౌడ్ నేతృత్వంలోని సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. ☛ రాష్ట్రంలో పొరుగు సేవల కింద పనిచేస్తున్న ఉద్యోగులకు మధ్యవర్తులుగా ఉన్న ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, వేతనాలు నేరుగా చెల్లించాలని తెలంగాణ పొరుగుసేవల ఉద్యోగుల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సమస్యలు అధికారులకు వివరించారు.

కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్‌గా శ్రీధర్

గోల్నాక:కాంగ్రెస్ లీగల్ సెల్ నగర కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది శ్రీధర్ నియమితులయ్యారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ ఛైర్మన్ అశోక్‌గౌడ్ ఈ నియామకాన్ని ప్రకటించారు. వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ, నగర ఛైర్మన్ కిషన్‌రాజ్ చవాన్ పాల్గొన్నారు.


శ్రీధర్‌ను సన్మానిస్తున్న అశోక్‌గౌడ్, తిరుపతి వర్మ

‘నాగలాదేవి’ పుస్తకావిష్కరణ


కార్యక్రమంలో నర్సింహప్ప, బిక్కి కృష్ణ, భువనేశ్వరి, లలిత వర్మ, శ్రీసుధ తదితరులు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: శ్రీ కృష్ణదేవరాయల ప్రేమకథను రచయిత తన పుస్తకంలో సందేశాత్మకంగా రాశారని ఐటీ శాఖ మాజీ కమిషనర్ నర్సింహప్ప అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో రచయిత భగీరథ రాసిన ‘నాగలాదేవి’ పుస్తకావిష్కరణ సభ జరిగింది. భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్, రఘు అరికపూడి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... ఇలాంటి చారిత్రక నవలలు భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించారు. సభకు ప్రముఖ రచయిత బిక్కి కృష్ణ అధ్యక్షత వహించారు. సభలో కవయిత్రులు, రచయితలు భువనేశ్వరి, లలిత వర్మ, శ్రీసుధ, వెంకటదాసు, రాధా కుసుమ, ఉషారాణి, రాజేశ్వరి, పద్మశ్రీలత తదితరులు పాల్గొన్నారు.




ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో..



పాతనల్లకుంట పవిక స్కూలులో చిన్నారులు


రాంనగర్ కాకతీయ పాఠశాలలో..

బంగారు గౌరమ్మ ఉయ్యాలో...

ఈనెల 2 నుంచి ప్రభుత్వం పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం పలు స్కూళ్లలో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.


చిక్కడపల్లి సెయింట్ ఆడమ్స్ హైస్కూల్‌లో..


ప్రేమ్‌నగర్‌లోని హైమవతీ ఉన్నత పాఠశాలలో..

(c) eenadu


కార్యక్రమంలో న్యాయమూర్తులు బాలభాస్కర్‌రావు, అదనపు న్యాయమూర్తి రఘునాథ్‌రెడ్డిలు

కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్

కాప్రా, న్యూస్‌టుడే: మేడ్చల్ మల్కాజిగిరి కోర్టుల సముదాయంలో మంగళవారం న్యాయమూర్తుల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్‌రావు, న్యాయమూర్తులు ఆర్.రఘునాథ్‌రెడ్డి, డి.కిరణ్‌కుమార్, మహేష్‌నాథ్, వి.అరుణ్‌తేజ్, చిరాగ్ మెహెతాలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.అమరేందర్‌రెడ్డిలు కోర్టు ఆవరణలో చీపుర్లు, పారలను చేతపట్టి పరిసరాలను శుభ్రపరిచారు.

ఉప్పల్

• ఉప్పల్ • మేడ్చల్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటితే మేలు


మొక్కలు నాటిన దీపికారెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి తదితరులు

మేడ్చల్, న్యూస్‌టుడే: స్వచ్ఛత, శుభ్రమైన పరిసరాలను భవిష్యత్తు తరాలకు అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని మేడ్చల్ మున్సిపల్ ఛైర్మన్ దీపికారెడ్డి తెలిపారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ పట్టణంలోని మిషన్ భగీరథ నీటి ట్యాంకు ఆవరణలో స్థానిక కౌన్సిలర్ ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఛైర్మన్ మొక్కలు నాటారు. కమిషనర్ బి.నాగిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

దసరా వచ్చింది.. సందడి తెచ్చింది


ఏఎస్‌రావు నగర్‌లోని కృత్రిమ కొలను


చర్లపల్లి చెరువులోని కొలను

కాప్రా, ఉప్పల్, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల నిర్వహణకు ఉప్పల్, కాప్రా సర్కిల్ పరిధుల్లో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఇటీవల విజయవంతమైన వినాయక నిమజ్జనోత్సవాల స్ఫూర్తితో దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మల ఆటలు, నిమజ్జనోత్సవాలకు అన్నీ సిద్ధం చేస్తున్నారు. ఉత్సవాల నిర్వహణకు పోలీసు, జీహెచ్ఎంసీ, విద్యుత్తు తదితర శాఖల సమన్వయంతో ప్రణాళికలు రూపొందించారు. మహిళలు బతుకమ్మ ఆటలాడేందుకు క్రీడా మైదానాలు, ఉద్యానాలను సిద్ధం చేస్తున్నారు. అమ్మవారి విగ్రహాల నిమజ్జనం కోసం చెరువులు, బతుకమ్మల విసర్జన కోసం చెరువులోని నీటి కొలనులతోపాటు కృత్రిమ కొలనులు ఏర్పాటు చేస్తున్నారు. వాటి వద్ద విద్యుత్తు దీపాలు, రక్షణ వ్యవస్థ, సీసీ కెమెరాలు, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించనున్నారు. అమ్మవారి మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల్లో నిమజ్జనోత్సవాల్లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించనున్నారు.

నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు ఇలా..

	ఉప్పల్ సర్కిల్	కాప్రా సర్కిల్
◆ కేటాయించిన నిధులు	రూ. 5.50 లక్షలు	రూ. 7.35 లక్షలు
◆ నిమజ్జన నీటి కొలనులు	2 (నల్ల చెరువు, బ్యాంకు కాలనీ పాండ్)	2 (కాప్రా, చర్లపల్లి చెరువులు)
◆ తాత్కాలిక కొలనులు	12	10
◆ పారిశుద్ధ్య సిబ్బంది	60 మంది	60 మంది
◆ పార్కులు, మైదానాలు	6	15

వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు



– బి.రవికుమార్, ఇన్‌స్పెక్టర్, చర్లపల్లి ఠాణా

పండగల పేరుతో అక్రమంగా వసూళ్లకు పాల్పడేతే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలు నిర్వహించుకోవాలి. రాచకొండ పోలీసుల నిబంధనలు పాటించాలి. డీజేలు నిషేధించాం. మండపాలకు అనుమతి తీసుకోవాలి.

అన్ని శాఖల సమన్వయంతో..



– ఎన్.నాగేందర్, ఈఈ, జీహెచ్ఎంసీ

దసరా ఉత్సవాల నిర్వహణ, బతుకమ్మల నిమజ్జనం కోసం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నాం. క్రీడా మైదానాలు, ఉద్యానాల్లో బతుకమ్మల ఆటలాడేందుకు సిద్ధం చేస్తున్నాం. నిమజ్జనం కోసం చెరువులతో పాటు, తాత్కాలిక కొలనులు ఏర్పాటు చేస్తున్నాం.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు


కీసరగుట్ట ఆలయం, అమ్మవారు

కీసర, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రసిద్ధ శైవ క్షేత్రం కీసరగుట్ట ముస్తాబైంది. ఈనెల 3 నుంచి 12 వరకు కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వరస్వామి సన్నిధిలో ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజుల పాటు ప్రధాన ఆలయంలో రామలింగేశ్వరుడికి ఇరువైపులా కొలువుదీరిన భవాని, శివదుర్గా అమ్మవార్లకు విశేష అలంకరణలు చేస్తారు. ఈనెల 4న అమ్మవారి చండీ హోమం నిర్వహిస్తారు. రోజూ అమ్మవార్లకు దివ్య అలంకరణలు, లలిత సహస్రనామాలతో పూజ నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ టి.నాగేందర్ శర్మ, కార్యనిర్వహణాధికారి కె.సుధాకర్ రెడ్డి తెలిపారు.

అమ్మవార్ల దివ్య అలంకారాలు ఇలా..

మొదటి రోజు మూడో తేదీన బాలా త్రిపుర సుందరీదేవి, రెండో రోజు స్వర్ణకవచ శివదుర్గాదేవి, మూడో రోజు గాయత్రిదేవి, నాలుగో రోజు అన్నపూర్ణ, అయిదో రోజు లలితా త్రిపుర సుందరీదేవి, ఆరో రోజు మహాలక్ష్మి, ఏడో రోజు సరస్వతి, ఎనిమిదో రోజు దుర్గాదేవి, తొమ్మిదో రోజు మహిషాసురమర్దిని, పదో రోజు విజయ దశమి రోజున రాజరాజేశ్వరిదేవి అలంకారం చేపడతారు.

ఉత్సాహంగా స్వచ్ఛాతా హీ సేవా 2కే రన్


తూంకుంట క్రీడా పాఠశాలలో రన్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ వెంకట గోపాల్

శామీర్‌పేట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేందుకు తూంకుంట పురపాలిక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా 2కే రన్‌ను హకీంపేట క్రీడా పాఠశాలలో పురపాలిక కమిషనర్ ఆర్.వెంకటగోపాల్ జెండా ఊపి మంగళవారం ప్రారంభించారు. ఈ ర్యాలీ క్రీడా పాఠశాల ప్రాంగణం నుంచి రాజీవ్ రహదారి వరకు నిర్వహించి విద్యార్థులు పురపాలిక అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పల్లవి ప్రోగ్రెసివ్ స్కూలు నుంచి పురపాలికలోని పోతాయిపల్లి చౌరస్తా మీదుగా ఆపాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బీఆర్ అంబేడ్కర్ విగ్రహం కూడలి రాజీవ్ రహదారిపై మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలను వివరించారు. మున్సిపాలిటీ మేనేజర్ శ్రవణ్‌కుమార్, హకీంపేట క్రీడా పాఠశాల విలువిద్య కోచ్ రవిశంకర్, పల్లవి స్కూల్ నిర్వాహకులు మాధవరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువుల్లో రసాయన వ్యర్థాలు కలిపితే కఠిన చర్యలు


ఎస్‌టీపీ ప్లాంటును సందర్శించిన కాప్రా, ఉప్పల్ ఉపకమిషనర్‌లు జగన్, ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు

నాచారం, న్యూస్‌టుడే: చెరువుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని కాప్రా, ఉప్పల్ ఉప కమిషనర్‌లు జగన్, ఆంజనేయులు తెలిపారు. మంగళవారం నాచారం హెచ్ఎంటీనగర్‌లోని పెద్దచెరువును ఐలా, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సందర్శించి తటాకంలోని నీటిని పరిశీలించారు. తటాకం ముఖద్వారం వద్ద నున్న ఎస్‌టీపీ ప్లాంటును పరిశీలించారు. రసాయన వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం ద్వారానే నీరు తెల్లని నురుగు రూపంలో ఉన్నట్లు నిర్ధారించారు. నాచారం ఐలాలో రసాయన వ్యర్థాలను సీటీపీకి పంపని 40 కంపెనీలకు ఇప్పటికే నోటీసులు ఇచ్చినట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ శరత్‌చంద్ర తెలిపారు. ఈఈ నాగేందర్, ఐలా కమిషనర్ ప్రభాకర్, జలమండలి జీఎం సంతోష్, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి ఆగమన్ ఉత్సవాలు

కాప్రా, న్యూస్‌టుడే: కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ గ్రామంలో కనకదుర్గ అమ్మవారి ఆగమన్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక జైదుర్గా భవానీ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కనదుర్గ అమ్మవారి మహా విగ్రహాన్ని గ్రామానికి తోడ్కొని వచ్చారు. గ్రామస్థులు, మహిళలు స్వాగతం పలికి అమ్మవారిని మండపంలో ప్రతిష్ఠించారు.

ఆలయాల్లో అన్నదానాలు

శామీర్‌పేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని రేణుకాఎల్లమ్మ, భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో దాతలు అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో మాస శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

(8008573370 ఉప్పల్) (80085 73372 కాప్రా), (80085 73288 బోడుప్పల్), (98485 99881 ఘట్‌కేసర్), (80960 04937 నాగారం),

మేడ్చల్ రూరల్, కాప్రా, న్యూస్‌టుడే:

? ఎల్లారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాల వద్ద, వీధిలో చెట్టు కొమ్మలు పెరిగి ప్రమాదకరంగా మారాయి. – బైరి భాస్కర్‌గౌడ్, గ్రామసేవా సంఘం, ఎల్లారెడ్డిగూడ

✓ ప్రత్యేక యంత్రాన్ని, సిబ్బందిని పంపించి కొమ్మలను తొలగిస్తాం.

– ఎల్.నాగేందర్, ఈఈ, జీహెచ్ఎంసీ

? కుషాయిగూడ, శివసాయినగర్ డీమార్ట్ మలుపు వద్ద రోడ్డుపై గుంతలు పడ్డాయి. డ్రైనేజీ వ్యవస్థ ప్రమాదకరంగా మారింది.

– పద్మారెడ్డి, సీసీఎస్ ప్రతినిధి

✓ రోడ్లకు, డ్రైనేజీ వ్యవస్థ పరిసరాల్లో మరమ్మతులు చేపడతాం.

– ఎల్.నాగేందర్, ఈఈ, జీహెచ్ఎంసీ

బొంతు రామ్మోహన్ కుటుంబానికి నేతల పరామర్శ


కమలమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాయకులు

కాప్రా: చర్లపల్లి డివిజన్‌లోని రెడ్డికాలనీలో నివాసం ఉంటున్న గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కుటుంబాన్ని పలువురు నేతలు విచ్చేసి పరామర్శిస్తున్నారు. రామ్మోహన్ మాతృమూర్తి కమలమ్మ ఆదివారం కన్నుమూయగా. . సోమవారం అంత్యక్రియలను పూర్తి చేశారు. మంగళవారం మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, నర్సంపేట్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నేతలు మారెడ్డి శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దాసోజు శ్రవణ్, విజయారెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు.



ఏఎస్ రావు జీవితం ఆదర్శప్రాయం

ఏఎస్ రావునగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు డాక్టర్ ఏఎస్ రావును ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకుడు రమేష్ సూచించారు. సోమవారం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, విజ్ఞాన దర్శిని, డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదికల ఆధ్వర్యంలో కాలనీలోని భాష్యం హైస్కూల్లో ఏర్పాటుచేసిన డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాల్లో భాగంగా సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

ఏఎస్ రావునగర్: వయోవృద్ధులు సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషరెడ్డి కోరారు. సోమవారం ఏఎస్ రావునగర్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. బ్రిగేడియర్ డాక్టర్ రామయ్యతో కలిసి వృద్ధులను సత్కరించారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని విత్తనాల స్వాధీనం

మేడ్చల్: అనుమతులు లేకుండా అక్రమంగా ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్న విత్తనాలను మేడ్చల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎల్లంపేట సమృద్ధి అగ్రిటెక్ కంపెనీలో కరోనా సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో విత్తనాలు ప్యాకింగ్ చేసి అమ్ముతున్నారని సమాచారంతో మండల వ్యవసాయాధికారి అర్చనతో కలిసి పోలీసులు తనిఖీ నిర్వహించారు. వెయ్యి ప్యాకెట్ల విత్తనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

LOST OF DOCUMENT

The General Public hereby informed that my Client's N. SADANAND, S/o LATE N. JAGAN, Occ: Govt. Employee, R/o Beerappagadda, Uppal Village and Mandal, Medchal Malkajgiri Dist-39. My client has been lost Original document and hand bag, while my client travelling from residential House to Uppal bustand by Two Wheeler bike on 29.09.2024 at 5.30 PM, the bike was skidded on the road. That the land bearing open Plot No.164/ part, an admeasuring area 100 Sq.yds 83.6 Sq.mtrs in Survey Nos. 183 & 185 situated at Ghatkesar Village & Mandal, Medchal Malkajgiri Dist. The Sale Deed Vide Doct. No.1805/1996, Registered S.R.O at Ghatkesar. If anybody found document please return back to my client's and pay rewards.

Sd/- MALLESHAMU VUTLA
M.A, M.B.A., LL.M.
Advocate & Notary
H.No. 2-4-123/E/69, Swaroopnagar, Road No.7, Near Balaji Temple, Uppal, Medchal-Malkajgiri Dist - 500039. T.G.
Cell: 8125137409
email: vutlamallesham@gmail.com

రైలు ఎక్కుతుండగా జారిపడి యువకుడి మృతి

మేడ్చల్: రైలు ఎక్కుతుండగా జారిపడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో జరిగింది. మహబూబాబాద్ జిల్లా, మర్రిపేట మండలం, మాలోతు తండాకు చెందిన దేవేందర్(30) బ్యాంకు మెయిన్స్ పరీక్షల కోసం కోయంబత్తూరు వెళ్లాడు. పరీక్ష పూర్తయిన తర్వాత 30న యశ్వంత్‌పూర్‌లో తన అక్కతో కలిసి బయలుదేరాడు. రాంగ్‌రూట్ రైలు ఎక్కిన దేవేందర్ మంగళవారం మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ రైలు కిందపడి మృతి చెందాడు.

ప్రాణం తీసిన జీహెచ్ఎంసీ చెత్త వాహనం



ఉప్పల్, న్యూస్‌టుడే: జీహెచ్ఎంసీ చెత్త వాహనం ఢీకొట్టడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. రామంతాపూర్‌లోని వివేక్‌నగర్‌లో నివసించే బొరోజు **అనిల్‌కుమార్** (21) కార్పెంటర్. సోమవారం రాత్రి తన స్నేహితుడు శివకుమార్‌తో కలిసి ఆహారం తినేందుకు అనిల్ నాగోల్ వెళ్లాడు. అర్ధరాత్రి దాటాక వీరిద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. దారిలో దేవేందర్ నగర్‌లోని చెత్త ట్రాన్సిట్ పాయింట్ వద్ద జీహెచ్ఎంసీ చెత్త వాహనం డ్రైవర్ ఐజాక్ అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో వాహనం నడుపుతున్న శివకుమార్ స్వల్ప గాయాలతో బయటపడగా.. వెనుక కూర్చున్న అనిల్‌కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.

వాహనం ఢీకొని దుర్మరణం

మేడ్చల్: వాహనం ఢీకొని ఓ విద్యార్థి దుర్మరణం చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హైటెక్‌సిటీ ప్రాంతానికి చెందిన జాజిబ్ ఇక్బాల్(25) మంగళవారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై శామీర్‌పేట ఐపీఈ కళాశాలకు బయలుదేరాడు. బాహ్యవలయ రహదారి సర్వీస్ రోడ్డు మునిరాబాద్ ప్రాంతంలో ఎదురుగా అతివేగంగా వచ్చిన వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.

గంజాయి స్వాధీనం

ఉప్పల్: ఒడిశాకు చెందిన లోకనాథ్ ప్రధాన్ (19) చిలుకానగర్‌లో ఉంటూ నాచారం ఐడీఏలోని ఓ కంపెనీలో పనిచేస్తున్నాడు. రెండు నెలల క్రితం ఒడిశాకు వెళ్లినప్పుడు రెండు కిలోల గంజాయి తెచ్చాడు. దానిని మంగళవారం విక్రయించేందుకు యత్నించగా.. పోలీసులు అరెస్టు చేసి సరకు స్వాధీనం చేసుకున్నారు.

నాగారం కమిషనర్‌గా నాగమణి

నాగారం, న్యూస్‌టుడే: దమ్మాయిగూడ కమిషనర్ నాగమణి నాగారం పురపాలికకు అదనపు బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. పుర ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు కౌకుట్ల చంద్రారెడ్డి, బండారు మల్లేష్ యాదవ్‌లు అధికారికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

శిల్పారామంలో బతుకమ్మ- దసరా సంబరాలు నేటి నుంచి

ఉప్పల్: ఉప్పల్‌లోని శిల్పారామంలో ఈ నెల 2 నుంచి 13 వరకు బతుకమ్మ- దసరా ఉత్సవాలు జరుగనున్నాయి. రోజూ సాయంత్రం బతుకమ్మ వేడుకలతో పాటు, అమ్మవారి నృత్య ప్రదర్శనలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా చేనేత హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు.

విద్యాలయాల్లో బతుకమ్మ ఆటా పాట

ఘట్‌కేసర్, కీసర, నాగారం, జవహర్‌నగర్, నాచారం, హబ్సిగూడ, న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే పండగ బతుకమ్మ సంబురాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పలు విద్యాలయాల్లో బతుకమ్మ ఆటపాటలతో కొనసాగింది. అనంతరం ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. కొన్ని పాఠశాలల్లో ముందస్తు దసరా సంబరాలతో సందడి చేశారు.


ఘట్‌కేసర్‌లోని హోలీ ఫెయిత్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు


రాంపల్లిదాయరలోని జూబ్లిహిల్స్ పబ్లిక్ స్కూలులో..


నాగారం పట్టణం రాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..


జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో..


బాలాజీనగర్‌లో..


ఉప్పల్‌లోని బబుల్స్ స్కూల్‌లో..


చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో..


ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..


మల్లాపూర్‌లోని కస్తూర్బా విద్యాలయంలో..


నాచారంలోని దక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో దసరా సంబరాలు


రామంతాపూర్ స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో..


రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో..



(c) eenadu